తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 183, పేజీలు : 10+4 వెల : 6.50



BJP బిజెపి

" డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణా అభివృద్ధి సాధ్యం "






సోమవారం హైదరాబాద్‌లో ఉమామహేశ్వరి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు



బాలకృష్ణ, రామకృష్ణ

# ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య

>> ప్రముఖులు, తెలంగాణ టిడిపి నేతలు వెనువెంటనే జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 7లోని ఆమె నివాసానికి చేరుకున్నారు. ఆమె భౌతిక కాయానికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత ఆమె భౌతికకాయాన్ని ఆమె నివాసానికి తరలించారు. ఉమామహేశ్వరి కోరిక మేరకు ఆమె నేత్రాలను కుటంబ సభ్యులు దానం చేశారు. ఈసందర్భంలో మార్చురి వద్దకు మహేశ్వరి సోదరులైన బాలకృష్ణ ,రామకృష్ణతోపాటు నారాలోకేష్ వచ్చారు. ఉమామహేశ్వరి భౌతికకాయం వెంట ఆమె భర్త డాక్టర్ శ్రీనివాసరావుతో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఉమామహేశ్వరి భర్త శ్రీనివాసరావు గతంలో అమెరికాలోని ఓ వర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ షిఫ్ట్ అయ్యారు.

**మరణానికి కారణాలు ఇప్పుడే చెప్పలేము: ఉస్మానియా వైద్యుడు**

ఉమామహేశ్వరి భౌతిక కాయానికి ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు ఎంబామింగ్ ప్రక్రియ నిర్వహించారు. పోస్టుమార్టం నివేదికను రెండు రెండు రోజుల్లో అందిస్తామని ఉస్మానియా వైద్యుడు మీడియాకు వెల్లడించారు. మరణానికి గల కారణాలను ఇప్పుడే తామేమీ చెప్పలేమి వ్యాఖ్యానించారు. కాగా సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఉమా మహేశ్వరి తనబెడ్‌రూంలోకి వెళ్ళినట్లు ఆమె కుమార్తె దీక్షిత చెప్పారు. భోజనం చేసేందుకు బయటకు రాకపోవడంతో మధ్యాహ్నం 2గంటల సమయంలో వెళ్ళి తలుపులు కొట్టానని ఎలాంటి స్పందన లేకపోవడంతో అనుమానంతో 2-30 గంటలకు 100కు డయల్ చేశానన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మధ్యాహ్నం 2-45 గంటలకు ఉమామహేశ్వరి ఇంటికి చేరుకున్నారు. పోలీసులు వచ్చిన వెంటనే డోర్ ఓపెన్ చేయగా..తనతల్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. కుమార్తె దీక్షిత ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్ 174కింద జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉమా మహేశ్వరి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎన్టీఆర్ నాలుగో కుమార్తె అయిన ఉమామహేశ్వరికి ఇద్దరు కూతుళ్లు ఉండగా.. పెద్ద కుమార్తెకు గతంలోనే వివాహం చేసిన మహేశ్వరి చిన్న కుమార్తెకు కూడా ఇటీవలే పెళ్లి చేశారు. చిన్న కుమార్తె పెళ్లి తర్వాత అనారోగ్యానికి గురైన ఉమా మహేశ్వరి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు సమాచారం. ఈ ఒత్తిడి తట్టుకోలేకే ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డట్టుగా సమాచారం. పెద్ద కుమార్తె విశాల అమెరికా నుంచి రావాల్సి ఉంది. ఆమె మంగళవారం సాయంత్రానికి హైదరాబాద్‌కు చేరుకోవచ్చు.బుధవారం ఉమామహేశ్వరి అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కాగా ఉమామహేశ్వరి మృతిపట్ల పలువురు పలువురు సినీ,రాజకీయ ప్రముఖులు సంతాపంవ్యక్తం చేశారు.టిఆర్ఎస్ నేత తీగలకృష్ణారెడ్డి ఎన్టీఆర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

**ఉమామహేశ్వరి మరణంపై చంద్రబాబు భావోద్వేగ ట్వీట్**

ఎన్టీఆర్ చిన్న కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె మృతి నందమూరి,నారా కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. టిడిపి అధినేత, ఎన్టీఆర్ అల్లుడు నారా చంద్రబాబునాయుడు భావోద్వేగభరిత ట్వీట్‌ను పోస్ట్ చేశారు. ఉమామహేశ్వరి మరణ వార్త విన్న వెంటనే తన భార్య,కుమారుడు,కోడలుతో కలిసి ఉమా మహేశ్వరి నివాసానికి చంద్రబాబు చేరుకున్నారు. ఉమామహేశ్వరి హఠాన్మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సదరు ట్వీట్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మధ్యనే కుటుంబ సభ్యులందరం కలుసుకుని ఆనందంగా గడిపామని గుర్తు చేసుకున్న చంద్రబాబు.... ఇంతలోనే ఇంతటి విషాద వార్త వినాల్సి రావడం దురదృష్టకరమని భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్టీఆర్ క్రమశిక్షణను పుణికిపుచ్చుకున్న ఉమామహేశ్వరి ఎంతో హుందాగా, శాంతంగా ఉండేవారని చంద్రబాబు తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన సంతాపం తెలిపారు.

**'చిన్నమ్మ' అంటూ నారా లోకేశ్ ఆవేదనా భరిత స్పందన**

చిన్నమ్మ కంఠమనేని ఉమామహేశ్వరి గారు ఇక లేరన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆమె మరణం సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. కుటుంబంలో ఏ శుభకార్యమైనా చిన్నమ్మ ఎంతో పెద్ద మనసుతో దగ్గరుండి జరిపించేవారని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. మార్గదర్శిగా నిలిచిన చిన్నమ్మ మృతి తమ కుటుంబానికి కోలుకోలేని విషాదం అని పేర్కొన్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 368249
2nd Prize Rs.7000/- 12219
3rd Prize Rs.3500/-
03911 11798 23340 40023 59442
76829 78242 81704 82637 91487
4th Prize Rs.200/-
0050 0390 2354 2580 3198 4122 6852
8154 8678 9050
5th Prize Rs.100/-
0868 1105 1111 3919 5267 6971 7248
7687 8691 8908
6th Prize Rs.50/-
0049 1418 3311 4547 6089 7743 9089
0163 1574 3416 4572 6205 7823 9137
0235 1872 3442 4585 6248 7912 9190
0287 2062 3540 4648 6311 7917 9244
0301 2189 3656 4661 6340 7921 9484
0517 2211 3718 4695 6551 8118 9722
0587 2325 3773 4708 6824 8166 9776
0642 2395 3988 4796 6861 8220 9784
0720 2679 4117 5002 6935 8360 9803
0755 2690 4133 5440 6944 8463 9855
0801 2862 4315 5502 7202 8551
1006 2899 4346 5577 7223 8706
1253 2971 4361 5693 7410 8780
1312 3057 4371 5945 7634 8841
1411 3132 4498 5996 7638 8961

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 691387
2nd Prize Rs.7000/- 18749
3rd Prize Rs.3500/-
03373 30250 42327 48948 53099
54370 72540 83977 87044 96271
4th Prize Rs.200/-
0821 1215 2930 3324 3412 4014 4136
7119 7723 8106
5th Prize Rs.100/-
1093 1266 2906 3661 4144 4736 5678
7409 8699 9752
6th Prize Rs.50/-
0275 1399 3677 4436 6412 7591 9099
0372 1637 3695 4579 6426 7840 9191
0425 1651 3706 4699 6450 7855 9340
0524 1965 3720 4721 6590 8075 9487
0547 2205 3760 5098 6612 8150 9639
0588 2348 3777 5143 6761 8191 9750
0637 2433 3780 5158 6769 8218 9768
0720 2441 3787 5318 6895 8249 9935
0758 2547 3800 5625 6919 8251 9936
0845 2808 3839 5662 6995 8397 9973
0892 2997 4048 5872 7093 8430
1001 3088 4066 5921 7187 8742
1059 3251 4119 6275 7290 8774
1185 3322 4395 6277 7516 8978
1357 3617 4398 6344 7561 9044

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:01/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 579934
2nd Prize Rs.7000/- 72880
3rd Prize Rs.3500/-
03178 20699 42607 52654 62774
69352 75107 78145 83405 93350
4th Prize Rs.200/-
0858 1544 3328 3642 3940 4003 6060
6348 6468 9219
5th Prize Rs.100/-
1437 3368 3923 5205 5334 6891 6965
7709 7759 9458
6th Prize Rs.50/-
0171 1183 2956 4573 6362 7582 8826
0174 1256 2997 4599 6501 7681 8915
0352 1440 3120 4654 6572 7779 8989
0415 1649 3221 4671 6602 7788 9136
0507 1683 3256 4740 6705 7816 9165
0584 1732 3301 5034 6729 7915 9186
0620 1882 3317 5153 6771 7924 9200
0646 1926 3354 5229 6888 8175 9510
0831 2349 3540 5253 6942 8342 9533
0930 2480 3630 5363 7132 8343 9589
0945 2626 4092 5380 7207 8456
0972 2657 4162 5429 7220 8460
1112 2705 4188 5765 7363 8636
1120 2801 4300 5806 7376 8665
1144 2901 4379 6012 7479 8727

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 149135
2nd Prize Rs.7000/- 84641
3rd Prize Rs.3500/-
01824 02790 04069 10916 26424
40739 62544 74245 94706 95951
4th Prize Rs.200/-
0241 0781 2627 4112 4149 5989 6953
7429 7956 9814
5th Prize Rs.100/-
0671 1475 2216 4160 4239 5615 7241
8580 8870 9810
6th Prize Rs.50/-
0060 1530 3935 4821 5758 7461 9204
0098 1871 3957 4861 5843 7494 9207
0140 1928 3991 4972 5857 7572 9275
0335 2120 4050 4992 5918 7652 9313
0619 2299 4158 5061 6100 7756 9391
0653 2482 4222 5219 6152 7819 9466
0953 2488 4301 5253 6441 8034 9931
0971 2580 4362 5260 6449 8099 9935
1086 2750 4366 5310 6510 8262 9995
1242 2805 4402 5382 6642 8368 9998
1309 2826 4457 5424 6893 8452
1441 3043 4479 5481 7090 8545
1448 3171 4604 5556 7225 8825
1473 3247 4737 5607 7290 8909
1474 3453 4778 5645 7403 9184

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 285673
2nd Prize Rs.7000/- 57375
3rd Prize Rs.3500/-
06678 17070 33446 39936 43639
47880 60740 74065 90689 93981
4th Prize Rs.200/-
0070 1461 3077 3991 4536 4687 5911
6626 8242 9959
5th Prize Rs.100/-
2345 2650 2728 3003 3361 5142 5707
7056 7734 8927
6th Prize Rs.50/-
0036 1713 4194 5118 6116 7269 8726
0045 1729 4210 5122 6176 7494 9063
0078 1782 4286 5132 6193 7566 9097
0141 2035 4431 5178 6220 7599 9168
0272 2557 4522 5266 6236 7640 9248
0352 2667 4679 5276 6244 7908 9289
0482 2675 4765 5473 6295 8025 9444
0643 2732 4777 5517 6588 8046 9578
0677 2873 4822 5553 6591 8102 9827
1032 2902 4863 5579 6724 8248 9968
1191 3599 4873 5828 6747 8362
1504 3677 4940 5963 6839 8437
1516 3966 4963 6028 7050 8447
1549 4143 5008 6052 7103 8456
1632 4182 5088 6087 7212 8466

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 445792
2nd Prize Rs.7000/- 64160
3rd Prize Rs.3500/-
10632 21750 31473 37072 50617
69096 69373 70507 78051 83426
4th Prize Rs.200/-
0627 0987 1087 1793 3777 6516 7686
8624 8664 9855
5th Prize Rs.100/-
0587 0817 1356 2299 2304 4410 6259
7280 8135 9391
6th Prize Rs.50/-
0005 1723 2587 4002 6022 7362 9115
0016 1735 2633 4013 6052 7396 9254
0039 1773 2775 4149 6174 7421 9270
0097 1825 2992 4182 6350 7532 9275
0423 1908 3104 4191 6436 7553 9424
0430 1943 3142 4262 6537 7604 9468
0481 1954 3306 4269 6544 7610 9510
0678 2065 3389 4278 6560 8030 9817
0886 2154 3431 4512 6575 8295 9892
0892 2226 3638 4600 6776 8601 9947
0967 2315 3682 4736 6845 8649
1058 2363 3834 5372 6952 8881
1090 2378 3845 5462 6970 9002
1132 2454 3849 5764 7046 9003
1382 2541 3984 5994 7355 9004

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 417987
2nd Prize Rs.7000/- 32500
3rd Prize Rs.3500/-
02686 17903 21896 25145 26088
42531 44414 50913 63102 68174
4th Prize Rs.200/-
0173 1452 4839 5144 5554 5921 8060
8539 9865 9984
5th Prize Rs.100/-
2177 3103 3419 3933 3946 5809 6464
6928 8836 9007
6th Prize Rs.50/-
0012 1396 2485 3410 4841 7539 9089
0158 1402 2491 3450 4881 7552 9132
0206 1505 2772 3564 4969 7652 9193
0225 1507 2862 3680 5373 7771 9249
0487 1667 2930 3733 5398 7794 9287
0658 1692 3045 3811 5475 7920 9301
0765 1747 3074 4064 5605 8088 9644
0807 1890 3086 4143 5705 8170 9837
0815 1899 3115 4199 6021 8259 9912
0833 2047 3142 4335 6610 8341 9958
1024 2068 3209 4384 6643 8559
1029 2147 3234 4667 6827 8600
1135 2321 3236 4717 7098 8655
1332 2377 3323 4809 7160 8719
1339 2401 3389 4821 7181 8871

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 336272
2nd Prize Rs.7000/- 37877
3rd Prize Rs.3500/-
23820 29471 39068 42005 55992
56832 60313 71833 80964 94598
4th Prize Rs.200/-
0449 1488 2167 3012 3773 5516 5734
6775 7634 8704
5th Prize Rs.100/-
0542 0711 2239 2773 3472 4500 6295
6427 7684 8987
6th Prize Rs.50/-
0003 1170 2873 4354 5947 7222 8936
0065 1435 2907 4423 6176 7303 8969
0091 1604 3000 4524 6274 7310 9075
0343 1651 3031 4594 6367 7396 9307
0452 1946 3177 4626 6371 7740 9460
0511 2003 3231 4630 6624 7902 9569
0519 2010 3272 4686 6758 7920 9753
0524 2064 3295 4705 6800 8104 9764
0629 2147 3297 4762 6845 8159 9832
0812 2247 3679 4944 6917 8241 9897
0841 2297 3836 5352 7001 8265
0883 2496 4075 5453 7059 8313
1024 2681 4159 5595 7151 8385
1074 2695 4286 5652 7160 8612
1103 2844 4351 5658 7217 8643

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 133907
2nd Prize Rs.7000/- 22597
3rd Prize Rs.3500/-
12272 18564 24261 25300 65907
69040 85342 95546 98314 98998
4th Prize Rs.200/-
0784 1669 1813 2967 4787 5532 6453
6785 7121 9762
5th Prize Rs.100/-
0292 4879 4935 6022 6497 7311 8341
8885 8917 9104
6th Prize Rs.50/-
0246 1998 3533 4763 6634 7660 8858
0300 2120 3659 4929 6674 7778 9124
0394 2158 3733 4989 6698 7856 9285
0504 2198 3814 5032 6723 8124 9329
0530 2269 3823 5035 6769 8254 9331
0621 2295 3966 5082 6811 8295 9651
0749 2411 4162 5225 6924 8394 9662
0880 2418 4192 5517 7045 8466 9684
0916 2618 4257 5881 7052 8568 9728
0959 2805 4342 5909 7123 8604 9743
1056 2808 4369 6097 7210 8697
1388 2872 4381 6257 7236 8711
1652 2968 4461 6455 7385 8750
1740 2987 4508 6605 7395 8773
1938 3411 4750 6621 7449 8854

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 943153
2nd Prize Rs.7000/- 37680
3rd Prize Rs.3500/-
08945 16302 17781 35958 37251
39987 41699 70141 96107 97109
4th Prize Rs.200/-
0070 0925 1923 2191 2912 3343 3922
4299 6992 8704
5th Prize Rs.100/-
1696 2633 2871 3716 3830 4676 4964
6141 6155 8526
6th Prize Rs.50/-
0030 1764 3150 4518 6341 7535 9312
0129 1834 3241 4565 6377 7928 9317
0164 1925 3276 4845 6381 7960 9325
0333 2111 3503 5067 6471 8137 9333
0420 2141 3627 5129 6650 8160 9372
0535 2150 3759 5221 6678 8246 9399
0580 2199 3798 5323 6709 8325 9596
0724 2392 3905 5372 6760 8467 9695
0882 2506 3969 5432 6765 8535 9826
1258 2767 4002 5571 6830 8612 9972
1263 2781 4017 5653 6846 8621
1361 2970 4154 5887 7081 8668
1628 3009 4183 5947 7082 8684
1678 3119 4262 6145 7113 8932
1717 3138 4347 6327 7422 9199

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 241825
2nd Prize Rs.7000/- 63610
3rd Prize Rs.3500/-
17527 28916 39642 41328 52449
63231 74131 74846 85718 96309
4th Prize Rs.200/-
0687 1099 2798 4566 4839 8103 8689
9055 9464 9484
5th Prize Rs.100/-
0040 0792 1487 5328 5660 6075 6566
6787 8215 8565
6th Prize Rs.50/-
0128 1308 2731 4621 6007 7523 8812
0136 1313 2753 4636 6069 7590 8951
0196 1430 3121 4826 6167 7892 9061
0231 1470 3202 4952 6197 7971 9379
0295 1688 3319 5181 6462 8306 9414
0348 1864 3455 5286 6588 8310 9626
0492 1992 3527 5309 6675 8467 9817
0538 2159 3741 5399 6710 8543 9849
0539 2243 3896 5727 6790 8629 9859
0591 2326 4090 5759 6862 8663 9976
0597 2413 4162 5772 6890 8695
1067 2471 4232 5816 6975 8699
1094 2599 4377 5909 7129 8739
1105 2655 4532 5910 7419 8793
1293 2717 4579 5939 7444 8797

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 527306
2nd Prize Rs.7000/- 95783
3rd Prize Rs.3500/-
16837 27494 38822 49361 51225
51698 62673 73283 84788 84939
4th Prize Rs.200/-
1587 2124 3895 3906 4017 5920 6766
7221 9692 9890
5th Prize Rs.100/-
1223 1293 1523 3009 3320 3469 5205
6829 7798 9723
6th Prize Rs.50/-
0144 1063 2758 3990 5695 7268 9307
0172 1282 2806 4079 5763 7297 9387
0191 1430 2816 4264 5769 7464 9389
0514 1446 2823 4283 5772 7564 9667
0547 1642 2839 4313 5784 7607 9669
0548 1720 2866 4378 6057 7685 9716
0598 2158 3187 4536 6316 7746 9738
0647 2196 3212 4566 6333 7760 9906
0648 2225 3214 4767 6458 8165 9949
0675 2255 3404 4921 6469 8675 9971
0740 2464 3420 5093 6545 8677
0782 2513 3463 5214 6614 8681
0976 2536 3578 5351 6805 8749
0985 2553 3745 5356 7050 8776
0990 2645 3781 5452 7051 9209

# నేటి నుండి మళ్లీ సంజయ్ పాదయాత్ర

>> సాగనుంది. ఈ సారి అనేక గిరిజన తండాలు, బడుగు బలహీన వర్గాల ప్రభావం ఉన్న ప్రాంతాల మీదుగా పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు నేతలు తెలిపారు. గత రెండు పాదయాత్రలు విజయవంతంగా కొనసాగిన నేపథ్యంలో మూడు విడదత పాదయాత్రను సైతం దిగ్విజయవంతం చేసే దిశగా పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. జనం పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు వారికి భరోసా నింపడం, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంతో పాటు రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్న విశ్వాసాన్ని ఈ మూడవ విడత పాదయాత్ర ద్వారా బండి సంజయ్ ఆధ్వర్యంలోని పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల్లో నింపనుంది. మరోవైపు మొదటి, రెండో విడత పాదయాత్రల్లో భాగంగా బండి సంజయ్ 67 రోజులు పాటు పాదయాత్ర చేసి 828 కిలోమీటర్లు నడిచారు. 13 జిల్లాలోని తొమ్మిది ఎంపి, 28 అసెంబ్లీ నియోజకవర్గాలలో నడవడంతో పాటు 66 సభలు నిర్వహించారు.

# మళ్లీ మోడీయే ప్రధాని అభ్యర్థి

>> అంతేకాకుండా బిజెపి-జెడియూ పొత్తు కొనసాగుతుందని అమిత్ షా పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పాటు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని వివరించారు. బీహార్ రాజధాని పాట్నాలో రెండు రోజుల పాటు జరిగిన బిజెపి మోర్చాల ఉమ్మడి జాతీయ కార్యవర్గ సమావేశాలకు అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024 ఎన్నికల్లో ప్రధాని మోడీ రిటైర్ అవుతారని, ఆయన స్థానంలో బిజెపి కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొస్తుందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు రెండేళ్ల ముందే అమిత్ షా క్లారిటీ ఇచ్చారు. మోడీనే తమ అభ్యర్థి అని కార్యకర్తలకు స్పష్టం చేశారు. కశ్మీరీలు తయారు చేసిన త్రివర్ణ పతాకాలను ఈ కార్యక్రమంలో అందరికీ పంచారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీరీల ఆలోచనలు మారాయని తెలిపేందుకే వారు తయారు చేసిన జెండాలు పంపిణీ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని దేం నలుమూలలా జాతీయ జెండాలను ఎగురవేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ఆగస్టు 13-15 వరకు మూడు రోజుల పాటు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని సూచించారు.

# పచ్చి వంకాయ కొరికిన ఎంపి

>> గురించి ప్రస్తావిస్తూ పచ్చి వంకాయ కొరికి చూపించారు. గ్యాస్‌బండ మోతెక్కడంతో సామాన్యులకు వండుకోవడం కష్టంగా మారిందన్న ఉద్దేశంతో ఆమె ఇలా వినూత్నంగా నిరసన తెలిపారు. ఇటీవల స్వల్ప వ్యవధిలోనే గ్యాస్ సిలిండర్ ధరను నాలుగు సార్లు పెంచారు. ఒకప్పుడు రూ.600గా ఉన్న గ్యాస్ బండ ఇప్పుడు రూ.1100 దాటింది. సామాన్యులకు వంట చేసుకోవడం కూడా భారంగా మారింది. ప్రజలు పచ్చి కూరగాయలు తినాలని ప్రభుత్వం కోరుకుంటోందా? అని ఎంపి కకోలీ ప్రశ్నిస్తూ తన టేబుల్‌పై ఉన్న పచ్చి వంకాయను తీసుకుని కొరికారు. ఈ చర్యతో సభ్యులంతా నవ్వులు చిందించారు. గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని తృణమూల్ ఎంపి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన రోజే విపక్షాలు ధరల పెరుగుదల, నిత్యావసరాలపై జిఎస్టీ వంటి అంశాలను లేవనెత్తి ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో సభా కార్యకలాపాలు స్తంభించి వాయిదాల పర్వం నడిచింది. ఈ క్రమంలోనే నలుగురు కాంగ్రెస్ ఎంపిలు సస్పెండ్ అవడం మరింత గందరగోళానికి దారితీసింది. అయితే ఆ ఎంపిలపై నేడు సస్పెన్షన్ ఎత్తివేశారు. విపక్షాలు కూడ ఆందోళనలపై వెనక్కి తగ్గడంతో సోమవారం లోక్‌సభలో ధరల పెరుగుదలపై చర్చ మొదలైంది.

# ఈ సంవత్సరం పాత ఫీజులే!

>> టీఎఎఫ్‌ఆర్‌సీ ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులకు బ్లాక్ పిరియడ్ 2022-25కు సంబంధించి ఫీజుల ప్రతిపాదనల కోసం ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతోపాటు లా, బీఈడీ, బీపీఈడీ కాలేజీల యాజమాన్యాలతోనూ టీఏఎఫ్ఆర్‌సీ ముఖాముఖీ హియరింగ్‌ను పూర్తి చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులకు బ్లాక్ పిరియడ్ 2022-25కు సంబంధించి ఫీజుల ప్రతిపాదనలను టీఎఎఫ్ఆర్‌సీ సిద్ధం చేసింది. వీటిని ఫైనల్ చేయడానికి టీఏఎఫ్ఆర్‌సీ సోమవారం సమావేశమైంది. టీఏఎఫ్ఆర్‌సీ కాలేజీ యాజమాన్యాలతో నిర్వహించిన ముఖాముః హియరింగ్ అనంతరం 2022-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధింది ఇంజనీరింగ్ కాలేజీలకు అత్యధికంగా రూ. 1.73 లక్షల ఫీజును ప్రతిపాదించగా.. మినిమమ్ ఫీజును రూ. 45,000గా ప్రతిపాదించారు. గత బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000 ఉండగా దానిని కాస్త ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 45,000గా ప్రతిపాదించారు. 2022-25 బ్లాక్ పిరియడ్‌లో 18 శాతం నుంచి 40 శాతం వరకు కాలేజీలకు ఫీజుల పెంపు ప్రతిపాదనలు చేశారు. గత బ్లాక్ పిరియడ్‌లో రూ. లక్ష ఆపైన ఫీజు ఉన్న కాలేజీలు సుమారు 21 ఉన్నాయి. ఈ ఏడాది ఫీజుల ప్రతిపాదనల కోసం 175 కాలేజీల వరకు వచ్చినట్టు తెలిసింది. ఇంజనీరింగ్ ఫీజుల ప్రతిపాదనల కంటే ముందే బీఈడీ, లా, బీపీఈడీ కోర్సులకు సంబంధించిన ఫీజుల ప్రతిపాదనలు పూర్తి చేసింది. బీఈడీకి మినిమమ్ రూ. 20,000గా నిర్ణయించగా.. మ్యాక్సిమమ్ రూ. 36వేలుగా ప్రతిపాదించారు. లా కోర్సుకు కూడా మినిమమ్ రూ. 20,000గా మ్యాక్సిమమ్ ఫీజు రూ. 36,000 గా నప్రతిపాదించారు. ఎల్ఎల్ఎంకు మినిమమ్ రూ. 20వేలు కాగా.. మ్యాక్సిమమ్ రూ. 45,000గా ప్రతిపాదించారు. బీపీఈడీ కోర్సులకు మిమిమమ్ రూ. 17,000గా .. మ్యాక్సిమమ్ రూ. 28,000గా ప్రతిపాదించారు. గతంలో ఇంజనీరింగ్ కాలేజీలకు మినిమమ్ రూ. 35,000 కాగా.. అత్యధికంగా రూ. 1,13,500గా ఉన్నది. ఈ ఏడాది 2022-23లో కూడా గతంలో ఉన్న ఫీజులను వసూలు చేయాలని టీఏఎఫ్ఆర్‌సీ సోమవారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. ఇవే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించనుంది. గత రెండేళ్లుగా కరోనాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏ కోర్సుకు కూడా ఫీజులను పెంచకూడదని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.




సోమవారం న్యూఢిల్లీలో త్రివర్ణపతాకాల వ్యాన్‌లను జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

# నేతన్నకు కొత్త బీమా

>> స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. అర్హులైన చేనేత, పవర్ లూం కార్మికులు, అనుబంధ కార్మికులు అందరికి నేతన్న భీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు.

చేనేత, జౌళి రంగానికి చరిత్రంలో ఎప్పుడూ లేని విధంగా ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా 2016-17 నుంచి ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్‌ను బిసి వెల్ఫేర్ నుంచి రూ.1200కోట్ల రూపాయలను కేటాయిస్తుందన్నారు. చేనేత, జౌళి శాఖ రెగ్యులర్ బడ్జెట్‌కు ఇది అదనం అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేనేత జౌలి శాఖ సాధారణ బడ్జెట్ కింద రూ.55.12కోట్లను కేటాయించినట్లు తెలిపారు. బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ కింద స్పెషల్ బడ్జెట్ రూపంలో మరో రూ.400కోట్లను కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశనంలో చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.

చేనేత మిత్ర పథకం ద్వారా ముడి సరుకు కాటన్, సిల్క్, ఉన్ని, నూలు, రంగు రసాయనాల కొనుగోలుపై 40శాతం రాయితీని/సబ్సిడీని కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ఇచ్చే 10శాతం రాయితీకి అదనం అన్నారు. ఈ పథకంలో ఇప్పటి వరకు 20501 మందికి రూ.24,09,45,220 సబ్సిడీని వారి ఖాతాలో వేసినట్లున తెలిపారు. సహకార థ్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికులు వేతనంలో 8శాతం పొదుపు చేసుకుంటే, ప్రభుత్వం తరుపున 8శాతం జమ చేస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం 16శాతం జమ చేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల లాకింగ్ పీరియడ్ వెసులబాటు కల్పించడం ద్వారా 20,537 మందికి రూ.96.43కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికులు బాగుపడేందుకు, వారి ఆర్థిక బాగు కోసం, రుణమాఫీ పథకం అమలు చేస్తుందన్నారు. చేనేత కార్మికులు బ్యాంకుల నుంచి చేనేత ఉత్పత్తుల కోసం 01.04.2010 నుంచి 31.03.2017 వరకు తీసుకున్న వర్కింగ్ కాపిటల్ వ్యక్తిగత లోన్ నుంచి రూ.1లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్లు, అందులో భాగంగానే 10,148 చేనేత కార్మికుల నుంచి రూ.28.97కోట్ల రుణ విముక్తి అయ్యారన్నారు. చేనేత రంగంలో పరిశోధన, అభివృద్ధి బ్రాండ్ ప్రమోషన్‌ను అధ్యయనం చేసేందుకు ఇప్పటి వరకు రూ.284.92లక్షలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా తెలంగాణాలో ప్రాచుర్యం ఉండి, అంతరించిపోయే కళాకృత్తులను వెలికి తీసి వాటికి నవీన రీతులలో జోడిచడం కోఒసం చర్యలు తీసుకున్నారు. పీతంబరి పట్టు చీరలు, ఆర్మూరు పట్టు చీరలు, హిమ్రా చేనేతలు, సిద్దిపేట గొల్లభామ చీరలు లాంటి ఒకప్పటి గొప్ప కళాకృతులను పరిశోదించి తిరిగి వెలికి తీసి మనుగడంలోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బతుకమ్మ చీరలను మరమగ్గాల మాక్స్/ఎస్ఎస్‌వె యూనిట్ల నుంచి తీసుకుని వస్తున్నారు. కోటి చీరలను మరమగ్గాల నుంచి తీసుకోవడంతో నెలసరి ఆదాయం రూ.8000, రూ.12000, రూ.16000, రూ.20000 వరకు పెరిగింది. చేనేత రంగంలో... పావలా వడ్డీ పథకం, మరమగ్గాల ఆధునీకరణ, చేనేత వస్త్ర ప్రదర్శన, చేనేత రంగంలో శిక్షణ మౌళిక సదుపాయాల కల్పన, మార్కెట్ ఇన్సెంటీవ్స్, హాండ్‌లూం పార్కు గద్వాల, పవర్ లూం రంగంలో సిరిసిల్లా టెక్స్‌టైల్ పార్కు, మిని టెక్స్‌టైల్ పార్కు వరంగల్, టి టిఏపి 2017-2020, సిరిసిల్లా అప్పారెల్ పార్కు, వర్కర్ టూ ఓనర్ పథకం, మరమగ్గాల సేవా కేంద్రం ఏర్పాటు, మరమగ్గాలకు వినియోగించే విద్యుత్‌పై 50శాతం సబ్సిడీ, మరమగ్గాల ఆధునీకరణ తదితర వాటిని అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేత అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను పలు రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఒడిశా, కర్నాటక, మద్యప్రదేశ్ నుంచి అధికారుల బృందాలు మన రాష్ట్రంలో పర్యటించి, మన చేనేత పథకాలను అధ్యయనం చేసి ప్రశంసించాయన్నారు.

## వారం - వర్జ్యం

**2-8-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పంచమి రా.2-15; ఉత్తర మ.3-29
వర్జ్యం మ.12-07 ల 1-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ప్రతికూలతలు ఎదురైనా పనులు పూర్తి.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ధన యోగం.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. సాహస నిర్ణయాలు అమలు.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నం ముమ్మరం చేస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కన్య:** క్రీడాకారులకు బాగుంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**తుల:** విద్యార్థులకు శుభ యోగం. భూ-తగాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు స్థాన చలనం.

**మకరం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కుంభం:** శత్రువులు మిత్రులవుతారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 771

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 771 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,20,617పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 39,320మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,43,619మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,10,773మంది కోలుకోగా (98.80శాతం) సోమవారం 581మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5733కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 289కరోనాపాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో4, భద్రాద్రి కొత్తగూడెంలో12, జగిత్యాల లో6, జనగామ్‌లో18, జయశంకర్ భూపాల పల్లిలో4, జోగులాంబ గద్వాలలో1, కామా రెడ్డిలో12, కరీంనగర్‌లో31, ఖమ్మంలో8, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో10, మహబూబాబాద్‌లో8, మంచిర్యాలలో21, మెదక్‌లో10, మేడ్చల్ మల్కాజిగి రిలో 47, ములుగులో2, నాగర్‌కర్నూలులో7, నల్లగొండలో28, నారాయణ్‌పేటలో4 కేసులు నమోదయ్యాయి.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 183, పేజీలు : 10+4 వెల : 6.50

సంజయ్ రౌత్‌కు 4 రోజుల ఇడి కస్టడీ 5లో

ప్రముఖ హాస్యనటుడు సారథి కన్నుమూత 6లో

## ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య



### అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు

ఎన్టీఆర్ కుటుంబంలో తీవ్ర విషాదం
మరణానికి కారణాలు ఇప్పుడే చెప్పలేం: ఉస్మానియా వైద్యుడు
ఉమామహేశ్వరి నేత్ర దానం, మృతదేహానికి ఎంబాల్మింగ్
బుధవారం అంత్యక్రియలు, ప్రముఖుల సంతాపం
ఉమామహేశ్వరి ఎంతో హుందాగా, శాంతంగా ఉండేవారు:చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఎన్టీఆర్ నాలుగోకుమార్తె కంఠమనేని ఉమా మహేశ్వరి(57) సోమవారం హఠాత్తుగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తుది శ్వాసవిడిచారు. ఉమామహేశ్వరి ఆత్మహత్య చేసుకున్నట్లుగా సమాచారం. ఉమామహేశ్వరి మరణవార్త తెలియగానే నందమూరి బాలకృష్ణ, రామకృష్ణతోపాటు మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధి నేత నారాచంద్రబాబు నాయకుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, దివంగత నందమూరి హరికృష్ణ కుమారుడు కళ్యాణ్‌రామ్, నందమూరి సుహాసిని, ఎన్టీఆర్ అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర్‌రావు, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ తదితర ≫2

## మళ్లీ మోడీయే ప్రధాని అభ్యర్థి



### కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా

**పాట్నా, ఆగస్టు 1:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ప్రధాని అభ్యర్థిగా ఎవరుంటారని చాలా కాలంగా చర్చ జరుగుతోంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీనే బిజెపి ప్రధాని అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. ఆయన నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లనున్నట్లు వెల్లడించారు. ≫2

## పార్లమెంటులో.. పచ్చి వంకాయ కొరికిన ఎంపి



### గ్యాస్ ధరపై తృణమూల్ సభ్యురాలి నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు1:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో విపక్షాల ఆందోళనలు, వాయిదా పర్వం తర్వాత లోక్‌సభలో నేడు చర్చ మొదలైంది. ధరల పెరుగుదలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దిగువ సభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కకోలి ఘోష్ దస్తీదార్ వంటగ్యాస్ ధర పెరుగుదల ≫2

# నేతన్నకు కొత్త బీమా



### 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం రోజున ఆరంభం

దేశంలో తొలిసారి కార్మికులకు బీమా పథకం
రాష్ట్రంలో 80,000 మంది నేత కార్మికులకు లబ్ధి
సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
చేనేత, ఐటి, పరిశ్రమల మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి కె.తారకరమారావు స్పష్టం చేశారు. అందులో భాగంగానే చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రైతు భీమా తరహాలోనే నేతన్న భీమా పథకాన్ని ఈనెల 7వ తేది జాతీయ చేనేత దినోత్సవం రోజునుంచి అమలు చేయబోతున్నామని ప్రకటించారు. భీమా కాలంలో లబ్ధిదారులైన చేనేత, మరమగ్గాల కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా నామినికి రూ.5లక్షల రూపాయలను అందజేస్తామన్నారు. లబ్ధిదారులు చనిపోయిన పది రోజుల్లోనే ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుందన్నారు. చేనేత, పవర్‌లూం కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ పథకం అమలుకు చేనేత, జౌళి శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుందన్నారు. నేతన్నల భీమా కోసం లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ ఆఫ్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. వార్షిక ప్రీమియం కోసం చేనేత, పవర్ లూం కార్మికులు ఒక్క రూపాయి సైతం కట్టాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే భీమా ప్రీమియం మొత్తాన్ని ఎల్ఐసికి చెల్లిస్తుందన్నారు. దీనికోసం రూ.50కోట్లు కేటాయించామన్న మంత్రి రూ.25కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. 60 సంవత్సరాలలోపు ఉన్న చేనేత, మరమగ్గాల కార్మికులందరూ ఈ నేతన్న భీమా పథకానికి అర్హులు అన్నారు. సుమారు 80వేల మంది చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న భీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇక ఈ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా ≫2

## వీఆర్వోల సర్దుబాటుపై ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

6లో



## నేటి నుండి మళ్లీ సంజయ్ పాదయాత్ర

### యాదాద్రి నుండి ఆరంభం

### 24 రోజులు, 328 కి.మీ నడక

**జెండా ఊపి ప్రారంభించనున్న కేంద్ర మంత్రి షెకావత్, హాజరుకానున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రకు సర్వంసిద్ధం చేశారు. మంగళవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యేయాత్రకు పార్టీ శ్రేణులు సైతం సన్నద్ధం అయ్యారు. తన ఇలవేల్పు యాదాద్రి శ్రీ లక్ష్మినారాసింహస్వామి పాదాల చెంత నుంచి పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. అందులో భాగంగానే మంగళవారం ఉదయం 7గంటలకు పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి నేరుగా యాదాద్రికి వెళ్తారు. ఉదయం 10గంటలకు యాదాద్రికి చేరుకుని శ్రీ లక్ష్మినారసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 11గంటలకు బహిరంగ సభా స్థలికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2గంటల వరకు సభలో పాల్గొంటారు. మరోవైపు పాదయాత్ర సభకు కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డిలు హాజరు అవుతున్నారు. తొలి రోజు బండి సంజయ్ 10.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు.బసవాపూర్ శివారుల్లో తొలిరోజురాత్రి బస చేయనున్నారు. మూడవ రోజు పాదయాత్ర మొత్తం 24రోజులు పాటు కొనసాగనుంది. యాద్రాది, భువనగిరి, నల్గొండ, జనగాం, వరంగల్, హన్మంకొండ జిల్లాల మీదుగా 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 మండలాల్లో కొనసాగనుంది. మూడవ విడత పాదయాత్రలో భాగంగా బండి సంజయ్ మొత్తం 328 కిలోమీటర్లు నడవనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరికల్, తుంగతుర్తి, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, జనగాం, వర్ధన్నపేట, పరకాల, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్ నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగుతుంది. మూడవ విడత పాదయాత్ర అనేక చారిత్రాత్మక ప్రదేశాలు నుంచి కొనసాగుతుంది. చేనేత ప్రసిద్ధి గాంచిన పోచంపల్లి, రజాకార్ల అచారకాలకు మూకుమ్మడిగా బలైన గుండ్రాంపల్లి, చాకలి ఐలమ్మ పోరు సాగించిన విసునూరు, సర్వాయ పాపన్న పాలన రాజధాని కిలాషపూర్, తెలంగాణ సాయుధ పోరాట చైతన్య వేదిక కొత్తపేటతో పాటు ఐనవోలు మల్లన్న ఆలయ ప్రదేశాల మీదుగా బండి సంజయ్ పాదయాత్ర ≫2



## క్యాసినోపై ఇడి విచారణ


### ప్రవీణ్, మాధవ రెడ్డి సహా ఐదుగురిని ప్రశ్నించిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణను వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో కీలకంగా వుండి విదేశాలలో వున్న బడా క్యాసినోలకు లోకల్ ఏజెంట్లుగా వున్న నగరంలోని ≫7


## ఈ సంవత్సరం పాత ఫీజులే!

### ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్య కాలేజీలకు వర్తింపు

కరోనా నేపథ్యంలో టిఎంఎఫ్ఆర్‌సి నిర్ణయం
నేడో, రేపో ప్రభుత్వానికి ప్రతిపాదనలు



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులు చదవాలనుకునే విద్యార్థులకు శుభవార్త. ఈ ఏడాది రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్య ఫీజులను పెంచకూడదని గతంలో వసూలు చేసిన ఫీజులనే ఈ ఏడాది కూడా కొనసాగించాలని తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. గతంలో ఉన్న ఫీజులనే ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో వసూలు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) ప్రభుత్వానికి నేడో, రేపో పంపించనుంది. గత రెండేళ్లుగా కరోనా ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న నేపథ్యంలో టీఏఎఫ్ఆర్‌సీ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమచారం. టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదనలతో రాష్ట్రంలోని సుమారు 2.50 లక్షల నుంచి 3 లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను చదవడానికి అవకాశం ఏర్పడనుంది. ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 58.25 కోట్లు
మరణాలు-64.20 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 16,444
మరణాలు - 39

**రాష్ట్రంలో కొత్తగా**
771 కేసులు
మృతులు జీరో

2లో



## నగరంలో కాల్పుల కలకలం

### భూవివాదంలో పేలిన గన్

ఒకరు మృతి, మరొకరికి గాయాలు


**సైబరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో భూవివాదాల కారణంగా మరోమారు తుపాకీ పేలింది.ఓ స్థలం విషయమై ఇద్దరు రౌడీషీటర్ల మధ్య చోటుచేసుకున్న వివాదం కాల్పులకు దారితీసింది. ఓ రౌడీషీటర్ మరో రౌడీషీటర్‌పై అతి దగ్గర ≫7

## కాంట్రాక్టర్ల బిల్లులు.. కమీషన్లు.. ఇదే సిఎం ఢిల్లీ పర్యటన సారాంశం

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ల బిల్లులు, కమీషన్లు, ఇదే సిఎం ఢిల్లీ పర్యటన సారాంశం అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఈ మేరకు పలు అంశాలపై రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. గత వారం రోజులుగా మీరు ఢిల్లీలో మకాం వేసి, ఆదివారమే రాష్ట్రానికి తిరిగి వచ్చారని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు, పంట నష్టంపై ఈ పర్యటనలో మీరు కేంద్రానికి నివేదిక సమర్పించి, సహాయం కోరతారేమోనని ప్రజలు ఆశించారు. దానికి భిన్నంగా మీరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి అవసరమైన నిధులు, అప్పుల కోసం ప్రయత్నించడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. రైతులు ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే మీరు మాత్రం కమిషన్లు వచ్చే అవకాశం ఉన్న కాంట్రాక్టర్ల బిల్లుల సోమ్ముల కోసం బరితెగించి ఢిల్లీలో లాబీ చేయడం శోచనీయం అన్నారు. దాని కోసం ఢిల్లీకి రావడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. రైతులు, ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేసి కేవలం మీ సన్నిహిత కాంట్రాక్టర్ల కోసం వారం రోజులు ఢిల్లీలో చీకటి ప్రయత్నాలు చేయడం అత్యంత దారుణం అన్నారు. గడిచిన నెల రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైందన్నారు. మెజారిటీ జిల్లాల్లో రైతులు వేసుకున్న పంటలు నీట కొట్టుకుపోయాయయన్నారు. సుమారు రూ. 1500కోట్ల రూపాయల విలువైన పంట నష్టం జరిగిందన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 72లక్షల ఎకరాల్లో పంటలు వేస్తే అందులో 15 లక్షల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతిన్నాయన్నా రు. రోడ్లు భవనాల శాఖ రూ.498కోట్లు, పంచాయతీరాజ్ రూ.449కోట్లు, సాగునీటి శాఖ రూ.33కోట్లు, పురపాలక శాఖ రూ.379, విద్యుత్ శాఖ ఏడు కోట్లు కలిపి రూ.1400కోట్ల రూపాయల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనాలు వేసి ఈరు కేంద్రానికి ఓ తూతూ మంత్రపు నివేదిక పంపి చేతులు దులుపుకున్నారన్నారు. అత్యంత కీలకమైన పంట నష్టంపై అంచనాలు వేయించలేదు, నివేదికలు ఇవ్వలేదన్నారు.



## 20వేల దిగువకు కరోనా కేసులు

### తాజాగా 39 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ప్రపంచదేశాలతోపాటు భారత్‌లోను కేసులు ఒక్కసారిగాపెరుగుతూ మళ్లీ తగ్గుతున్నాయి. గడచిన వారం రోజుల్లో రోజుకు 20 వేలకుపైబడిన కొత్తకేసులు క్రమేపీ తగ్గుతున్నాయి. గడచిన రెండురోజులుగా 20వేల దిగువన నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో 16,464 మందికి కరోనాసోకి 39 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు 313 మంది తగ్గి మొత్తం 1,43,989మందికి పెరిగారు. రికవరీలు 16,112 మందివరకూ ఉన్నారు. దీనితో దేశంలో మొత్తంకేసులు 4,40,36,275మందికి పెరిగితే రికవరీలు 4,33,65,890కి చేరాయి.

వార్త

కల్లాకపటం లేని నవ్వే ఉత్తమ ఔషధం.

-సిసిరో

# మద్యాదాయమే మహాప్రసాదమా?

దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనాబాధలేదు.. అని ఎవరిని ఉద్దేశించి, ఏ సందర్భంలో ఎంత కాలం క్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థం, అంతరార్థం ఉంది. అంతకుపూర్వంకూడా శ్రీనాథ కవి 'సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని పరమశివుడినే ప్రశ్నించారు. అప్పుడే కాదు ఈనాటికి కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సినపనిలేదు. వ్యక్తి కాని,కుటుంబంకానీ, ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యమయ్యేది కాదన్నది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బలహీన, బడుగువర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పటికే అప్పులబాటలో పయనిస్తున్నాయి. అయినా ఆ మాటకొస్తే కేంద్రంతోసహా అనేక రాష్ట్రాలు అదే మార్గంలో పయనిస్తున్న విషయం వాస్తవమే కావచ్చు.ఆదాయం మూరెడు, వ్యయం బారెడుఅన్నట్లుగా పాలన సాగుతున్నది. యేటా వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ఎలాంటి పథకాలతో ఓటర్లను ఆకర్షించాలనే నిత్య అన్వేషణలో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఇప్పటికి ఇచ్చిన హామీలు అన్ని పూర్తిచేయాలంటే ఎన్ని లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతాయో నేతలకు తెలియంది కాదు. అసలు ఈ పథకాలన్నీ పరిపూర్ణంగా పూర్తికావాలంటే రెండు,మూడు దశాబ్దాలు అయినా పూర్తిచేయలేరనేది ఆర్థిక నిపుణుల అంచనా. ఇక నిధులు సమకూర్చుకోవడం కత్తిమీద సాములాంటిదే. అధికారంలోకి ఎవరు వచ్చినా ఏదోఒకరూపంలో ప్రజల నుంచి డబ్బు వసూలు చేయకతప్పదు. అది సరిపోకపోతే అప్పులబాట ఉండనే ఉంది. ఇప్పటికే అప్పులు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇకపై ప్రజలపై భారం వేయకతప్పదు. జిఎస్టీ అన్నా, మరొక పన్ను అన్నా చివరకు అన్నీ ప్రజలపై పడాల్సిందే. ఈ పన్నులు వేయడానికి ఒక విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరెన్ని ఏ రూపంలో నిధులు సేకరించే ప్రయత్నాలు చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. కానీ జరుగుతున్నది వేరు. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి. ఇప్పటికీ పెరిగిన ధరలతో బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలతో సహా అన్నివర్గాలు అల్లాడిపోతున్నాయి. గతవారం రోజులుగా పార్లమెంట్‌లో కూడా పెరుగుతున్న ధరలపై చర్చ జరగాలని విపక్షాలు చేసిన అభ్యర్థనలను స్పీకర్ తిరస్కరించడంతో సమావేశాలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ఇందువల్ల ఎన్నికోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతున్నదో పాలకులకు తెలియందికాదు. వాస్తవంగాచూస్తే ఎన్నికలప్పుడు పదవులకోసం,అధికారం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తున్నారు. ఓట్లకోసం, సీట్ల కోసం జనాకర్షణ పథకాలకు అంతేలేకుండాపోతున్నది. వేలాది కోట్లరూపాయలు నీళ్లలా వెచ్చిస్తున్నారు.ఆదాయం పెంచుకునేందుకు, అప్పులు తెచ్చుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతూనేఉంది. అన్నింటికంటే ముఖ్యంగా మద్యంద్వారా ఆదాయం పెంచుకునేందుకు అన్నివిధాల ప్రయత్నాలుచేస్తున్నారు. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యంషాపులకు జరుగుతున్న పోటీ, పెరుగుతున్న ధరలను చూస్తే విస్తుపోతున్నారు. కోట్లాది రూపాయలకు పెరిగిపోతున్నాయి. చివరకు మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. పెంచేందుకు అన్ని మార్గాలు ఆలోచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా మద్యం వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. గడిచిన దశాబ్దకాలంలో మద్యం భారత్‌లో రెట్టింపు అయినట్లు గణాంక అధికారాలు వెల్లడిస్తున్నాయి. 2005లో భారత్‌లో తలసరి వార్షిక మద్యంవినియోగం 2.4 లీటర్లు ఉండగా, 2016 నాటికి అది5.7లీటర్లకు చేరుకున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయితే ఆసియా, పసిఫిక్ దేశాల్లో ఇది 22 లీటర్లుగా ఉందని భారత్‌లో మరింత పెరిగే అవకాశాలున్నట్లు లాభాలుకూడా విపరీతంగా పెరుగుతాయని మద్యం వ్యాపారులు అంచనా వేసుకుంటూ ముందుకు అడుగులు వేసుకుంటున్నారు.మద్యం వల్ల ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే. అంతిమంగా సమాజంపై ఈ ప్రభావం అనేకరూపాల్లో చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగికవేధింపులు వంటి నేరాలకు అంతులేకుండా పోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రమాదాల్లోనే యేడాదికి పదిహేనువేల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. మరో యాభైవేల మందివరకు క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులు అవుతున్నారు. మహిళలపై అత్యాచార వేధింపుల నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్నితెచ్చినా, మరెంతమంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు హత్యలు, కిడ్నాప్‌లువంటి నేరాలు కూడా అదుపులేకుండా పోతున్నాయి.అటు ప్రమాదాల్లో కానీ,నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారే. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలుమద్యానికి బానిసై చితికిపోతున్నాయి.ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలను తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

నిజానికి చరిత్ర అంటే ఏమిటి? మార్పుల అంచనా మాత్రమే.



నెహ్రూ

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### గంజాయి సాగును అరికట్టాలి

మారుమూల అటవీ గిరిజన ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసేవారనేవారు. గత మూడేళ్లుగా కరోనాతో పనులులేక,అధికారుల అజమాయిషీ కొరవడడం, అక్కడక్కడా పాలకులు వెన్నుదన్నుగా నిలవడంవంటి పలు కారణాలతో వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించింది. కోట్లాది రూపాయలు అక్రమార్కులకు ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతున్న గంజాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు భోగట్టా. తద్వారా ఎంతో భవిష్యత్తు ఉన్న యువత నిర్వీర్యమైపోతున్నారు.ఎందరో మహనీయులు పుట్టిన గడ్డగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గంజాయి సాగుకు కేంద్రం కావడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రానికి వస్తున్నఅప్రదిష్ట తొలగించేందుకు సరైన కార్యాచరణ రూపొందించింది గంజాయిసాగును సమూలంగా తొలగించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఇదేం దౌర్భాగ్యం?

స్మార్ట్ సిటీస్ పథకం కింద కేంద్రం అమరావతికి రూ.2046 కోట్ల విలువ గల 21 ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు, అయితే వీటిలో ఒక్క ప్రాజెక్టుకు కూడా ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, డిపిఆర్‌లు కూడా సమర్పించని వైనాన్ని కేంద్రపట్టణాభివృద్ధి శాఖ మంత్రి పార్లమెంట్‌కు తెలియపరిచారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో రాజధాని నిర్మాణానికి నిధులు లేవంటూ రాష్ట్ర హైకోర్టుకు తెలియపరచడం ఆశ్చర్యకరంగా ఉంది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులు చెప్పకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకొని అమరావతిని అభివృద్ధిపరచాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కరవుభత్యం ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏదికొనాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగు డియేలు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసింది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెరిగిన దోమల ఉధృతి

ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు ఉధృతిబాగా పెరిగింది. సాయంత్రం చీకటి పడే సమయంలో మురికి కాలువలు, అపరిశుభ్ర పరిసరాల నుంచి దోమలు ఇంటి లోపలికి వచ్చి చేరుతున్నాయి. రాత్రిపూట కిటికీలు, తలుపులు మూసివేయాల్సి వస్తుంది.దోమల నివారణకు రసాయన మందులు వాడుతున్నప్పటికీ వీటిప్రభావం తగ్గడం లేదు. దోమలు రాత్రిపూట కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రజారోగ్య అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమల ఆవాస ప్రాంతాలను నాశనం చేయాలి. వీధులను క్రమం తప్పక శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లడం, నీటి నిల్వ ప్రదేశాలలో మలాథియాన్ మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం వంటి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కొత్త మండలంగా దామెరకుంటను ప్రకటించాలి

కొత్త మండలంగా అన్ని అర్హతలు కలిగిన దామెరకుంటను గతంలో సర్వేలోనే అర్హతలు సంపాదించిన దామెరకుంట ఇప్పుడు మండలంగా ప్రకటన చేయాలి. ఒకవైపుఅన్నారం ప్రాజెక్టును పర్యాటక ప్రాంతం, జనాభారీత్యా కాటారం మండలంలో పెద్ద గ్రామ పంచాయతీ 2 కిలోమీటర్ పరిధిలోనే పరిసరాల్లో గ్రామాలు, మూడు జిల్లాలను కలిపే రహదారులు తక్కువ వ్యవధిలో గమ్యంచేరేవిధంగా 9కిలోమీటర్లలో కాళేశ్వరం పుణ్యక్షేత్రం పక్కనే మహారాష్ట్ర ఇన్ని అర్హతలున్నా దామెరకుంట వెంటనే మండలంగా ప్రకటన చేయాలి. వెనుకబడిన ప్రాంతమైన రైతులు ఎక్కువగా నివసించే ప్రాంతంలో అభివృద్ధిని చేయాల్సిన బాధ్యతలు ప్రభుత్వంపైన ఉన్నది.

-సింగులక్ష్మీనారాయణ, భూపాలపల్లిజిల్లా

### ఐటిహబ్‌లు రావాలి

భారతదేశంలో అతిపెద్ద నగరాల్లో ఐటిహబ్‌లు ఏర్పాటు చేయాలి. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, నగరాలు ఇప్పటికే ఐటి హబ్‌లుగా వెలిశాయి. ఎందరో ఐటి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నాయి. కావున మరిన్ని ముఖ్య నగరాల్లో ఐటిహబ్‌లు నెలకొనాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క ఐటిహబ్ కూడా లేదు. వైజాగ్, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి నగరాల్లో ఐటిహబ్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలాగే ఐటి హబ్‌లతో కాలేజీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

**కరోనా వలన కూడా ధరలు పెరిగాయని చెపుతున్న ప్రభుత్వాలు ఇదే కరోనా కారణంగా పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు ఛిద్రమైన విషయం కూడా ప్రభుత్వాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఉప్పు, పప్పు లాంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగాఉన్నాయి. అందువలననే ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తుతాయి. ధరల నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలి. పేదరికాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలి.**

కైలాస శివప్రసాద్

భారతదేశంలో 2001 సంవత్సరంలో 35 శాతం ఉన్న పేదరికం 2011 నాటికి 22.3 శాతానికి, 2021 నాటికి 10.9 శాతానికి పేదరికం తగ్గినట్లు అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇదే నిజమైతే దేశ జనాభాలో 38.4 శాతం ఇంకా కట్టెల పొయ్యిపై ఎందుకు వంట చేసుకుంటున్నారో ఆ అధికారులే సమాధానం చెపితే బాగుంటుంది. అదే సమయంలో దేశ సంపదలో 1.4 శాతం ధనికుల చేతిలో 43 శాతం సంపద ఎలా పోగైఉందో అంతుచిక్కని అంశం. గణాంకాలు ఎలాఉన్నా భారతదేశంలో పేద, మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా ఉన్నారనేది నిర్వివాదాంశం. గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటనూనె, ఉప్పు, పప్పు, కూరగాయలు లాంటి నిత్యావసర వస్తువులు ఈ అయిదు సంవత్సరాల కాలంలో 140 నుంచి 200 శాతం పెరగడంతో వీరి బతుకు బండి ముందుకు సాగక అష్టకష్టాలు అనుభవిస్తుండడం దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పేద, మధ్యతరగతి ప్రజల బతుకులపట్ల ఉన్న నిర్లక్ష్యవైఖరి కన్పిస్తుంది. గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంటనూనె, ఉప్పు,పప్పు, కూరగాయలు లాంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో రెండు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక కోట్లమంది పేదలు ఒకేపూట తింటూ రెండు పూటలు పస్తులుండే దుర్భర పరిస్థితులు ఏర్పడడం శోచనీయం. కోట్లాది మంది అనుభవిస్తున్న దయనీయమైన పరిస్థితులను కూడా రాజకీయ కోణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు అభాండాలు వేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుండడం అమానుషం. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ క్రూడాయిల్, వంటనూనె తయారీకి అవసరమైన ప్రొద్దుతిరుగుడు గింజలు లాంటి ముడిసరుకులను ప్రస్తుతం అధికంగా దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదే సమయంలో వాటి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో అధికంగా ఉండడం వల్ల గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనెల ధరలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం చెబుతుండడం గమనార్హం. ప్రజలపై భారం తగ్గించేందుకు తాము ఎక్సైజ్ సుంకం తగ్గించినందువల్ల వాటి ధరలను తగ్గించివ్వవలసిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వాలదే అని కేంద్రం ధరల పెరుగుదల నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో కొద్దికాలం మాత్రమే ముడిసరుకుల ధరలు అధికంగా ఉండి కొద్ది నెలల తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు మునుపటివలే సాధారణ స్థితికి చేరినా కేంద్రం మాత్రం అంతర్జాతీయ మార్కెట్‌ను బూచిగా చూసి స్వీయ ఆదాయం కొరకు పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయడంలేదని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తుండడం చర్చనీయాంశం. అదే సమయంలో గతానికి భిన్నంగా భారతదేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలపై కేంద్రప్రభుత్వం వినూత్నమైన విండ్‌ఫాల్ అనే టాక్స్‌ను విధించడం వలన కూడా చమురు ధరలు అధికంగా అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని దుయ్యబట్టడం గమనార్హం. వీటిలో వాస్తవికత ఎలావున్నా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సబ్సిడీ భారాన్ని ఇరువురు భరించి గ్యాస్,పెట్రోల్, డీజిల్, వంటనూనె, ఉప్పు, పప్పు, కూరగాయలులాంటి నిత్యావసర వస్తువులు, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇరువురిపై ఉంది. కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళికా బద్ధంగా ప్రజలకు గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీని నిలిపివేసింది. గ్యాస్ రేటు పెరుగుదల వలన ప్రజలు గృహావసరాలపై ప్రత్యక్షంగా భారాన్ని మోస్తున్నా హోటళ్లు, టీ బంకులు, బజ్జీల కొట్టులలోని ఆహారపదార్థాలతోపాటు గ్యాస్‌ను ఉపయోగించే ఇతర అనేక వాటివలన ఏర్పడే భారాన్ని కూడా ప్రజలు పరోక్షంగా భరించాల్సి రావడం గమనార్హం. పెట్రోల్, డీజిల్ రేట్ల పెరుగుదల వలన అన్ని రకాల రవాణా ఛార్జీలు పెరిగాయి. బస్సులు, ఆటోల లాంటి రవాణా చార్జీలు పెరగడం మధ్యతరగతి, పేద ప్రజలకు మోయలేని భారంగా మారింది. రవాణా ఛార్జీల పెరుగుదల కారణంగా కూరగాయల ధరలుకూడా పేద,మధ్యతరగతి వారికి అందనంత దూరం పెరగడం బాధాకరం. కూరగాయల ధరలు ఆకాశానికి అంటుతున్నా అవి పండించే రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుండడం ఆశ్చర్యకరం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవలన వంటనూనె తయారీకి అవసరమైన పొద్దు తిరుగుడు విత్తనాల డిమాండ్ పెరగడం వలన కూడా నూనె ధరలు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది. అదే సమయంలో వ్యవసాయ ఆధారిత దేశమైన భారతదేశంలో ముఖ్యంగా రెండు తెలుగురాష్ట్రాలలో అదే పొద్దుతిరుగుడు విత్తనాలను పండించేందుకు రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించకపోవడం ఆశ్చర్యకరం. ఎన్నికల సమయంలో రాజకీయ వైషమ్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన అనేక పర్యాయాలు రాత్రనక, పగలనక సమీక్షలు నిర్వర్తిస్తుంటాయి. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల పెరుగుదలతో దయనీయమైన జీవితాలను అనుభవిస్తున్న కోట్లాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు యుద్ధప్రాతిపదికన ధరలను అందుబాటులో ఉంచేందుకు అనుసరించవలసిన ప్రణాళికల కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఒక్కసమీక్ష జరపకపోవడం ముదావహం. కరోనా వలన కూడా ధరలు పెరిగాయని చెపుతున్న ప్రభుత్వాలు ఇదే కరోనా కారణంగా పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు ఛిద్రమైన విషయం కూడా ప్రభుత్వాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఉప్పు, పప్పు లాంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగాఉన్నాయి. అందువలననే ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తుతాయి. ధరల నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలుచేపట్టాలి. పేదరికాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలి. ●



# 'అమృతకాలం'లో బిజెపి కలల స్వాప్నికత

జయసూర్య

స్వతంత్ర భారత్‌కు అమృతోత్సవ మహాసందర్భమిది. ఆజాదీకా అమృత మహోత్సవ్ మార్చి 12, 2021 నుండి ఆగస్టు 15, 2022 వరకు కొనసాగుతోంది. మార్చి 12, 1930న జాతిపిత మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించిన సందర్భం నుండి 75 వారాలపాటు ఈ ఉత్సవాలు, భారత ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వర్తిస్తున్నాయి. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి, త్యాగాల పునాదుల మీద నిర్మించబడిన చరిత్ర, జాతిని ఉన్నత శిఖరాలపై నిలుపుతుందనే ప్రగాఢ విశ్వాసంతో, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం వక్రభాష్యాలు లేని చరిత్ర నిర్మాణానికి ఆజాదీకా అమృత మహోత్సవం దోహదపడగలదని భావిస్తున్నట్టు ఒక ముఖాముఖిలో అన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా స్వాతంత్ర్యసమర యోధుల చరిత్ర, ఉద్యమ కాలంలోని మరుగున పడిన సంఘటనల గాథలు, అజ్ఞాత త్యాగధనుల జీవిత విశేషాలు పరిశోధించి చరిత్రలో పొందుపరిచే విధంగా చర్యలు చేపట్టారు. గత 70 ఏళ్లుగా గుర్తింపుకు నోచుకోని మహనీయ త్యాగధనుల జీవిత కథనాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. 2020లో మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని రూపొందించింది. గత ఏడు దశాబ్దాలుగా భారతదేశ చరిత్ర వక్రీకరించబడిందని, జాతీయ భావాన్ని పెంపొందింపచేసే చరిత్ర పాఠ్యాంశాలు చేర్చి, సమగ్ర జాతీయ దేశ చరిత్ర రూపొందించే చర్యలలో భాగంగా ఆజాదీకా అమృత మహోత్సవ్ స్ఫూర్తిదాయకమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. భారతదేశ చరిత్రను సరైన కోణంలో వాస్తవాలకు అనుగుణంగా తిరిగి నిర్మించవలసిన అవసరం ఉందని సశాస్త్రీయ పద్ధతిలో తిరిగి రచించాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. భారతీయ జనతాపార్టీ దేశాధికారాన్ని చేపట్టిన తరువాత వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. భారతదేశాన్ని ఐక్యతాబంధంతో ఏకీకృతం చేసిన సర్దార్ పటేల్‌కు నివాళిగా 600 అడుగుల ఎత్తైన మహోన్నత విగ్రహావిష్కరణతో ధీరోదాత్తులయిన కొందరు జాతినేతల వారసత్వానికి గుర్తింపునకు శ్రీకారం చుట్టింది. సుదీర్ఘకాలం దేశాధికారం హస్తగతం చేసుకొన్న భారత జాతీయ కాంగ్రెస్, నాయకత్వం ప్రధానంగా జవహర్ లాల్‌నెహ్రూ, చరిత్ర శోధనను వామపక్షవాదుల చేతిలో పెట్టారని, వారేచరిత్రను వక్రీకరించారని ప్రస్తుత కేంద్రనాయకత్వం ఆరోపిస్తోంది. భావ ప్రకటన స్వేచ్ఛ పేరిట చారిత్రక వాస్తవాల వక్రీకరణను సరిదిద్దే ప్రయత్నం ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చారిత్రక పునర్నిర్మాణం చేపట్టే లక్ష్యంతో 'ఇండియన్ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసర్చ్'పై దృష్టి సారించింది. ఆ సంస్థను వ్యవస్థీకరించి, భారతీయ చరిత్ర రచనలో తాను సైద్ధాంతికంగా భావించే లోటుపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేపట్టింది. ఇంతవరకు సాగుతున్న పరిశోధనా విధానాన్ని లక్ష్యాలను మార్చి ప్రాచీన భారతదేశ చరిత్రను నేటి భవిష్యత్ తరాలకు అందించే పథక రచన ప్రారంభమైంది. అందులో భాగంగా ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురి అయినట్టు తానుభావించే అజ్ఞాత జాతీయ వీరులకు గుర్తింపు, గౌరవించడం ద్వారా దేశ నిర్మాణాన్ని మలుపు తిప్పాలని బిజెపి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిభా మహోన్నత వారసత్వానికి తగిన గౌరవమర్యాదలు లోగడ అందలేదని, చారిత్రక తప్పిదాన్ని చక్కదిద్దుతూ అందులో భాగంగా డాక్టర్ అంబేద్కర్ జీవితంతో ముడిపడిన చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యం ఇనుమడింపచేస్తూ పంచతీర్థాలు పేరిట వాటిని అభివృద్ధి చేసింది. డాక్టర్ అంబేద్కర్ గౌరవార్థం ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. అదేవిధంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్‌హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు స్మరిస్తూ 75వ వార్షికోత్సవం నేపథ్యంలో ఎర్రకోటపై ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించింది. అంతకుముందు రహస్య పత్రాలను బహిర్గతం చేసింది. స్వాతంత్ర్య పోరాటకాలం, రాజ్యాంగ రూపకల్పన గాథలు నవతరానికి పరిచయం చేయడానికి ఢిల్లీ తీన్‌మూర్తి భవన్‌లో మొత్తం 14 మంది మాజీ ప్రధానుల ప్రదర్శనశాల, ఉమ్మడి వారసత్వంపై సంగ్రహ అవలోకాన్ని దర్శింపచేస్తుంది. ఇప్పటివరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంతగా పట్టించుకోని అజ్ఞాత జాతీయ వీరుల గుర్తింపు కార్యక్రమానికి ఆజాదీకా అమృత మహోత్సవ్ శ్రకారం చుట్టింది. చరిత్రను కాషాయీకరణ చేస్తున్నారనే వామపక్ష మేధావులు, భారత జాతీయ కాంగ్రెస్ వంటి ప్రతిపక్ష పార్టీల విమర్శలు నరేంద్రమోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భారతీయత జాతీయతా కోణంలోంచి నవభారతాన్ని పునర్నిర్మించడానికి 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 సంవత్సరాలలో అడుగడుగునా ఎన్నో చర్యలు ప్రయత్నాలు నిర్వర్తిస్తూనే ఉంది. మన్యం స్వాతంత్ర్య విప్లవనేత అల్లూరి శ్రీరామరాజు జన్మదిన నివాళి ఘటించడానికి స్వయంగా దేశ ప్రధాని భీమవరం వెళ్లటం, ఆజాదీకా అమృత మహోత్సవ్ సందర్భం పురస్కరించుకొని, నవభారత పునర్నిర్మాణ దిశలో కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఈ ప్రయాణంలో ఈ అమృత కాలాన్ని కర్తవ్య నిర్వహణ బాటగా చేపట్టడమే. 91వ ఉప్పుసత్యాగ్రహ వార్షికోత్సవం సందర్భంలో ప్రస్తుతం ప్రారంభమైన 'ఆజాదీకా అమృతమహోత్సవ్' ఈ 75వ స్వాతంత్ర్య మహోత్సవం, ముమ్ముందు రానున్న శతవార్షికోత్సవ స్వాతంత్ర్య మహోత్సవం నాటికి భారతీయ జనతాపార్టీ కలలు కలంటున్న ఆత్మనిర్భర్ ఏక్‌శ్రేష్ఠ భారత్‌కు పునాది కాగలదని దేశ ప్రధాని నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం గాఢంగా విశ్వసిస్తోంది. ●




(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



హరి వెంకటరమణ

మిగతా అంశాలలో మన అభివృద్ధి ఎలావున్నా ఇటీవల నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో ప్రకటించిన లెక్కల ప్రకారం 184కేసులున్నాయి. దేశంలో మానవ అక్రమ రవాణాలో మహారాష్ట్ర తరువాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. మనుషుల్ని అమ్మడం, కొనడం, వెట్టికొరకు,శరీర వ్యాపారం కొరకు అవయవ వ్యాపారం చేయడం నేరం. అప్పుల్లో చిక్కుకున్న వారు, సామాజికంగా వెనుకబడిన వారు, ఒంటరి మహిళలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, యువతులు, యువకులు, ఉద్యోగం ఆశతో, నకిలీ పాస్‌పోర్టులతో విదేశాలకు వెళ్లినవారు, సోషల్ మీడియా ఎక్కువ ఉపయోగిస్తూ మోసపోయేవారు దీని బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఇలా చిక్కినవారితో ఆయా ముఠాలు బలవంతపు నేరాలు చేయిస్తుంటాయి. కొవిడ్ తరువాత ప్రజల వృత్తులు దెబ్బతిన్నాయి. అనేకమంది అప్పుల ఊబిలో మునిగిపోయారు. కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్రమ రవాణా అంశాలు మన చుట్టూతనే ఏ మేరకు పొంచి ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో చాలా పరిమితసంఖ్యలో నిందితులకు శిక్షలుపడ్డాయి.దాదాపు 74 శాతం కేసులు కొట్టివేశారు. 2018 నుండి 20 వరకు నమోదైన 656 కేసుల్లో 250మంది మాత్రమే రెస్క్యూ అయ్యారు. మిగతా వారి పరిస్థితి అగమ్యగోచరం. రెస్క్యూ అయిన వారిని మొదటగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వద్ద ప్రవేశపెడుతుంది. వారికి తక్షణం ఇరవైవేల రూపాయల వరకూ ఆర్థిక సహాయం చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, వారికిగల హక్కుల గురించి చెప్పడం చేయాలి. ఒకసారి రెస్క్యూ అయిన వారికి సుమారుగా ఎనభైవేల రూపాయల వరకూ వచ్చే అవకాశం ఉంది. అయితే ఆచరణలో బాధితులకు కోర్టుల చుట్టూ తిరిగినా ఎన్నిసార్లు ప్రయత్నించినా పరిహారం అందటంలేదు. ఉగ్రవాదం, మత ఉన్మాదం, విపత్తులు, రోడ్డు ప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మన దేశంలోనేకాదు, ప్రపంచంలోని అనేక చోట్ల ఎన్నో ఏళ్లుగా వేళ్లానుకుంది. పసిబిడ్డల నుంచి బాలలు, యువతులు, మహిళల వరకూ అక్రమరవాణాకు బలవుతున్నారు. ఈ అక్రమ అపహరణ వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. వీటికి రాజకీయ,సామాజిక, ఆర్థికరంగాలకు చెందిన పలువురు అండదండలు అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇది కేవలం ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించి 2016 గణాంకాల ప్రకారం దాదాపు లక్షా 11వేల 569 మంది పిల్లలు అపహరణకుగురయ్యారు. ఇందులో 55వేల మందిని మాత్రమే కాపాడారు. అనగా ఒక్క ఏడాదిలో 56వేల మందికిపైగా ఆచూకీ లేదు. వీరందరి జాడతెలియని తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రుల కన్నీటిగాథలు యేటా ప్రతిధ్వనిస్తున్నా, మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. మనదేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బాలుడు లేదా బాలిక అపహరణకు గురవుతున్నారు. యువకుల్ని బానిసలుగా, బలవంతపు కూలీలుగా, బాలికలు యువతులను వ్యభిచార కూపంలోకి నెట్టుతున్నారు. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకి దించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు. కొన్నిసార్లు దగ్గర బంధువులు, తల్లిదండ్రులే అక్రమరవాణా ముద్దాయిలుగా ఉంటున్నారు. విగ్రహాలకు లక్షల కోట్లు వృథాగా తగలేస్తున్న ప్రభుత్వాలు ఈ అమానుష అక్రమ రవాణాను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణం. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడికపైన మనదేశం సంతకం చేసింది. ఎప్పుడో బ్రిటిష్ పాలకులు చేసిన 1860 భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 370, 1976 నాటి వెట్టిచాకిరి వ్యవస్థ, 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక)చట్టం వీటినే మనుషుల అక్రమ తరలింపు కేసుల్లోని నిందితులపై ఉపయోగిస్తున్నారు. 2013లో మాత్రమేపిల్లల అక్రమ తరలింపును ఐపిసీ సెక్షన్370లో నేరంగా పరిగణించాలని నిర్ణయించారు. ఈ చట్టాలు ఆచరణలో అక్కరకు రానందునే దేశ సర్వోన్నత న్యాయస్థానం 2004లో సమగ్రమైన కఠినచట్టం తీసుకురావాలని ఆదేశించింది. గత అయిదేళ్లుగా వివిధ సంస్థలు, సంఘాలతో చర్చించి మానవ అక్రమ రవాణా నిరోధక బిల్లుపై చర్చలు చేస్తున్నారు. గత సంవత్సరం పార్లమెంటు ఎగువ సభ ఆమోదించినా పెద్దలసభ బిల్లులో లోపాలు చూపి తిరస్కరించింది. ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఆమోదించవచ్చు. ఈ కొత్తబిల్లులో శిక్షలు కఠినతరం చేయడం, మహిళలు, పిల్లలతోపాటు ట్రాన్స్‌జండర్స్‌ను, పురుషులను కూడా పరిగణనలోకి తీసుకోవడం ముదావహం. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఈ అంశంపై పోలీసుల్లో చైతన్యం కలిగించడం. ఎవరైనా స్టేషన్‌కు వెళ్లి మా అమ్మాయి తప్పిపోయిందని ఫిర్యాదుఇస్తే అక్రమ రవాణా దిశగానూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలి. ఈ కేసులలో రిపోర్టింగ్ చాలా తక్కువగా ఉంటుంది. ప్రేమ, పెళ్లి, ఉద్యోగం పేరుతో జరిగే అక్రమరవాణాపై దృష్టిసారించాలి.దాదాపు ప్రతి జిల్లాలోనూ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. వీటికి నిధులు కేటాయించాలి. స్థానిక పోలీస్ స్టేషన్‌లతో పూర్తిగా అనుసంధానం చేయాలి. సోషల్ మీడియా ద్వారా సైబర్‌క్రైమ్స్ పెరుగుతున్నందున ఆ దిశగా కూడా అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలి. టెక్నాలజీని అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ట్రాఫికర్స్ సోషల్ మీడియాని అక్రమరవాణాకు వేదికగా చేసుకుంటున్నారు. అందరూ మేలుకొని కలిసి పనిచేయకుంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ●



ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్కరోజులో కరోనా కేసులు 16,464, మృతులు 39

## దేశంలో మొత్తం బాధితులు 4,40,36,275

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,464కేసులు నమోదయ్యాయి. 39మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,36,275కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,65,890మంది కోలుకోగా 1,43,989మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,396కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుత దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.48 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 80,47,455కి చేరగా,78,86,348మంది వరకు కోలుకున్నారు.1,48,104మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 67,21,090కి చేరింది.అందులో 66,35,783 మంది కోలుకున్నారు.70,474మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,07,363కి చేరింది.అందులో 39,56,112 మంది కోలుకున్నారు.40,146మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,44,246కి చేరింది.అందులో 34,93,543మంది కోలుకున్నారు. 38,032 మంది మరణించారు.

## నాలుగురోజుల పాటు ఇడి కస్టడీకి సంజయ్‌రౌత్




**ముంబయి,ఆగస్టు 1:** శివసేన నేత నాలుగు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడు అయిన సంజయ్‌రౌత్‌ను నాలుగురోజులు ఇడి కస్టడీకి ఆదేశించారు. ఆయన పై పాత్రాచాల్ గోరేగావ్ భూకుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలున్నాయి. దర్యాప్తు ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమకు ఎనిమిదిరోజులు కస్టడీకి ఇవ్వాలని కోరితే కోర్టు అందుకు సమ్మతించలేదు. మనీలాండరింగ్‌కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో సంజయ్‌రౌత్‌ను హాజరుపరిచారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన్ను కోర్టులో హాజరుపరిచారు. 12.30 గంటలకు ఆసుపత్రిలో రొటీన్‌గా వైద్యపరీక్షలు చేయించారు. పిఎంఎల్ఎ కింద ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ఇడి అధికారులు సోమవారం 12 గంటలకు ప్రకటించారు. ఆయన దర్యాప్తుకు సహకరించడంలేదని అధికారులు ప్రకటించారు. ముంబయిలోని భండూప్ ప్రాంతంలో ఆదివారంనుంచి జరిగిన దాడులుసోదాలు అనంతరం సంజయ్‌రౌత్‌ను ఇడి అధికారులు ప్రశ్నలు సంధించారు. ఏజెన్సీ ముంబయి కార్యాలయంలోనే రౌత్‌ను విచారించారు. అంతేకాకుండా ఇడి బృందం మొత్తం 11.5లక్షలనగదును కూడా సోదాల్లో స్వాధీనం చేసుకుంది. తర్వాత 60ఏళ్ల రౌత్‌ను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దక్షిణ ముంబయిలోని బల్లార్డ్ ఎస్టేట్‌లో ఉన్న ఇడి జోనల్ కార్యాలయంలోనే మొత్తం రాత్రి అంతా రౌత్ గడిపారు. ముంబయిలో శివసేన నాయకులు కార్యకర్తలు వేలల్లో వీధుల్లోకి వచ్చి రౌత్ అరెస్టును నిరసించారు. ఇడి అంతకుముందు అనేక పర్యాయాలు సమన్లు జారీచేస్తే సేన నేత వాటిని పట్టించుకోలేదని ఇడి చెపుతోంది. అందువల్లనే ఆయన్ను అరెస్టు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. నెలరోజుల క్రితం సంజయ్‌రౌత్ స్వయంగా దమ్ముంటే తనను అరెస్టు చేయాలని కూడా కోరారు.

## ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్‌కి కరెంట్ షాక్.. 10 మంది మృతి



**కోల్‌కతా, ఆగస్టు 1:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కూచ్ బేహార్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి కూచ్‌బెహార్‌కు జల్పేష్‌కు ప్రయాణిస్తున్న పికప్ ట్రక్కు విద్యుదాఘాతం సంభవించింది. దీంతో 10 మంది కన్వారియాలు మరణించారు. మరో 19 మంది గాయపడ్డారు. గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. అక్కడ 16 మందిని చికిత్స కోసం జల్పైగురి ఆసుపత్రికి రెఫర్ చేశారు.గాయపడిన వారిని చంగ్రబంద బిపిహెచ్‌సికి తీసుకొచ్చారు. హాజరైన వైద్యాధికారి మెరుగైన చికిత్స కోసం 16 మందిని జల్పైగురి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. వారికి స్వల్ప గాయాలయ్యాయని, క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని పోలీసులు తెలిపారు. ఆసుపత్రికి తీసుకొచ్చినవారిలో 10 మంది చనిపోయినట్లు వైద్య అధికారి నిర్ధారించారని పోలీసులు తెలిపారు. వాహనంలోని డిజె సిస్టమ్‌కు చెందిన జనరేటర్ వైరింగ్ కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అర్థరాత్రి సమయంలో మెఖ్లిగంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధర్ల వంతెన వద్ద ఒక సంఘటన జరిగింది. జల్పేష్‌కు వెళుతున్న కన్వారియాలను తీసుకెళ్తున్న పికప్ వ్యాన్ విద్యుదాఘాతానికి గురైంది. ప్రాథమిక విచారణ, వాహనం వెనుక భాగంలో అమర్చిన డిజె సిస్టమ్ జనరేటర్ వైరింగ్ కారణంగా ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది అని మాతభంగా అదనపు పోలీసు సూపరింటెండెంట్ అమిత్ వర్మ వెల్లడించారు.

## 'జ్ఞానవాపి కేసులో న్యాయవాది గుండెపోటుతో మృతి




**లక్నో,ఆగస్టు 1:** జ్ఞానవాపి కేసులో అంజుమన్ ఇంతెజామియా మసీదు తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది అభయ్‌నాథ్ యాదవ్ గుండెపోటుతో మరణించారు. ఆదివారంరాత్రి పొద్దుపోయాక ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వారణాసిలోని మఖ్బూల్ ఆలమ్‌రోడ్డులో ఉన్న ఆసుపత్రిలోనే ఆయన చనిపోయారు. వారణాసి జిల్లా కోర్టులో ప్రస్తుతం జ్ఞానవాపి మసీదుపై సివిల్‌కేసులు విచారణజరుగుతున్న సంగతి తెలిసిందే. బనారస్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది నిత్యానంద్‌రాయ్ మాట్లాడుతూ యాదవ్‌కు ఒక్కసారిగా రాత్రి పదిన్నర గంటలకు గుండెపోటు తీవ్రస్థాయిలో సంభవించింది, వెంటనే త్రిమూర్తి ఆసుపత్రికి తరలించారని, అయితే అక్కడికి వచ్చేసరికి యాదవ్ చనిపోయారని వైద్యులు ధృవీకరించినట్లు తెలిపారు. అయితే కుటుంబసభ్యులు యాదవ్‌ను మరో ఆసుపత్రికి కూడా తరలించారు. అక్కడ కూడా వైద్యులు ఆయన చనిపోయారని ధృవీకరించారు. గ్యానవాపి మసీదు మేనేజ్‌మెంట్ కమిటీ అంజుమన్ ఇంతజామియా మసీదుకమిటీ మొత్తం జ్ఞానవాపి మసీదువ్యవహారాలను చూస్తోంది. హిందూ మహిళలు మసీదులో లభించిన శ్రీంగార్‌గౌరిస్థల్ వద్ద నిత్యం పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను మసీదుకమిటీ న్యాయస్థానంలో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో మసీదుకమిటీ తరపున అభయ్‌నాథ్ యాదవ్ వాదిస్తున్నారు.

## 1.6 కోట్ల 'బాల ఆధార్'లు జారీ

**లక్నో జూలై 1:** పాఠశాలల్లోకి చేరని బాలలకు కూడా ఆధార్ కార్డులు జారీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం ఫలితాలనుఇస్తోంది. ఇప్పటి వరకు 1.6 కోట్ల మంది బాలలకు ఆధార్ కార్డులు జారీఅయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని పరిశీలించి చూడగా, మంచి ఫలితాలు లభించినట్లు చెప్పాయి. బాలలకు ఆధార్ కార్డుల జారీ కోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) రిజిస్ట్రార్ జనరల్‌తో ఒప్పందం చేసుకుంది. దీని కింద పుట్టిన తేదీ సర్టిఫికెట్ జారీచేసే సమయంలోనే ఆధార్ నంబర్ కూడా మంజూరు చేస్తారు. పుట్టిన వెంటనే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. పలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి అందేలా చూడొచ్చు అని ఓ అధికారి తెలిపారు.అన్నిరకాల రిజిస్ట్రేషన్లకుఆధార్ ప్రామాణికంగా ఉంటుందని తెలిపింది.

# మాంద్యంవైపు వెళుతున్న అమెరికా!



**వాషింగ్టన్, ఆగస్టు1:** అమెరికాలో ఆర్థిక మాంద్యం ఉందా? అనే ప్రశ్నకు సమాధానం కోసం అక్కడి ఆర్థికవేత్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. కొందరు మాంద్యంలోనే ఉందంటే మరికొందరు త్వరలో మాంద్యంలోకి జారుకుంటుందని చెబుతున్నారు. పాలకులు మాత్రం ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉందని చెప్పేందుకు బలమైన జాబ్ మార్కెట్‌ను ఆధారంగా చూపిస్తున్నారు. సాధారణంగా రెండు వరుసల త్రైమాసికాలు ఆర్థిక వ్యవస్థ కుంగితే దానిని మాంద్యంగా పిలుస్తారు. అమెరికాలో గత 10 ఆర్థిక మాంద్యాల్లో 10 సార్లు వరుసగా ఆర్థిక వ్యవస్థ రెండు త్రైమాసికాలు కుంగింది. అప్పుడే మాంద్యంగా ప్రకటించారు. వాటిల్లో చివరి ఏడు మాంద్యాల్లో భారీగా ఉద్యోగాలు కోల్పోయారు. కానీ ఈ సారి ఆ పరిస్థితి లేకపోవడం విశేషం. ముఖ్యంగా అమెరికాలో మాంద్యం వస్తే మనకు ఏమవుతుందిలే అనుకోవడానికి లేదు. భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అమెరికా. అక్కడి ఆర్థిక వ్యవస్థ మందగిస్తే మన ఎగుమతిదారులకు ఆర్డర్లు లభించవు. ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీల లాభాల్లో కూడా గతంలో వలె భారీ ఆదాయం కనిపించే అవకాశం ఉండదు. వాస్తవానికి అమెరికాలో ఆర్థిక మాంద్యాన్ని నిర్వచించేందుకు ఖచ్చితమైన నిబంధనలు లేవు. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్ కింద పనిచేసే బిజినెస్ సైకిల్ డేటింగ్ కమిటీ అనే సంస్థ దీనిని ప్రకటిస్తుంది. ప్రస్తుతానికి ఆ సంస్థ మాంద్యం అనే పదం వాడలేదు. కానీ చాలా సూచీలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఇబ్బందికర పరిస్థితిని మాత్రం తెలియజేస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థల హెచ్చుతగ్గుల్లో కంపెనీల కార్యకలాపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కంపెనీల ఇన్వెంటరీల పెరుగుదల తగ్గడంతో ఆర్థికంగా తీవ్రమైన ప్రతికూల సంకేతాలు గత త్రైమాసికంలో కనిపించాయి. గతేడాది కొవిడ్ కారణంగా సప్లైచైన్లలో ఇబ్బందులను, కొవిడ్ తర్వాత డిమాండ్ పెరుగుతుందని భావించి అధిక స్టాక్‌లను కంపెనీలు నిలువ చేశాయి. ఇప్పుడవే వోవర్ స్టాక్ అయి ఉండవచ్చని భావిస్తున్నారు. వాస్తవానికి అమెరికా జిడిపి 0.9 శాతానికి తగ్గింది. అదే సమయంలో ఇన్వెంటరీల్లో మందగమనం కారణంగా ఉత్పాదకతలో 2 పాయింట్లు తగ్గాయి. అంటే కంపెనీలు ఇన్వెంటరీలను తగ్గించుకోకపోతే ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాధించే అవకాశం ఉంది. కన్స్యూమర్ డిమాండ్ బలహీనంగా ఉండటం కూడా మాంద్యానికి చిహ్నమే. అమెరికా ఉద్యోగ మార్కెట్ ఆర్థిక వ్యస్థకు బలమైన అండగా నిలిచింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యాన్ని తప్పించుకోగలదని వాదించేవారందరికి ఇదే ప్రధాన ఆధారంగా మారింది. కరోనా కారణంగా కోల్పోయిన ఉద్యోగాల్లో జూన్ నాటికి 98 శాతం మళ్లీ భర్తీలు జరిగినట్లు నివేదికలు వచ్చాయి. 2022లో అమెరికాలో నిరుద్యోగ రేటు అతి స్వల్పంగా ఉంది. జనవరి నుంచి ఆర్థిక వ్యవస్థలోకి 22 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చి చేరాయి. మే నెలలో ప్రతి సరికొత్త అభ్యర్థికి రెండు ఆఫర్లు సిద్ధంగా ఉన్నాయి. ఆ నెలలే ఆఫ్‌లు కూడా అత్యంత తక్కువగా నమోదయ్యాయి. అమెరికా ఆర్థికవ్యవస్థ ఆ నెలకు 4,00,000 ఉద్యోగాలను సృష్టించింది. ఈ పరిస్థితి సాధారణంగా ఆర్థిక మాంద్యంలో కనిపించదు.

## అమెరికా చట్టసభల స్పీకర్ పెలోసీ ఆసియా పర్యటన షురూ!



**కౌలాలంపూర్,ఆగస్టు 1:** అమెరికా ప్రతినిధుల చట్టసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తన ఆసియా పర్యటనను ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. ఓవైపుచైనా విమర్శలు, దేశ అధ్యక్షుడు బైడెన్ తగ్గాలని చెపుతున్నా పెలోసీ మాత్రం తన ఆసియా పర్యటనను యధాతథంగా కొనసాగించారు. సింగపూర్‌లో తన మొదటిరోజు పర్యటన నిర్వహించారు. పెలోసి సింగపూర్‌ప్రధాని లీ హీసెన్‌లూంగ్, అధ్యక్షుడు హలిమాయాకబ్ ఇతర కేబినెట్ మంత్రులు, విదేశాంగ మంత్రిని కలిసి చర్చలుజరిపారు. అమెరికాతో సత్సంబంధాలు నిర్వహించుకు నేందుకు సింగపూర్ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా లీ వెల్లడించారు. ఇండో పసిఫిక్ ఆర్థిక చట్రం పటిష్టవంతం అయ్యేందుకు అమెరికాతో పాటు సింగపూర్ కూడా కృషిచేస్తుందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధం, ఉద్రిక్తతలు, తైవాన్ ఉద్రిక్తతలు, చైనా మెయిన్‌ల్యాండ్ పరిస్థితులు, వాతావరణ మార్పులు వంటి వాటిపై చర్చలుజరిపారు. అమెరికా ఎప్పటికీ చైనాతో మంచి సంబంధాలే కోరుతోందని, ప్రాంతీయ సుస్థిరత, రక్షణభద్రత, శాంతి ఒప్పందాలకు కట్టుబడి ఉంటుందని అన్నారు. అలాగే పెలోసీ తైవాన్ పర్యటన కూడా ఉంటుందని విదేశాంగశాఖ స్పష్టంచేసింది. పెలోసీ మొదటిసారిగా సింగపూర్, మలేసియా, దక్షిణకొరియా, జపాన్ దేశాలను పర్యటించి వాణిజ్యం, కొవిడ్ మహమ్మారి, వాతావరణ మార్పులు, భద్రత, ప్రజాస్వామ్య సుపరిపాలన వంటి అంశాలపై ఆదేశాధినేతలతో చర్చలుజరుపుతారు. అయితే ఇప్పటికీ ఆమె తైవాన్ పర్యటిస్తారన్న ధృవీకరణ లేదు. చైనా తన సొంత భూభాగమని తమ ఆమోదం లేకుండా ఎలా వస్తారని అభ్యంతరాలు చెపుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఇప్పటికీ తైవాన్‌పరంగా ఖరారుకాలేదు. ఆమె కనుక పర్యటిస్తే తీవ్రస్థాయి పరిణామాలుంటాయని చైనా విదేశాంగప్రతినిధి ఝావో లిజియన్ హెచ్చరించారు. సింగపూర్ అమెరికన్ ఛాంబర్‌తో కలిసి విందులోపాల్గొన్నారు. అలాగే తర్వాత మలేసియా పర్యటనకువెళతారు. మలేసియా దిగువసభ స్పీకర్ అజర్ అజిజాన్ హరున్‌ను కలిసి చర్చలు జరుపుతారు. గురువారం పెలోసీ దక్షిణ కొరియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ కిమ్‌జిన్ ప్యోను సియోల్‌లో కలుసుకుంటారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో రక్షణ,భద్రత అంశాలపై చర్చలు జరుపుతారు. వాతావరణ సంక్షోభం, ఆర్థిక పరస్పర సహకారం వంటి వాటిపై చర్చలు జరుగుతాయని కొరియా అధ్యక్షకార్యాలయం ప్రకటించింది. అక్కడినుంచి జపాన్‌కు వెళ్లే పర్యటన కూడా ఇప్పటికీ ఖరారుకాలేదు. అయితే జపాన్, తైవాన్‌లను కూడా పెలోసీ పర్యటిస్తారని చెపుతున్నారు.

# ప్రపంచంలో ఆగని మహమ్మారి వైరస్ ఉధృతి

**• 58.25కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు • 64.20 లక్షలకు చేరుకున్న మరణాలు**

**జెనీవా,ఆగస్టు 1:**ప్రపంచదేశాల్లో కరోనా కల్లోలం ఇంకా తగ్గడం లేదు. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.69లక్షలకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతిపదిలక్షల జనాభాలో 74,725 మందికి కరోనాసోకితే వారిలో 823.7 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి 58.25 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 64.20 లక్షల మంది చనిపోయారు. మరో 42,200 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.28 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.32కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.56 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 18.77లక్షల మంది చనిపోయారు. మరో 8079 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.57 కోట్లకు పైగా నమోదుకాగా మరో 79.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.04 కోట్లమందికి కరోనాసోకి 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9915 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.33 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 56.62 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.02 కోట్ల మందికి కరోనాసోకివారిలో 14.48 లక్షలమంది చనిపోయారు. మరో 12,468 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.17 కోట్లకు పైగా నమోదుకాగా మరో 69.37 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.22 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.16 లక్షలమంది చని పోయారు. మరో 10,542 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.01లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 2,56,886 మంది చనిపోయారు. రికవరీలు 1.17కోట్ల కుపైగా నమోదయ్యాయి. మరో 5,63,945 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.14 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 16,846 మంది చనిపోయారు. రికవరీలు 1.08కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 5.10 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# కేబినెట్ రద్దుకాదు..పునఃప్రక్షాళన మాత్రమే

## రాష్ట్రంలో మరో ఏడు కొత్తజిల్లాలు: ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కత్తా,ఆగస్టు 1:** రాష్ట్ర కేబినెట్ మొత్తం రద్దుచేసి పునర్ వ్యవస్థీకరిస్తామన్న వార్తల్లో నిజం లేదని అయితే కేబినెట్ ప్రక్షాళన మాత్రం ఉంటుందని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ వెల్లడించారు. నలుగురైదుగురు కొత్త ముఖాలు కేబినెట్‌లోకి తీసుకుంటామని ఆమె చెప్పారు. అలాగే బెంగాల్‌లో మరో ఏడు కొత్త జిల్లాలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాష్ట్ర మంత్రివర్గం కొత్త జిల్లాలకు ఆమోదం తెలిపిందని బెనర్జీ వెల్లడించారు. బెర్హాంపూర్; కండి, సుందర్‌బాన్స్, బాషిర్‌హత్; ఇచామతి, రనగ్‌హాట్, బిష్ణుపూర్ జిల్లాలు ఏర్పాటవుతాయని, దీనితో పశ్చిమబెంగాల్‌లో మొత్తం 30 జిల్లాలకు సంఖ్యపెరుగుతుందని ఆమె అన్నారు. పరిపాలనా సౌలభ్యంకోసమే కొత్తజిల్లాలు ఏర్పాటు చేస్తున్నామని సీనియర్‌ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. కొన్ని శాఖలకు ఎలాంటి మంత్రి కూడా ప్రాతినిధ్యం లేకుండానే నడుస్తున్నాయని వీటన్నింటికీ కలిపి ఒక మంత్రిని ఏర్పాటుచేస్తామని, అని బాధ్యతలను ఒక్కరిపైనే నెట్టివేయలేమన్నారు. అందువల్లనే కేబినెట్ ప్రక్షాళన చేస్తానని, అయితే కేబినెట్‌ను రద్దుచేసే ఆలోచనలేదన్నారు. కొత్త కేబినెట్ వస్తుందని, అనేక శాఖలకు మంత్రులు కూడా లేరని, తానొక్కరినే అన్ని శాఖలు చూసుకోవడం కష్టం అవుతుందని అందువల్లనే ఇపుడు కేబినెట్‌లోకి కొత్తగా నలుగురైదుగురు కొత్త సభ్యులను పరిచయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. బుధవారం కేబినెట్ పునర్‌వ్యవస్థీకరణ జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పంచాయత్, ప్రజారోగ్య ఇంజనీరింగ్; వినియోగరంగ వ్యవహారాలు, స్వయంసహాయక గ్రూపులు వంటివాటిని ఇపుడు బెనర్జీ చూస్తున్నారు.పార్థఛటర్జీని మంత్రి పదవినుంచి తొలగించిన తర్వాత ఆయన పరిశ్రమలు,పార్లమెంటరీ వ్యవహారాలశాఖను కూడా టిఎంసి బాస్ చూస్తున్నారు. ఇపుడు ఈశాఖలన్నింటికీ కలిపి కొత్తముఖాలనుతీసుకోవాలని సిఎం ఆలోచనలో ఉన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణపై దాఖలైన పిటీషన్లు కొట్టివేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు1:** కాళేశ్వరం ప్రాజెక్టు అప్రోచ్ కాలువలు,డిస్ట్రిబ్యూటరీ ఛానెళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిని భూసేకరణ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లను హైకోర్టు కొట్టివేసింది. భూసేకరణను సవాల్ చేస్తూ నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన పలువురు భూ నిర్వాసిత రైతులు దాఖలు చేసిన పిటీషన్లపై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్.నందా ధర్మాసనం విచారణ జరిపింది. కాలువలకు భూసేకరణ కోసం 2017లో జారీ చేసన నోటిఫికేషన్ గడువు ముగిసినప్పటికీ... ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని పిటీషనర్లు వాదించారు. పరిహారం చెల్లించకుండా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటోందన్నారు. పిటీషనర్లు మినహా గ్రామంలోని రైతులందరూ పరిహారం తీసుకున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. పిటీషనర్లు కూడా ప్రభుత్వం ప్రతిపాదించిన పరిహారం ప్యాకేజీని గతంలో అంగీకరించారని... ఇప్పుడు మళ్లీ పెంచాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం పిటీషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. ప్రభుత్వం ప్యాకేజీని అంగీకరించి... ఆ తర్వాత పిటీషన్లు వేయడం సరికాదని అభిప్రాయపడింది.

## జాతీయ జెండాలను కూడా చైనా నుంచి దిగుమతి చేసుకోవడమేనా?

### పేరుకే మేకిన్ ఇండియా.. కేంద్రంపై మంత్రి కెటిఆర్ ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు1:** మేకిన్ ఇండియా అంటూ గొప్పలు చెప్పుకుంటున్నప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం... జాతీయ జెండాలను సైతం చైనా నుంచి దిగుమతి చేసుకుంటుందని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. 'దేశంలోని ఖాదీ పరిశ్రమ జాతీయ జెండాలను తయారు చేయగలిగే పరిస్థితుల్లో లేదని' కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను కోట్ చేస్తూ రాసిన ఓ పత్రిక క్లిప్పింగ్‌ను తన ట్వీట్‌లో జత చేశారు.' స్లోగన్ మాత్రం మేక్ ఇన్ ఇండియా.... రియాలిటీ జాతీయ జెండాలను కూడా చైనా నుంచి దిగుమతి చేసుకోవడం.75వ స్వాతంత్ర్య దినోత్సవం ఉందని ఏండ్ల ముందే తెలిసినా,కనీసం జాతీయ జెండాలను కూడా సరిపడా సిద్ధం చేయలేకపోయారు ఎన్‌పిఏ ప్రభుత్వం.దాని విజనరీ విశ్వగురువు గారు, వాహ్... అది ఆత్మనిర్భర భారత్' అంటూ కెటిఆర్ సెటైర్లు చేశారు.



సోమవారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం దృశ్యం

## ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

### నలుగురి మృతి, 9 మందికి తీవ్ర గాయాలు

**భోపాల్, ఆగస్టు 1:** మధ్యప్రదేశ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు చనిపోగా, తొమ్మిది మందికి గాయాలైనట్లు అధికారి ఒకరు చెప్పారు. ఆసుపత్రిలో మంటలు భారీ ఎత్తున ఎగిసిపడుతున్నాయని, లోపల ఉన్న వారిని రెస్క్యూ టీమ్ రక్షించే పనిలో ఉందన్నారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమైన ఉంటుందని జబల్‌పూర్ సిఎస్‌పి అఖిలేష్ గౌర్ అన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న రోగులను బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూటీం ఆపరేషన్ చేపట్టిందని బబల్‌పూర్ కలెక్టర్ డాక్టర్ ఇలయరాజా టి పేర్కొన్నారు. ఆసుపత్రిలో పెద్ద ఎత్తున ఎగసిన మంటలకు నలుగురు చనిపోయారని, తొమ్మిది మంది గాయపడ్డారని కలెక్టర్ స్పష్టం చేశారు. జబల్‌పూర్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదంలో చనిపోయినవారికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. జబల్‌పూర్ గోహల్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న దామోహ్‌నకా సమీపంలోని న్యూలైఫ్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగిందని సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ సిద్ధార్థ్ బహుగుణ వివరించారు.

## ఇల్లే లేనప్పుడు..ఇంటికి ఎలా వెళ్తా: రణిల్

**కొలంబో, ఆగస్టు 1:** శ్రీలంక నూతన అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే నిరసనకారులకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. రణిల్ అధ్యక్ష పదవి చేపట్టడాన్ని వ్యతిరేకిస్తోన్న కొందరు, ఆయన పదవికి రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తున్నారు. తనకు ఇల్లే లేనప్పుడు, ఇంటికి వెళ్లమని డిమాండ్ చేయడంలో అర్థం లేదని ఆయన వారికి బదులిచ్చారు. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తన ఇంటిని దహనం చేసిన విషయాన్ని ఆందోళనకారులకు గుర్తుచేశారు.' నేను ఇంటికి వెళ్లిపోవాలంటూ చేసే నిరసనలు ఆపివేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఎందుకంటే నేను వెళ్లడానికి నాకంటూ ఇల్లులేదు. ఇల్లు లేని వ్యక్తిని ఇంటికి వెళ్లమనడంలో అర్థం లేదు. నా ఇంటిని పునర్నిర్మించిన తర్వాత ఆ డిమాండ్ చేయవచ్చు. నిరసనకారులు ఈ దేశాన్ని లేక నా ఇంటజని తప్పక పునర్నిర్మించాలి' అంటూ తన నియామకంపై వస్తోన్న నిరసనలను తిప్పికొట్టారు.



## మోడీ జీ..పెన్సిల్, ఎరేజర్ ధరలు పెరిగిపోయాయి.. ప్రధానికి చిన్నారి లేఖ

**లక్నో, ఆగస్టు 1:** మోడీ జీ... నా పేరు కృతి దూబే, యుపిలోని కన్నౌజ్ ఛిబ్రమౌ పట్టణంలో అమ్మానాన్నలతో కలిసి ఉంటున్నాను. నేను ఒకటో తరగతి చదువుతున్నాను. మీరు ధరలు పెంచేస్తున్నారు. నేను ఉపయోగించే పెన్సిల్, ఎరేజర్ కాస్ట్‌లీ అయ్యాయి. వీటిని పోగొట్టుకుంటే అమ్మ తిడుతోంది. కొన్ని సార్లు నన్ను కొట్టింది. ఇదీ ధరల పెరుగుదలపై ఓ చిన్నారి ప్రధాని మోడీకి రాసిన లేఖలోని సారాంశం. ప్రస్తుతం అన్ని రకాల వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఉప్పు, పప్పులు, నూనె, పాలు, పెరుగు ఇలా ఏ వస్తువైనా భగ్గున మండుతోంది. అంతే కాకుండా జిఎస్‌టిపైన ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే పాలు, పెరుగు, పాల ఉత్పత్తుల్ని జిఎస్‌టిలోకి తీసుకురావడం తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో పెన్సిల్ పోగొట్టుకున్నందుకు చిన్నారిని తన తల్లి కొట్టిందని ఒకటో తరగతి విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో పెన్సిల్ పోగొట్టుకున్నా అమ్మ ఏమీ అనలేదని, కానీ ఇప్పుడు మాత్రం తిట్టడంతో పాటు కొట్టిందని వాపోయింది. దీనికి కారణం ఏంటని ఆలోచిస్తే ధరలు పెరగడమే కారణమని తెలుసుకుంది. వెంటనే హిందీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నేరుగా లేఖ రాసింది.

## నలుగురు లోక్‌సభ ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేత




**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** విపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో పలువురు లోక్‌సభ, రాజ్య సభ సభ్యులను సస్పెండ్‌చేశారు. తాజాగా నలుగురు లోక్‌సభ ఎంపీలపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేశారు స్పీకర్ ఓం బిర్లా. మరోవైపు విపక్షాల ఆందోళనలు కొన సాగుతున్నాయి. దీంతో సోమవారం సభ రెండు సార్లు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన తర్వాత ధరల పెరుగుదలపై చర్చ చేపట్టారు. సభలో విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సోమవారం ఉదయం అన్ని పార్టీల ఎంపీలతో సమావేశమయ్యారు స్పీకర్ ఓం బిర్లా. సభలో చర్చలు జరగాల్సిన సమయంలో ఆటంకాలు కలిగించడం దేశానికి నష్టం కలుగుతోందన్నారు. ఈ క్రమంలోనే నలుగురు సభ్యులపై సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ ఎంపీ మానికమ్ ఠాగూర్, జోతిమని, రమ్యా హరిదాస్, టిఎన్ ప్రతాపన్‌లు ఉన్నారు. ధరల పెరుగుదలపై ప్లకార్డులు పట్టుకుని నిరసనలు చేసిన క్రమంలో ఈ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం.: C/E.29/Elec/M/SC/30/TF/OT/2022-23, తేది: 29.07.2022
PUB/0664

భారత రాష్ట్రపతి తరఫున ఈ క్రింది సంతకందారు క్రింద పేర్కొన్న పనికి 22-08-2022న మ.15.00గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.
క్ర.సం.1 ఇ-టెండరు నం.: ఇ-టెండర్ నం. C/E.29/Elec/M/SC/30/TF/OT/2022-23, ఇ-టెండర్ నం. E-M-SC-30-TO-2022-23 పనిపేరు: సికిందరాబాద్ డివిజన్-విద్యుత్ నిర్వహణ విభాగం-చిట్టాపూర్-రోడ్ నం.6 పై TXR పరీక్షాసౌకర్యాల ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ.): 45,31,134.60. బయానా (రూ): 90,600.00. టెండర్ ఫారం ధర రూ: 0.00, పూర్తి చేయు కాలం : 6 నెలలు.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M), సికిందరాబాద్.
A0895

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

IN THE HIGH COURT OF DELHI AT NEW DELHI
(Ordinary Original Civil Jurisdiction)
ARB. P. No. 1119/2021
M/s. Aviral Crop Science Private Limited & Anr. ...Petitioners
Versus
Quality Kidz Zone Private Limited & Anr. ...Respondents
To
Respondents:
1. Quality Kidz Zone Private Limited, having its registered office at: PT. No. 102, 2nd Floor, Maharaja Abaode Lumnini Avenue, Gachibowli, Hyderabad-500032
Also at:
Quality Kidz Zone Private Limited, Plot No. 103, 2nd Floor, Above IOB, Street No. 8, Habsiguda, Hyderabad, Telangana-500007
E-mail: rraroc@gmail.com, qualitexqualityretails@gmail.com, info@qualitygroupindia.com
2. Mr. Tharun Nadipally S/o Mr. Bhaskar Rao Nadipally, R/o H. No. 1-5-50/2/1, Plot No. 103, Gandra Narayanamma Complex, Brindavan Nagar, Hyderabad-500007
Also at:
Mr. Tharun Nadipally S/o Mr. Bhaskar Rao Nadipally, H.No. 5-11-677/1, Prem Nagar Colony, Opp: KUC 1st Gate, Naimnagar, Hanamkonda Warangal, Telangana - 506001
Also at:
Mr. Tharun Nadipally S/o Mr. Bhaskar Rao Nadipally, 23-6-72/9, Hunter Road, Hanamkonda Warangal, Telangana - 506001
Also at:
Mr. Tharun Nadipally S/o Mr. Bhaskar Rao Nadipally, Villa No. 301, Legends Chines, Gandipet, Near Ocean Park, Telangana-500075
E-mail: saitharun@gmail.com, tharun@qualitygroupindia.com
WHEREAS the above named Petitioner has filed a petition under Section 11(5) of the Arbitration and Conciliation Act, 1996 for appointment of Arbitrator. Whereas, this Court issued notice to you, the above named Respondents.
AND
WHEREAS it has been shown to the satisfaction of the Court that it is not possible to serve you in the ordinary way, therefore, this notice is given by publication directing you to make appearance before Ld. Joint Registrar (Judicial) of this Hon'ble Court on 08.08.2022 at 11.00 A.M., to defend the above mentioned petition.
Take notice that in default of your appearance on the day mentioned above, the Petition will be heard and determined in your absence.
Given under my hand and the seal of the Court in terms of order dated 25th day of July, 2022.
Assistant Registrar(O)
for Registrar General

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.20/2022-23/ABD/DB/NIT/462, తేది: 30.07.2022, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ ఈ క్రింది పనులకు క్రింది వివరణ ప్రకారం టెండర్ కోరుతున్నారు. 1. 2022-23 సంవత్సరానికి హైదరాబాద్, ట్యాంక్‌బండ్, బిఆర్‌కెఆర్ భవనంలో వడ్రంగి పని సంబంధిత సాధారణ మరమత్తులకు వార్షిక నిర్వహణ. ECV: రూ.8,19,580/- డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 01.08.2022 మ.2.300 గం., డౌన్‌లోడ్ చివరి తేది: 08.08.2022 మ.2.00 గం., బిడ్ తెరచు తేది: 08.08.2022 మ.2.30 గం. నుండి, బిడ్స్ ఆహ్వానించు అదికారి పేరు మరియు చిరునామా: Er. T.A. రవీంద్ర మోహన్., B.E., ఇ-మెయిల్: ee_abd@yahoo.com, ఫోన్ నం.040-23232065/సెల్ నం.9440818113. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1211-DP/CL/Advt/1/2022-23, తేది: 01.08.2022

## పోలీసుల అదుపులో జనశక్తి అగ్రనేత కూర రాజన్న

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** సిపిఐఎంఎల్ జనశక్తి అగ్రనేత కూర రాజన్నను సిరిసిల్ల జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటి నుంచి ఉదయం బయటకు వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వేములవాడ మండలం మారుపాక వద్ద 2013 జరిగిన కేసులో అరెస్టు వారెంటు పెండింగ్‌లో ఉండడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. కోనరావుపేట మండలం సుద్దాల చెందిన ఏనుగు ప్రభాకర్ అలియాస్ వేణుగోపాల్‌చారి మారుపాక వద్ద హత్య చేసిన కేసులో ఇప్పటికే రాజన్న అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో కోర్టుకు రాజన్న హాజరు =కాకపోవడంతో వారంటు జారీ కావడంతో సిరిసిల్ల పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. రాజన్న అరెస్టును జిల్లా పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు.

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌పై దాడి కేసులో 16 మందికి బెయిలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రక్షణ బలగాల్లో ఉద్యోగాల భర్తీ కోసం కేంద్రం చేబట్టిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ జూన్ 17న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై నిరుద్యోగులతోపాటు ఇంకొందరు దాడిచేసి బీభత్సం చేసిన ఘటనలో అరెస్టయిన 64 మందిలో 16 మందికి హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిలు మంజూరుచేసింది. 'అగ్నిపథ్'ను రద్దుచేయాలని నిరుద్యోగులతోపాటు మిలటరీ భర్తీలకు శిక్షణ ఇచ్చే ప్రైవేటు సంస్థలకు చెందిన రెండు వేల మంది ఈ దాడికి పాల్పడడం సంచలనం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిని చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. కాగా వీరి తరపున పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు చేయగా విచారించిన హైకోర్టు 16 మందికి షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. కాగా మిగతా వారికి బెయిలు కోసం కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో విచారణ జరిగే వీలుంది.

# పర్యాటక కేంద్రాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

- టూరిజం శాఖ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8 నుంచి 22 వరకు అన్ని పర్యాటక కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర అబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ తెలిపారు. అలాగే, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా నాటక, నృత్య, సంగీత కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ మేరకు మంత్రి శ్రీనివాసగౌడ్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా శాఖ తరపున క్రీడలలో యువతను ప్రోత్సహించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడలను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా టూరిజం శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టూరిజం కేంద్రాలలో, చారిత్రక ప్రాధాన్యం, కట్టడాల వద్ద విద్యుత్ దీపాలను అలంకరించాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ ఎండి మనోహర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, క్రీడా పాఠశాల ఓఎస్డీ డా.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 75 యేళ్ల స్వాతంత్య్ర వేడుకల్లో జాతీయ జెండాకు ప్రాధాన్యత ఇస్తున్నారు.. రూపకర్తను మరిచారు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో 75 యేళ్ల స్వాతంత్య్ర వేడుకలలో జాతీయ జెండాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మరి జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్యకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. పింగళి వెంకయ్య విగ్రహాన్ని పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ జెండా మీద ఎంత ప్రేమ చూపిస్తుందో మన తెలుగువాడైన పింగళి వెంకయ్యకు కూడా అంత గౌరవం ఇవ్వాలన్నారు. పింగళి వెంకయ్య కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని, పార్లమెంటులో విగ్రహం ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేసి పంపాలన్నారు. ఆగస్టు 2న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామానికి వెళ్లి జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు.

# ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాలు తనిఖీ చేయండి

### కలెక్టర్లకు మంత్రి కెటిఆర్ దిశానిర్దేశం
### నేటి సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు గురుకులాలు, వసతి గృహాల నిర్వాహకులను మంత్రి కెటిఆర్ ఆదేశించారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శనం, ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచన మేరకు సోమవారం రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అన్ని ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలను జిల్లా అధికారులైనా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తహాశీ ల్దార్లు హాస్టళ్లకు నియమించిన హాస్టల్ ప్రత్యేక అధికారులు తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత మండలంలోని గురుకులాలు, తహాశీల్దార్ సంబంధిత మండంలోని కెజిబివిలు, మోడల్ స్కూళ్లను తనిఖీ చేశారు. మంగళవారం కూడా తనిఖీలు చేపట్టనున్నారు. హాస్టల్ వంట గది, స్టోర్ రూంలు, టాయిలెట్లను తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రతను పరిశీలించారు. వార్డెన్ ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన, రుచికరమైన భోజనం వడ్డీస్తున్నారా? లేదా అని పరిశీలించారు. వంట చేసే సమయంలో ఉపయోగిస్తున్న నీటిని పరిశీలించారు. మంగళవారం సాయంత్రం తనిఖీ నివేదికను జిల్లా కలెక్టర్‌లకు అందజేయనున్నారు.

**నేతన్న బీమాపై మంత్రి కెటిఆర్ సమీక్ష**

జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల కోసం చేపట్టనున్న నేతన్న బీమా కార్యక్రమాన్ని మంత్రి కెటిఆర్ సమీక్షించారు. టెక్స్‌టైల్స్ శాఖ కార్యదర్శి బుద్ద ప్రకాష్‌తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులుతో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. నేతన్నల బీమా కార్యక్రమం ప్రారంభోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ సమీక్షించారు. ఇప్పటికే బీమా కార్యక్రమాన్ని సంబంధించి క్షేత్రస్థాయిలో నేతన్నలకు సమాచారం తమ శాఖ తరుపున అందిస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న సుమారు 80వేల మంది నేతన్నలకు ఈ బీమా లబ్ధి చేకూర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను టెక్స్‌టైల్ శాఖ అధికారులు మంత్రి కెటిఆర్‌కు వివరించారు. నూతన బీమా కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను దిశానిర్దేశం చేశారు.

## హుస్నాబాద్ మైనారిటీ పాఠశాలలో 20 మందికి కోవిడ్

### 16 మంది విద్యార్థులు, నలుగురు సిబ్బందికి పాజిటివ్

### ఆందోళనలో విద్యార్థుల తల్లితండ్రులు

**హుస్నాబాద్/హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంలోని మైనారిటీ బాలికల పాఠశాలలో కరోనా కళకళం రేగింది. గడిచిన మూడు రోజులుగా పాఠశాలలోని ముగ్గురు బాలికలు తీవ్రజ్వరంతోపాటు గొంతు నొప్పిగా ఉందని విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి సోమవారం రోజున వారిని హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కరోనా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటీవ్ రావడంతో అప్రమత్తమైన ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో మాట్లాడి సోమవారం పాఠశాలలోనే కరోనా టెస్టు క్యాంపు నిర్వహించి విద్యార్థులు 172 మందితో పాటు 39 మంది సిబ్బందికి కూడా పరీక్షలు నిర్వహించడంతో అందులో 16 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బందికి సైతం పాజిటివ్ నిర్ధారణ అయింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లింత oడ్రులు భయాందోళనకు గురై పాఠశాలలో ఉన్న తమ పిల్లలను తమ ఇండ్లకు తీసుకెల్లేందుకు పాఠశాల ఎదుట బారులు తీరారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్‌తో మాట్లాడగా పాఠశాలలో పాజిటివ్ వచ్చిన విద్యార్థులలో 15 మందిని తమ తల్లితండ్రులు వచ్చి తీసుకెల్లారని, ఇంకా ఒక్కరు మాత్రమే పాఠశాలలో ఉన్నారని, పాఠశాల విద్యార్థులకు కరోనా పాజిటీవ్ వచ్చిందనే విషయం తెలియగానే పాజిటీవ్ వచ్చిన విద్యార్థులను క్వారంటైన్‌లో ఉంచి పాఠశాలలో హైపోక్లోరైడ్‌తో పిచికారి చేయించామని, మిగిలిన విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల కోసం ఆందోళన చెందవద్దని పాఠశాలలో ఉన్న తమ విద్యార్థుల బాగోగులు మేమే చూసుకుంటామన్నారు. పాఠశాలకు ఎలాంటి సెల వులు కూడా ప్రకటించలేదని సూచించారు.

## ప్రముఖ హాస్యనటుడు సారథి కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సీనియర్ హాస్యనటుడు కె.జె.సారథి (83) సోమవారం ఉదయం కన్నుమూశారు. కిడ్నీ, లంగ్స్ సమస్యలతో బాధపడుతున్న ఆయన.. నెల రోజులుగా హైదరాబాద్ సిటిన్యూరో సెంటర్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 2 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కడలి విజయసారథి. 1942 జూన్ 26న పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండలో ఆయన జన్మించారు. దాదాపు 350 చిత్రాలకుపైగా నటించడమే కాకుండా నిర్మాతగా మారి రెబల్‌స్టార్ కృష్ణంరాజుతో ధర్మాత్ముడు, అగ్గిరాజు, శ్రీరామచంద్రుడు, విధాత వంటి చిత్రాలను నిర్మించారు.



## బండి సంజయ్‌కి భయపడే చేనేత బీమా ప్రకటన

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు భయపడి చేనేత బీమా పథకాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ ప్రకటించారని బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పాదయాత్ర ప్రముఖ్ డా.మనోహర్‌రెడ్డి, సహ ప్రముఖ్ కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సుధాకర్‌శర్మలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 7న చేనేత కార్మికులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా భారీఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభం కానుండడంతో భయపడి టిఆర్ఎస్ ప్రభుత్వం దిగొచ్చి చేనేత బీమా పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టిన రాజకీయ లబ్ధి కోసమే అన్నారు. మళ్లీ మునుగోడు ఎన్నికలు వస్తున్నట్లు ప్రచారం కావడం, బండి సంజయ్ ఆందోళనలకు సమాయత్తం కావడంతో వీటిని దృష్టిలో ఉంచుకుని చేనేత బీమాను ప్రకటించారన్నారు. అనంతరం 3వ పాదయాత్ర సందర్భంగా బండి సంజయ్ మీద రాసిన సలసల మరిగే నెత్తురు పాటల సీడిని ఆవిష్కరించారు.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులకు జైలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎసిబికి చిక్కిన ఇద్దరు వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు జైలు శిక్ష విధిస్తూ ఎసిబి కోర్టులు సోమవారం తీర్పు వెల్లడించింది. న గరంలోని అబిడ్స్‌లోని వాణిజ్య పన్నుల విభాగం సర్కిల్‌లో సిటిఓగా పనిచేసిన యాదగిరి రాజు, ఎసిటివోగా పనిచేసిన శంకర్ రెడ్డిలు రెండేళ్ల క్రితం నాగరాజు అనే చి రు వ్యాపారి వద్ద ఒక ఫైల్‌ను పైఅధికారి వద్దకు పంపేందుకు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన ఎసిబి వారిని రిమాండుకు తరలించి, కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దీనిని విచారించిన ఎసిబి కోర్టులు ఇద్దరు నిందితులకు రెండు సెక్షన్ల కింద తలా నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో ఆరునెలల సాధారణశిక్ష అనుభవించాల్సి వుంటుంది.

## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం 1 నుంచి ఇంటర్మీడియట్, 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంటర్, టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారం భమైనట్టు అధికారులు ప్రకటించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఆగస్టు 10 వరకు కొనసాగనున్నాయి. ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకు న్నారు. మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షకు 25,338 మందికి గానూ 19,519 మంది (77.03 శాతం) హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ఇంటర్ పరీక్షలు ప్రారంభం..**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి మొదటి సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1కి సంబందించి 79,347 మందికి గానూ 71,057 మంది (89.60 శాతం) పరీక్షకు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యదన ఉమర్ జలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2కి సంబంధించి 36,264 మందికి గానూ 32,090 మంది(88.50 శాతం) హాజరైనట్టు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 3,55,142 మంది విద్యార్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 855 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి నోటిఫికేషన్ జారీ

- కేటగిరి-1కి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలి
- కేటగిరి-2కి 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్స్‌ను కేటగిరీ-1, కేటగిరీ-2లో రెండింటికీ నిర్వహించనున్నారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఉస్మానియా యూనివర్సిటీ 2017లో నోటిఫికేషన్ జారీ చేయగా.. ఇప్పుడు 2022లో నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ డి రవీందర్ బాధ్యతలు చేపట్టిన తరువాత 1995 నుంచి 2014 వరకు థీసిస్ సమర్పించడం పెండింగ్‌లో ఉన్న వారందరికీ థీసిస్ సమర్పించడానికి ఈ ఏడాది జనవరి 30 వరకు అవకాశం కల్పించారు. దీంతో సుమారు 1000 నుంచి 1200 మంది తమ పాత పీహెచ్‌డీలకు సంబంధించిన థీసిస్ సమర్పించడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో కేటగిరీ-1లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జేఆర్‌ఎఫ్) హోల్డర్స్‌కు అడ్మిషన్స్‌ను ఇవ్వనున్నారు. కేటగిరీ-2లో వివిధ ఫ్యాకల్టీల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. కేటగిరీ-1లో జేఆర్‌ఎఫ్ ఉన్న వారు సంబంధిత ఫ్యాకల్టీ డీన్‌లు జారీ చేసిన అడ్మిషన్ నోటిఫికేషన్‌ల ద్వారా దరఖాస్తులను ఈ నెల 6వ తేది సాయంత్రం 5 గంటల లోపుగ సంబంధిత డీన్స్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఇక కేటగిరీ-2లో వివిధ ఫ్యాకల్టీల్లో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్షను కంప్యూటర్ బేస్డ్‌గా మల్టీపుల్ ఛాయిస్‌తో పరీక్షను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఉస్మానియా యూనివర్సిటీ సోమవారం జారీ చేసింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి జారీ చేశారు. దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. దరఖాస్తులను సెప్టెంబర్ 17వరకు స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 1000తో సెప్టెంబర్ 24 వరకు స్వీకరిస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1500 జనరల్ అభ్యర్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ. 1000గా నిర్ణయించారు. పీజీలో జనరల్ అభ్యర్థులు 55 శాతం మార్కులు సాధించిన వారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు అర్హులుగా న్ణయించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షను 70 మార్కులకు నిర్వహించనున్నారు. అందులో జనరల్ అభ్యర్థులు 50 శాతం మార్కులు(35 మార్కులు) సాధిస్తే అర్హత పొందుతారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 45 శాతం మార్కులు(32 మార్కులు) సాధిస్తే అర్హత పొందుతారని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. పీజీ పరీక్ష రాసి ఫలితాలు వెలువడని వారు.. అలాగే ప్రస్తుతం పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారు పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

# రూ.700 కోట్లతో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి

- ఇప్పటివరకు నాటిన మొక్కలు 258 కోట్లు
- 8వ విడత హరితహారంలో 19.54 కోట్ల మొక్కలే లక్ష్యం



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రూ.700 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 109 అర్బన్ ఫారెస్టు పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు రూ.400 కోట్లు వెచ్చించి మొత్తం 39 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల మరో 6 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రారంభించడం ద్వారా మొత్తం 45 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ, హెచ్ఎండిఎలు సంయుక్తంగా అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. అడవులను రక్షించాలి...పచ్చదనం పెంచాలి అనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రాష్ట్రవ్యాప్తంగా హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 258 కోట్ల మొక్కలు నాటారు. 8వ విడతలో 19.54 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అటవీ సంరక్షణ, పునర్జీవ చర్యలతో రాష్ట్రంలో పచ్చదనం, పర్యావరణం, పరిఢవిల్లుతుంది. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండటంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలచింది. ఇతర రాష్ట్రాల అధికారులు ఈ హరిత హారం కార్యక్రమాలను అధ్యయనం చేసి ఆయా రాష్ట్రాలలో అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉన్నది. ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం కలిగించేలా హైదరాబాద్‌తో పాటు పలు పట్టణాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాలలో రూ.22 కోట్లతో హెచ్ఎండిఎ ఆరు పార్కులను అభివృద్ధి చేసింది. హైదరాబాద్ మహానగర వాసులకు సరికొత్త ఉల్లాస వాతావరణం కల్పించడంతో పాటు ఆ పార్కులలో ఇతర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ దిశగా మరో 6 అటవీ ఉద్యాన వనాలు (అర్బన్ ఫారెస్టు పార్కులు) నగరవాసులకు ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తెచ్చింది. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గంలోని నాగారం, పల్లెగడ్డ, సిరిగిరిపురం, శ్రీనగర్, తుమ్మలూర్, మన్యంకంచ అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఇటీవల ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు స్ఫూర్తితో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎండిఎ, అటవీ శాఖ అధికారులు రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. కాంక్రీట్ జంగల్‌గా మారిన హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో అర్బన్ లంగ్ స్పేస్ క్రియేట్ చేసేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజలు హర్షిస్తున్నారు.

## విఆర్వోల సర్దుబాటుపై ప్రభుత్వ ఉత్తర్వులు

### రెవెన్యూ మినహా ఇతర శాఖల్లో లాటరీ పద్ధతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సర్‌ప్లస్‌గా ఉన్న వీఆర్వోలను ఇతర శాఖలకు సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖ మినహా మిగతా ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీల ఆధారంగా వీఆర్వోలను సర్దుబాటు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. రెవెన్యూ శాఖలో మిగిలి ఉన్న పలు శాఖలలో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. ఈమేరకు దానికి సంబంధించిన జీవో విడుదలైంది. వీఆర్వోల సర్దుబాటులో భాగంగా ఆయా జిల్లాల కలెక్టర్లు కేటాయించిన శాఖలలో సంబంధిత జిల్లా అధికారులు వీఆర్వోలను అంతే సమాన స్థాయి కలిగిన పోస్టులలో నియమించాలని పేర్కొన్నారు. అలాగే, వీఆర్వోవోలను లాటరీ పద్ధతిలో ఇతర శాఖలలో సర్దుబాటు చేయాలనీ, జూనియర్ అసిస్టెంట్లు హోదాలో వీఆర్వోలను నియమిం చాలని జీవోలో పేర్కొన్నారు. సంబంధిత ఉద్యోగి విధులలో చేరిన రోజు నుంచి వారి జీతభత్యాలు, అలవెన్సులను వారికి అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పేరిట జారీ చేసిన జీవోలో స్పష్టం చేశారు.

## టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌రాయుళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో క్రికెట్ మ్యాచ్‌లను బెట్టింగ్ చేస్తున్న ఒక ముఠా గుట్టును దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సం దర్భంగా ఇద్దరు పందెం రాయుళ్లు పట్టుబడగా వీరి వద్ద నుంచి ఐదు లక్షల 91 వేల 820 రూపాయల నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సునితా రెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన కపిల్ సోలంకి (36) కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులు చవిచూస్తుండడంతో ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించేందుకు నిర్ణయించాడు. దీని తరువాత తనకు పరిచయం వున్న మైలార్‌దేవ్‌పల్లి దుర్గానగర్‌కు చెందిన సందీప్ (34)తో పాటు ముంబాయికి చెందిన రాహుల్‌తో కలిసి ఈ గోల్‌మాల్ వ్యాపారం నిర్వహించసాగాడు. ఈ బెట్టింగ్ కోసం కపిల్ సోలంకి లక్ష్99.కం, లక్ష్ ఎక్స్‌సిహెచ్.కం, డైమండ్ ఎక్స్‌సిహెచ్.కం అనే అప్లికేషన్లను వాడుతున్నాడు. ఇదే సమయంలో నగరంలో తనకు తెలిసిన ఫంటర్లు, ఇతరులతో కలిసి వారికి యూజర్ ఐడి ఇస్తూ అన్ని రకాల క్రికెట్ మ్యాచ్‌లను ఆన్‌లైన్ ద్వారా పందెం కాయసాగాడు. కాగా కపిల్ సోలంకి వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం, సుల్తాన్ బజార్ పోలీసులతో కలిసి కోఠిలో ఆదివారంరాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సోలంకితో పాటు సందీప్ పట్టుబడ్డారు. వీరి నుంచి రూ. ఐదులక్షల 91 వేల 820 నగదు, రెండు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణకు సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

# కుమ్మక్కయిన చీకోటి ప్రవీణ్, టిఆర్ఎస్ నేతలు

### ఆధారాలను బయటపెట్టిన ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కాసినో విషయంలో టిఆర్ఎస్ పెద్దల పాత్రపై సిఎం కెసిఆర్ స్పందించాలని, నిజాయితీని నిరూపించుకోవాలని ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి దాసోజుశ్రవణ్ సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. చీకోటి వ్యవహారంపై పక్షపాతం లేకుండా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈడి అధికారులు బ్యాంక్ లాకర్లను స్వాధీనం చేసుకుని సమగ్రమైన విచారణ జరిపించాలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు కష్టాలు పడుతుంటే చికోటి ప్రజల సొమ్మును కాసినో ఆడుకుంటునా్నన్నారు. మంత్రులు తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి, టిఆర్ఎస్ ఎమ్మెల్యేల సంబంధాలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. వారిని విచారణ జరిపించాలన్నారు. టిఆర్ఎస్ పెద్ద పాత్రపై కెసిఆర్ తక్షణమే స్పంచిందించాలని, సిబిఐతో విచారణ జరిపించాలన్నారు.



చేయని తప్పుకు సోనియాగాంధీని ఈడి విచారణ జరిపిస్తున్నారని, కానీ ఇంత పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరుగుతుంటే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పేర్లు వచ్చినా ఎందుకు విచారణ చేయడం లేదన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చిట్టా దేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలిండియా ఐఎన్‌టియుసి జనక్‌ప్రసాద్ దేశంలో ఉన్న 8 లక్షల ఆటోడ్రైవర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్‌లో కెసిఆర్ ఆటో డ్రైవర్‌లకు ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. ప్రభుత్వం, పోలీసులు ఆర్‌టిఏ దాడులు పెరిగిపోయాయన్నారు. ఆటోడ్రైవర్లల రెన్యువల్ సమస్యలు ఉన్నాయని, రూ.1000కోట్లతోన ప్రత్యేక నిధి ఇవ్వాలన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు గౌరవం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జీవితాలలో వెలుగులు నింపుతామని కెసిఆర్ మోసం చేశాడని, ఎన్నికలలో ప్రచారం కోసం వారిని వాడుకున్నారంటూ దాసోజు అన్నారు.

# దళిత బంధుకు నిధుల కొరత లేదు

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో దళిత బంధు పథకం అమలుకు ఏ మాత్రం నిధుల కొరత లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ తెలిపారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటనలో ఆయన ఈ పథకం అమలుకు ఎటువంటి అనుమానాలకు తావు లేదన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 100 యూనిట్లకు సంబంధించి మొత్తం 11,500 యూనిట్లు కాగా, మిగిలిన 335 యూనిట్లకు నాలుగైదు రోజుల్లో గ్రౌండింగ్ పూర్తవుతుందని వివరించారు. నియోజక వర్గానికి 1,500యూనిట్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అణగారిన ఎస్సీ వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధును అమలు చేస్తున్నారన్నారు. ఇది విప్లవాత్మకమైన పథకమని, ఇటువంటి పథకం దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రానున్న ఎనిమి దేళ్లలో తెలంగాణ వ్యాప్తంగా 17లక్షల ఎస్సీకుటుంబాలకు ఈ పథకం అందుతుందని వెల్లడించారు.

# క్యాసినోపై ఇడి విచారణ

సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లికి చెం దిన దాసరి మాధవరెడ్డి, వారి అనుచరుడు ట్రావెల్ ఏజెంట్ సంపత్ మరో ఇద్దరు స్నేహితులు రాకేష్, వెంకటేలను సోమవారం నాడు ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. నగరంలోని బషీర్‌బాగ్‌లో గల ఈడీ కార్యాల యానికి ఉదయం 11 గంటల సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డి సహా మిగతా ముగ్గురు హాజరయ్యారు. వీరిని రాత్రి పది గంటల వరకు ఈడీ అధికారులు విచారించారు. ప్రవీణ్ తరపున న్యాయ సహాయం చేసేందుకు న్యాయవాదులు కూడా వెంటవచ్చారు. ఈ విచారణకు ఈడీ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ గోయల్ నాయకత్వం వహించారు. ఈడీ అధికారులు ప్రవీణ్, మాధవరెడ్డి సహా మిగి తా ముగ్గురి నుంచి వివరాలు రాబట్టినట్లు తెలిసింది.మరో వైపు విచారణ సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డిలతో పాటు మిగతా ముగ్గురు తమ బ్యాంకు స్టేట్‌మెంట్స్‌ను ఈడీ అధికారులకు అందజేశారు. దీంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలను కూడా అందించారు.

**ఈడీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు..ప్రవీణ్, మాధవరెడ్డి సన్నిహితుల ఫోన్లు స్విచాఫ్:** ఇదిలావుండగా క్యాసినో వ్యవహారంలో చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డి తదితరుల విచారణ సందర్భంగా ఈడీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ సమయంలో నోటీసులు అందుకున్న వారు మినహా ఇతరులను లోపలికి అనుమతించలేదు. ఈడీ కార్యాలయం వద్ద ప్రవీణ్, మాధవరెడ్డి సన్నిహితులు కొందరు వుండగా వారిని అక్కడి నుంచి దూరం పంపించి వేశారు. కాగా ఈ ఘటన తరువాత ప్రవీణ్, మాధవరెడ్డిల అనుచరులంతా సెల్‌ఫోన్లు స్విచాఫ్‌చేశారు. ఈ కేసులో ప్రవీణ్. మాధవరెడ్డిల సహా వా రి అనుచరులు ముగ్గురి విచారణ పూర్తయిన తరువాత హవాలా ఏజెంట్లు, క్యాసినోలకు హాజరైన వారిని, ఇందులో ఆడిపాడిన సినీ తారలను ఈడీ విచా రించే వీలుందని తెలుస్తోంది. దీని తరువాత ప్రవీణ్, మాధవరెడ్డిలకు సన్నిహి తంగా వుంటూ వారి వెంటే వున్న వారిని కూడా ఈడీ విచారించే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఈ లె క్కన క్యాసినో వ్యవహారంలో ఈడీ విచారణ నాలుగైదు రోజుల పాటు కొనసాగే వీలుంది.

# సీతారామం సినీ టికెట్ల ధర ఖరారు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నెల5వ తేదీన విడుదల కానున్న సీతారామం సినిమా టికెట్ల ధరలను ఖరారు చేశారు. తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 150 రూపాయలు,మల్టీప్లెక్స్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 195 రూపా యలుగా నిర్ణయించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో సింగిల్ స్క్రీన్ థియోటర్లలో జీఎస్టీతో కలిపి 147 రూపాయలు, మల్టీప్లెక్స్ థియేటర్లలో 177 రూపాయలు జీఎస్టీతో కలపి ధరలను ఖరారు చేశారు. కాగా హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా సీతారామం సినిమాలో నటించారు. మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్నా ఫి మేల్ లీడ్ పాత్రలను పోషిస్తున్నారు. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమాస్ బ్యానర్‌పై స్వప్నదత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో 5వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది.

# ఈసెట్ పరీక్షకు 91 శాతం మంది హాజరు

## నేడు ప్రాథమిక కీ విడుదల: కన్వీనర్ విజయ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2022 సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఈసెట్-2022కి 91 శాతం మంది హాజరైనట్లు కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 10,331 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9402 మంది హాజరైనట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(మంగళవారం) సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నారు. అభ్యర్థులు తమఅభ్యంతరాలను 4వ తేది సాయంత్రం 6గంటల వరకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కన్వీనర్ తెలిపారు.

# నేడు పీజీఈసెట్-2022

## 19 సబ్జెక్టుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష: కన్వీనర్ లక్ష్మినారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్‌లో పీజీ అడ్మిషన్ల కోసం నిర్వహించే పీజీఈసెట్-2022 పరీక్ష నేడు(మంగళవారం) నిర్వహించనున్నారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నట్లు పీజీఈసెట్-2022 కన్వీనర్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు 14,933 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షను 12 ఆన్‌లైన్ సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో 5 కేంద్రాల్లో హైదరాబాద్‌లో ఉండగా 7 కేంద్రాలు వరంగల్‌లో ఉన్నట్లు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసె) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 111.29 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.80 | 20,000 | 11,770 |
| ఉజ్జయిని | 117.24 | 106.04 | 4,560 | 584 |
| జూరాల | 9.66 | 8.22 | 50,000 | 48,131 |
| తుంగభద్ర | 105.86 | 103.70 | 43,547 | 39,852 |
| శ్రీశైలం | 215.81 | 195.66 | 1,20,754 | 31,784 |
| నాగార్జునసాగర్ | 312.05 | 225.24 | 21,046 | 6,828 |
| మూసి | 4.46 | 2.82 | 4,468 | 3,858 |
| పులిచింతల | 45.77 | 39.27 | 6,539 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.11 | 9,399 | 12,235 |
| సింగూరు | 29.91 | 28.38 | 3,836 | 2,872 |
| నిజాంసాగర్ | 17.80 | 16.16 | 6,500 | 6,500 |
| శ్రీరామసాగర్ | 90.31 | 75.47 | 24,720 | 24,154 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 6,084 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 20.03 | 4,521 | 2,789 |
| కడెం | 7.60 | 3.26 | 2,627 | 3,618 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.34 | 97,276 | 1,18,331 |

# మెదక్ రైల్వే రేక్ పాయింట్ ప్రారంభం

## మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేరింది: మంత్రులు హరీష్‌రావు, నిరంజన్ రెడ్డి



సోమవారం రేక్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తదితర నాయకులు

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:** మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేర్చిన ఘనత కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానిదే అని మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మెదక్ రైల్వే స్టేషన్‌లో రైల్వే రేక్ పాయింట్‌ను మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో ఎరువుల నూతన రేక్ పాయింట్ ప్రారంభం అనేది చాలా గొప్ప విషయమని, ఈ ప్రాంత వాసులు ఎన్నో ఏళ్ల నుండి కళ గంటున్న కళ నెరవేర్చడం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమైందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిలు అన్నారు. మెదక్ పట్టణానికి రైలు వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వ వాట 100 కోట్ల రూపాయలు తొందరగా చెల్లించి త్వరితగతిన పూర్తి చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గతంలో ఎరువుల కావలన్నా, మెదక్ ప్రాంతంలో పండిన వరి పంటను ప్రతి సంవత్సరం సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐకి తరలించాల్సి వచ్చేదని, ఎరువులు తీసుకు రావడం, బియ్యాన్ని సనత్ నగర్‌కు తరలించడానికి రెండూ కూడా మెదక్‌లోని రేక్ పాయింట్ నుండి అతి సులువుగాఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చన్నారు. మెదక్‌లో నిర్మించిన రేక్ పాయింట్ వల్ల మెదక్, సిద్ధిపేట ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేకూరు తుందన్నారు. రేక్ పాయింట్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా సింగూర్ జలాలు మెదక్ జిల్లా వాసులకే దక్కుతున్నాయన్నారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా వాసులకు ఈ రోజు ఎంతో శుభ దినమని, దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న ఈ ప్రాంత వాసుల కోరిన నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిల ప్రత్యేక చొరవ వలనే అని, రైల్వే లైన్‌తో పాటు రేక్ పాయింట్‌ను కూడా ఒకేసారి ప్రారంభించుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్ట మన్నారు. గూడ్స్ రైళ్ల రావడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులతో పాటు ఇతర వ్యాపార లావాదేవీలు కూడా పెరుగుతాయని, దాంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలోనే రైతులకు ఎక్కువ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం, టీఆర్ఎస్ ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. ఇక్కడ రేక్ పాయింట్ ఏర్పాటుతో సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐలో బియ్యం నిల్వ చేసి ఇతర రాష్ట్రాలకు పంపే బదులు రైల్వే రేక్ పాయింట్ ప్రక్కన పెద్ద పెద్ద గోదాంలు నిర్మిస్తే మెదక్ నుండే దేశంలోని వివిధ రాష్ట్రాలకు బియ్యం పంపిణీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుక్ హుస్సేన్, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్‌ల బంద్ అంతంత మాత్రమే

## కొనసాగుతున్న స్టార్ హీరోల చిత్రీకరణ బంద్‌పై ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫెడరేషన్‌కు అందని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** చిత్ర నిర్మాణ వ్యయాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన సినిమా షూటింగ్‌ల బంద్ అంతంత మాత్రంగానే జరుగుతోంది. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు నిర్మాతలు తొలి రోజు సోమవారం షూటింగ్‌లను కొనసాగిస్తున్నారు. తెలుగు సినిమా షూటింగ్‌ల బంద్‌పై గందరగోళం ఏర్పడడంతో పలు చిత్రీకరణలకు అంతరాయం లేకుండా జరుగుతున్నాయి. ప్రస్తుతం తెలుగుతో పాటు, తమిళ, కన్నడ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 20కు పైగా సినిమాలకు సంబంధించిన షూటింగ్‌లు జరుగుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా చిత్రీకరణలు జరుగుతున్న వాటిల్లో ప్రధానంగా స్టార్ హీరోల సినిమాలు ఉండడం విశేషం. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో విజయ్ 'వారసుడ్ను, సితార ఎంటర్‌ట్రైన్మెంట్‌లో ధనుష్ 'సార్ల' షూటింగ్‌లు జరుగుతున్నాయి. షూటింగ్‌లను బంద్ చేయాలని ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫిల్మ్ ఫెడరేషన్‌కు నోటీసు అందక పోవడంతో ఈ గందరగోళం ఏర్పడింది. సినిమా షూటింగ్‌ల బంద్ సమాచారం ఫెడరేషన్‌కు లేఖ అందక పోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో బంద్ చేయాలనే నోటీసు అందకపోగా, దీనిపై స్పష్టత లేకపోవడంతో ఫెడరేషన్‌కు చెందిన వర్కర్స్ అంతా సినిమా చిత్రీకరణలకు వెళ్లిపోయారు. బంద్‌పై ఫిల్మ్ ఛాంబర్ నుండి అధికారికంగా లేఖ అందితేనే బంద్‌కు సహకరిస్తామని చిత్ర పరిశ్రమకు చెందిన కార్మికులు స్పష్టం చేస్తున్నారు. కాగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ కూడా పూర్తి మద్దతు ఇవ్వడంతో నిర్మాణంలో ఉన్న పెద్ద, చిన్న సినిమాలు దాదాపు 30 వరకూ నిలిచిపోతాయని భావించారు. అయితే కొన్ని సినిమాలు జరగడంతో చిత్ర పరిశ్రమలో చర్చనీయాం శంగా మారింది. కాగా చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ, టికెట్ల ధరల తగ్గింపు తదతర అంశాలపై తెలుగు సినిమా ప్రొడ్యూసర్స్ గిల్డ్ అగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లను బంద్ చేయాలని నిర్ణయించింది. సినిమా టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, నగరాలు, పట్టణాల్లోన సాధారణ థియోటర్లు, సి క్లాస్ సెంటర్లలలో టికెట్ ధరలు 100 రూపాయలు, 70 రూపాయల జీఎస్టీతో కలిపి ఉంచాలని, మల్టీప్లెక్స్‌లో జీఎస్టీతో కలిపి 125 రూపాయలు, మీడియం బడ్జెట్, మీడియం హీరో సినిమాలకు టికెట్ ధర నగరాలు, పట్టణాల్లో 100 రూపాయలుతోపాటు, జీఎస్టీ కలిపి ఉండాలని, అదే సి సెంటర్లలో 100 రూపాయలు జీఎస్టీతో కలిపి ఉండాలని, మల్టీప్లెక్స్‌లో అత్యధికంగా 150 రూపాయలు, జీఎస్టీతో మాత్రమే ఉండాలని గిల్డ్‌కు చెందిన నిర్మాతలు ప్రతిపాదిస్తున్నారు. అలాగే భారీ బడ్జెట్ చిత్రాలను 10 వారాల తర్వాతే ఓటీటీకి ఇవ్వాలి. పరిమిత బడ్జెట్‌లో తెరకెక్కిన చిత్రాలు 4వారాల తర్వాత ఓటీటీకి ఇవ్వవచ్చు. 6 కోట్ల రూపాయల లోపు బడ్జెట్ చిత్రాలపై ఫెడరేషన్‌తో చర్చించాక తుది నిర్ణయం తీసుకోవాలి. సినిమా ప్రదర్శనకు వీపీఎఫ్ (వర్చువల్ ప్రింట్ ఫీజు) చార్జీలు ఎగ్జిబిటర్లే చెల్లించాలి, నిర్మాతలను తప్పుదోవ పట్టిస్తున్న మేనేజర్ల వ్యవస్థ రద్దు, సమయ పాలన ఖచ్చితంగా అమలు చేయడం, తమ సహాయకులకు వసతి, ఇతర సౌకర్యాలు కావాలని నటులెవరూ డిమాండ్ చేయడానికి వీలులేదని, వాళ్ల పారితోషికం నుంచే సహాయకులకు చెల్లింపులు జరుపు కోవాలని అంటున్నారు.

**అందరూ షూటింగ్‌లు ఆపాల్సిందే: నిర్మాత నట్టికుమార్**

నిర్మాతల గిల్డ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ సినిమా షూటింగ్‌లను ఆపాల్సిందేనని నిర్మాత నట్టి కుమార్ స్పష్టం చేశారు. షూటింగ్‌లు నిలుపుదల చేయక పోయినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిత్ర పరిశ్రమలో సమస్యలను పరిష్కరింప చేసే దిశగానే షూటింగ్‌ల బంద్‌న ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయించిందని, దీనికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కూడా పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ నేడు బైలింగ్వేల్ సిని మాల చిత్రీకరణలు జరుగుతున్నాయన్నారు. ఈ విధంగా దాదాపు 16 సినిమాలకు సంబంధించి షూటింగ్‌లు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి పనిచేసేది తెలుగు సాంకేతిక నిపుణులు, వర్కర్స్ కాబట్టి అందరూ చిత్రీకరణలు ఆపాల్సిందేనని తేల్చిచెప్పారు. నిర్మాత దిల్‌రాజు తాను చెప్పిన విషయానికి కట్టుబడి ఉండాలన్నారు. తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ నుండి బంద్‌పై అధికారిక లేఖరానుందని తెలిపారు. చిత్రపరిశ్రమ అందరూ ఫిల్మ్‌ఛాంబర్ నిర్ణయానికి కట్టుబడి వ్యవహా రించాలని పేర్కొన్నారు.

# నగరంలో కాల్పుల కలకలం

తిరుగుతూ రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మాదా పూర్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ల సరిహద్దులోవున్న నీరూస్ జంక్షన్‌కు చేరుకున్నారు. చాలాసేపు వారి మధ్య వాదనలు జరుగగా అకస్మాత్తుగా తెల్లవారుజామున

నుంచి తుపాకీతో కాల్పులు జరిపడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ సమీపంలోగల నీరూస్ జంక్షన్‌వద్ద సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఈఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనకు సంబంధించి బాలానగర్ డిసిపి సందీప్‌రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. పాతబస్తీలో నివాసముండే ఇస్మాయిల్(39),ముజాహిద్ అలియాస్ ముజ్జు ఇద్దరూ వేర్వేరు నేరాల నేపథ్యంలో జైలుకు వెళ్లగా జైల్లోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. జైలునుంచి బయటకు వచ్చిన తర్వాత సన్నిహితంగా ఉంటున్న ఇద్దరూ కలిసి రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. గండిమైసమ్మ ప్రాంతంలోని 250 గజాల ప్లాటుతోపాటు జహీరాబాద్‌లో మూడెకరాల స్థలం విషయమై వీరిద్దరి మధ్య వివాదం ఏర్పడింది. ముజాహిద్ అనుచరుడైన జిలానీ పేరుపై జహీరాబాద్‌లోని స్థలాన్ని ఇస్మాయిల్ రిజిస్ట్రేషన్ చేయించగా అనంతరం జిలాని ఇస్మాయిల్ మాట వినడం లేదు. అతనికి ముజాహిద్ అండగా ఉండడంతో వివాదం ముదిరింది. ఈవిషయమై గతంలో పలుమార్లు ఇద్దరూ తమ అనుచరులతో కలిసి చర్చించుకున్నా వివాదం సమసిపోలేదు. ఈ నేపథ్యంలోనే మరోమారు ఈవిషయమై చర్చించుకొని పరిష్కరించుకోవాలనుకున్న ఇరువురూ తమ అనుచరులతో ఆదివారం సాయంత్రం పది గంటలకు మాసబ్‌ట్యాంక్‌లో కలిశారు. అక్కడి నుంచి బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో 4గంటల ప్రాంతంలో ముజా హిద్దీన్ అతని అనుచరుడు జిలానీ కలిసి రెండు తుపాకులతో ఇస్మాయిల్‌పై కాల్పులు జరిపారు. ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో ఇస్మాయిల్ అక్కడే కుప్పకూలాడు. అక్కడేవున్న ఇస్మాయిల్ స్నేహితుడు జహంగీర్ అడ్డుకోవడానికి యత్నించగా అతనికి సైతం గాయాలయ్యాయి. అనంతరం ముజాహిద్ తన అనుచరులతో అక్కడి నుంచి పరారయ్యాడు. అప్పటికే ఇస్మాయిల్ కొనవూపిరిలో ఉండగా అతని అనుచరులు ఉస్మానియా అసుపత్రికి తరలించడంతో అప్పటికే అతను మృతిచెందాడు. ఈఘటనలో గాయపడ్డ జహంగీర్ ఆరోగ్యం నిలకడగా వుందని వైద్యులు తెలిపారు. కాల్పుల సమాచారమందుకున్న మాదాపూర్ ఇన్‌స్పె క్టర్ రవీంద్రప్రసాద్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. అనం తరం ఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ డిసిపి సందీప్‌రావు కాల్పులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. జాగిలాలు, క్లూస్‌టీమ్‌ల సహాయంతో ఆధారాలను సేకరించారు.

**అతి దగ్గరినుంచి కాల్పులు జరిపారు:జహంగీర్**

ముజాహిద్, జిలానీలు కలిసి అతి తగ్గర నుంచి ఇస్మాయిల్‌పై కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి, ఈఘటనలో గాయపడ్డ జహంగీర్ మీడియాకు తెలిపాడు. అడ్డుకునేందుకు యత్నించిన తనకూ గాయాలయ్యాయన్నారు. ఆరు రౌండ్లు కాల్పులు జరుపగా రెండు బుల్లెట్లు ఇస్మాఇయల్ తలలోకి దూసుకుపోయాయని దీంతో కిందపడిపోయిన అతన్ని హుటాహుటీన ఉస్మానియా అసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని తెలిపారు. చర్చలతో వివాదం సమసిపోతుందని తాను భావించానని, అకస్మాత్తుగా జిలాని తుపాకీతో కాల్చాడని ఆవెంటే ముజాహిద్ సైతం కాల్పులు జరిపాడన్నారు.

**నాలుగు బృందాలు ఏర్పాటు**

హైటెక్‌సిటీ మాదాపూర్‌లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న కాల్పుల ఘటన వ్యక్తి హత్యకు దారితీయడంతో సైబరాబాద్ పోలీసులు కేసును చేధించేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రతినిత్యం విఐపిలు పర్యటించే హైసెక్యూర్ జోన్‌లో తుపాకి కాల్పుల ఘటన చోటుచేసుకోవడంతో దీన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ర్యాంకుగల నలుగురు అధికారులతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని బాలానగర్ డిసిపి సందీప్‌రావు మీడియాకు తెలిపారు. నిందితులు మాజాహిద్, జిలాని వాడిన రెండు తుపాకులు దేశీయంగాతయారైనవేనని బుల్లెట్ల ఆధారంగా గుర్తించామన్నారు. అయితే రెండు నాటు తుపాకులకు లైసెన్సు లేదన్నారు. మృతిచెందిన ఇస్మాయిల్‌తోపాటు నిందితుడు ముజాహిద్‌పై గతంలో పలు నేరాలపై కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు.

**పోలీసుల అదుపులో నిందితులు**

మాదాపూర్ నీరూస్ కూడలిలో తమ ప్రత్యర్థిపై కాల్పులు జరిపి పరారైన ముజాహిద్,జిలానీలను సోమవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. వీరికితుపాకులు ఎక్కడినుంచి వచ్చాయి, వీరు గతంలో ఇంకా ఏనేరాలకు పాల్పడ్డారన్న విషయమై విచారణ జరుపుతున్నారని సమాచారం అయితే ఈవిషయాన్ని మాదాపూర్ పోలీసులు ఇంకా నిర్ధారించలేదు.

# రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న అపోలో హెల్త్ సిటీ: ప్రారంభించిన డాక్టర్ సంగీతా రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న భారతదేశపు మొట్టమొదటి ఆసుపత్రిగా అపోల్ హెల్త్ సిటీ నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు అపోలో ఆసుపత్రి జాయింట్ మేనేజింగ్ డైరక్టర్ సంగీతా రెడ్డిని ఐఒన్యూ ట్రిహబ్ సీఈవో డాక్టర్ దయాకరరావు అభినందించి సత్కరించారు. హైదరాబాద్‌లోని జొన్నిలు మరియు ఇతర తృణధాన్యాలకు సంబంధించిన పరిశోధనా సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐసీఏఆర్-ఐఐఎంఆర్) హాస్పిటల్స్‌లో రోగులు తృణధాన్యాల వినియోగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఐసీఏఆర్-ఐఐఎంఆర్ న్యూట్రిహబ్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించినందున ఇది అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. న్యూట్రిహబ్, ఐసీఏఆర్-ఐఐఎంఆర్ డాక్టర్ బి దయాకరరావు, అపోలో ఆసుపత్రి గ్రూప్స్ జేఎండీ డాక్టర్ సంగీతారెడ్డిని సత్కరించారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్, జూబ్లీహిల్స్‌లోని అపోలో హెల్త్‌సిటీ రోగులకు ఇప్పుడు సూపర్ ఫుడ్ మిల్లెట్‌ను చురుకుగా అందిస్తున్న భారతదేశంలోని మొట్టమొదటి హాస్పిటల్‌గా గుర్తింపు అందుకుంది. ఈ సందర్భంగా సంగీతారెడ్డి మాట్లాడుతూ మిల్లెట్ సాగు మరియు వినియోగం పర్యావరణ మరియు ఆరోగ్యదృక్కోణం నుంచి ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగిస్తుందన్నారు. తృణధాన్యాలను పండిచడంఅనేది పర్యావరణ అనుకూలమైందన్నారు. వాటిని పండించడానికి వర్షపు నీరు సరిపోతుందన్నారు. కాబట్టి నీటి వనరులు కూడా ఎక్కువగా అవసరం ఉండదన్నారు. వాటి సాగుకు ఎరువులు మరియు పురుగు మందులు అవసరం లేదన్నారు. సాగు చేయడానికి మరియు గణనీయమైన లాభాలను ఆర్జించడానికి చవకైనవన్నారు. అన్నింటికి మించి చాలా ఆరోగ్యకరమైనవని అన్నారు. ప్రస్తుత తరం పడుతున్న అనేక జీవనశైలి వ్యాధులకు దివ్య ఔషధమన్నారు. అపోలో హాస్పిటల్స్ అన్నింటిలోనూ సూపర్ ఫుడ్ మిల్లెట్ డైట్‌ని పేషంట్లలో బాగా ప్రాచుర్యంలోకి తీసుకువస్తుందన్నారు.

# రూ.400 కోట్లతో కోహెడ మార్కెట్

## మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆసియాలోనే అత్యంత పెద్దదిగా కోహెడ మార్కెట్‌ను నిర్మించనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. ఇందుకుగాను 400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలోని అజాద్‌పూర్, ముంబాయిలోని వాసి, గుజరాత్‌లోని రాజ్‌కోటన మార్కెట్ల లేఅవుట్ నమూనా మాదిరిగా కోహెడ మార్కెట్‌ను నిర్మించ తలపెట్టినట్లు వివరించారు. 178 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన కోహెడ మార్కెట్ స్థలంలో 41.57 ఎకరాల్లో షెడ్లు, 39.70 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలు, 39.70 ఎకరాల్లో 681కమిషన్ ఏజెంట్ల దుకాణాలు, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, రీజినల్ రింగ్ రోడ్ దగ్గరగా ఉండడంతో కోహెడ మార్కెట్‌కు ప్రాధాన్యత సంతరించుకోనుందని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# శీలానికి వెలకట్టిన గ్రామపెద్దలు

## పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఓ దళిత యువతిపై ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో అదే సామాజిక వర్గానికి చెందిన దళితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయమైన బాధిత బాధితురాలు ఆదివారం సాయంత్రం నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. దీంతో నిజాంపేట పోలీసులు అత్యాచారానికి పాల్పడిన పాపిబాబును తీసుకొచ్చి విచారించగా తాను మహిళపై అత్యాచారం చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావడంతో నార్లాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది కుల పెద్దలు అదే రోజు సాయంత్రం పోలీస్‌స్టేషన్ వచ్చి గ్రామంలో మాట్లాడుకుంటామని ఎస్సైకి చెప్పడంతో పోలీసులు బాధితురాలిని, అత్యాచారానికి ఓడిగట్టిన పాపి బాబును వారి వెంటన పంపించేశారు. కాగా కుల పెద్దలు సోమవారం పంచాయతీ వివరించి అత్యాచారానికి గురైన బాధితురాలు శీలానికి 60వేల రూపాయాలు వెలకట్టారు. అందులో నుంచి మొదటి విడతగా 30 వేల రూపాయలను బాధితురాలికి అందజేశారు. మరో 30 వేల రూపాయలు తర్వాత ఇస్తామని అన్నారు. అంతేకాకుండా కులపెద్దలు అందరూ కలిసి తీర్పు చెప్పరాని దీనికి కట్టుబడి ఉండాలని బాధితురాలికి హుకుం జారీ చేశారు. అయితే అత్యాచారం జరిగిన విషయంలో తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినమాట వాస్తవమేనని ఈ విషయంలో తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వలేదన్నారు. నిందితుడిని మాత్రం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించినట్లు తెలిపారు.

# తగ్గిన చికెన్ ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో చికెన్ ధరలు తగ్గాయి. మొన్నటి వరకూ చికెన్ కిలో 280 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడది 180 రూపాయలు 200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. వేసవి కాలంలో వేడికి కోళ్లు చనిపోవడం, ఉత్పత్తి తగ్గడంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. అయితే వర్షాకాలం కావడంతో వాతావరణం మరి కోళ్ల ఫారాలు కళకళలాడుతున్నాయి. దీనికితగినట్లుగా ప్రస్తుతం శ్రావణ మాసం రావడంతో పూజలు వంటి కారణాలతో చికెన్ వినియోగం తగ్గింది. ఈ విధంగా అమ్మకాలు తగ్గడంతో చికెన్‌ధరల్లో కూడా తగ్గుదల చోటు చేసుకుందని వ్యా పారవర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా ప్రతీ ఏడాదీ శ్రావణ మాసంలో చికెన్ అమ్మకాలు దాదాపు 35 శాతం వరకూ తగ్గుతాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు చికెన్ ధరలు తగ్గాయని వెల్లడిస్తున్నారు.

## సాంగ్ షూటింగ్ కంప్లీట్



మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'గాడ్‌ఫాదర్'..ఫస్ట్‌లుక్, టీజర్‌కు అభిమానులు, ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.. ఇటీవల చిరంజీవి అంతర్జాలాన్ని షేక్‌చేసిన సాంగ్‌షూట్ నుంచి ఫొటోను పంచుకున్నారు. చిరంజీవితోపాటు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కూడ ఇందులో నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి చేసిన సాంగ్ షూటింగ్ పూర్తయిందని తెలిసింది.. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రఫీ అందించారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందించారు.. మెగాస్టార్, బాలీవుడ్ స్టార్ హీరో ఇద్దరి స్టెప్పులనుచూసి థియేటర్లు దద్దరిల్లిపోవటం ఖాయంగా తెలుస్తోంది.. ఈచిత్రంలో నయనతార, సత్యదేవ్, సునీల్ తదితరులు నటిస్తున్నారు.. కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీ,సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తు

vaartha.com

## ఈవెంట్ కోసం బాలయ్య



నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా రాబోతున్న చిత్రం 'బింబిసార'..చారిత్రాత్మక కథాంశంతో ప్రేక్షకుల చెంతకు తీసుకురావటానికి మేకర్స్ భారీ సన్నాహాలు చేస్తున్నారు.. కళ్యాణ్‌రామ్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రం ఆగస్టు 5న థియేటర్లలో విడుదల కానుంది.. కాగా ఇటీవల యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్యఅతిథిగాప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించిన విషయం విదితమే.. కాగా తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం థియేట్రికల్ రిలీజ్‌కు ముందు మరొక భారీ ఈవెంట్‌ను మేకర్స్ ప్లాన్‌చేస్తున్నట్టు తెలిసింది.. నటసింహ నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సమాచారం. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన రాబోతోందని తెలుస్తోంది..

## అందమైన ప్రేమ

**మరో బ్యూటిఫుల్ పిక్‌ను షేర్‌చేసిన నమ్రత**

'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం ఫ్యామిలీతో స్విట్జర్లాండ్‌లో విహారయాత్రను ఎంజాయ్ చేస్తున్నారు.. కాగా తాజాగా సోమవారం మహేష్




భార్య నమ్రత తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా మరొక అందమైన ఫొటోను షేర్‌చేశారు.. మహేష్‌తో తను ఉన్న ఫొటోను అభిమానులతో పంచుకున్నారు.. ఈ ఫొటోలో మహేష్ భార్య నమ్రతను కౌగిలించుకుని కన్పిస్తున్నారు.. సెయింట్ మోర్టిజ్ ఇది.. నథింగ్ కంపేర్ టు యూ.. అంటూ క్యాప్షన్ కూడ పెట్టారామె.. ఈ ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.. కెరీర్ పరంగా చూస్తూ మహేష్ త్వరలో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తన ఎస్ఎస్ఎంబి 28 సెట్‌లో జాయిన్ కాబోతున్నారు. ఈ చిత్రంలో మహేష్ సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది..

## బుల్లెట్ ప్రూఫ్ కారులోనే జర్నీ

బాలీవుడ్‌స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ కారును ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే పెద్ద కారణమే ఉంది.. కొన్నిరోజు లక్రితం సల్మాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి బెదిరింపులు వచ్చాయట.. గతంలో బిష్ణోయ్ గ్యాంగ్ సింగర్ సిద్ధూను





హతమార్చిన వైనం విదితమే.. దీంతో సల్మాన్ తన భద్రతా కారణాల దృష్ట్యా బుల్లెట్ ప్రూఫ్ కారును వాడుతున్నారు.. ప్రస్తుతం ఆయన అందులో ప్రయాణం చేస్తున్నారు.. ఇదిలా ఉండగా సల్మాన్ ఖాన్‌తోపాటు ఆయన కుటుంబ భద్రతను కూడ రెట్టింపుచేశారు.. తాజాగా ఆయన గన్ లైసెన్స్‌కు కూడ అప్లై చేసుకున్నారనే సంగతి తెలిసిందే..

## మెగాస్టార్‌ను కలిసిన 'లైగర్' టీం

పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సేషనల్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం లైగర్... దిగ్రేట్ మైక్‌టైసన్ ఈచిత్రంతో ఇండియన్ సినిమాలో అరంగేట్రం చేస్తున్నారు.. ఇటీవల విడుదలైన ట్రైలర్, రెండు సింగిల్స్ సినిమాపై అంచనాలు పెంచేశాయి.. దేశం మొత్తం ఎదురుచూస్తున్న ఈచిత్రానికి సంబంధించి ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఇటీవల ఈచిత్రం టీం ముంబైలోని ఓ మాల్‌కు వెళ్లారు.. బాలీవుడ్ ప్రెస్, ట్రేడ్‌ను ఆశ్చర్యపరిచేలా



ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు.తాజాగా మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' సెట్‌ను లైగర్ టీం సందర్శించింది.. అక్కడ వేసిన ప్రత్యేక సెట్‌లో గాడ్‌ఫాదర్ టీం, చిరంజీవి సల్మాన్‌ఖాన్‌లపై స్పెషల్‌సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. తమ సినిమా కోసం ఇద్దరు సూపర్ స్టార్ల ఆశీస్సులు తీసుకుంది లైగర్ టీం.. పూరి కనెక్ట్స్, ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. పూరిజగన్నాథ్, చార్మీకౌర్, కరణ్‌జోహార్, అపూర్వ మెహతా సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది..

## విశాఖతీరంలో 'సీతారామం' వేడుక

దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా వైజయంతీ మూవీస్ సమర్పనలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం సీతా రామం'. రష్మిక మందన్న కీలకపాత్రలో నటిస్తోంది.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ విశాఖ తీరంలో గ్రాండ్ ఈవెంట్‌ను



నిర్వహించింది.. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, ప్రేక్షకుల గొప్పప్రేమను పొందిన నేను అదృష్టవంతుడిని అన్నారు. తెలుగు సినిమాలు చేస్తూనే ఉంటానని అన్నారు. సీతారామం అద్భుతమైన దృశ్యకావ్యమన్నారు. అందరూ థియేటర్లలో చూడాలని కోరారు. సుమంత్ మాట్లాడుతూ, గొప్ప టీంతో పనిచేయటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, తరుణ్ భాస్కర్ మాట్లాడారు. ఆగస్టు 5న ఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.

## ఇంకా వివక్షత ఉంది..!

తాప్సీ పన్నూ.. 'ఝుమ్మంది నాథం' చిత్రంతో తెలుగులో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. అనతి కాలంలో చాలా మంది అభిమానులను సంపాదిం చుకుంది.. కాగా మహిళల పట్ల సినీ పరిశ్రమలో వివక్షత ఉందని, తన కెరీర్ స్టార్ట్ నుంచి అది చూస్తూనే ఉన్నానని తెలిపింది.. షూటింగ్ లొకేషన్ వద్ద నుంచి అకామిడేషన్ , ఇతర సౌకర్యాలు ,రెమ్యూనరేషన్ వరకు అందరూ మేల్, ఫిమేల్ అనే తేడాలు చూపిస్తున్నారని తెలిపింది.. స్టార్స్‌కు ఒక విధంగా, మిగిలినవారిని మరోవిధంగా ట్రీట్ చేస్తున్నారని పేర్కొంది.. మేకప్, కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైలిస్ట్..ఇలా హెల్పర్ల విషయంలో కూడ చిన్నచూపు ఉంటోందని తెలిపింది.. హీరోయిన్‌గా ఒక స్టార్‌డమ్ వచ్చాక పరిస్థితుల్లో మార్పులు వచ్చేవని, కానీ ఎంత మార్పు వచ్చినా హీరో కంట తక్కువ గానే చూస్తారని తాప్సీ ఆవేదన వ్యక్తం చేసింది.ఇపుడు నిర్మాతగా మారిన తర్వాత తను సెట్స్‌లో ఈ తేడాలు లేకుండా చేసుకుంటున్నానని తెలిపింది.



## 'నటసింహ' పవర్‌ఫుల్ లుక్

సెన్సేషనల్ మూవీన 'అఖండ' విజయం తర్వాత నందమూరి నటసింహ నందమూరి బాలకృష్ణ తన తదుపరి 107 వ



చిత్రం చేస్తున్నారు.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. క్రాక్ వంటి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తర్వాత గోపీచంద్ చేస్తున్న చిత్రం ఇదే కావటం విశేషం... ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఇప్పటికే బాలకృష్ణ లుక్‌ను విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది.. బాల య్య ఈచిత్రంతో మరో బ్లాక్‌బస్టర్ తను తన ఖాతాలో వేసుకున్నట్టే అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కాగా దర్శకుడు గోపీచంద్ మలినేని ఇవాళ మరో ఫొటోను విడుదల చేశారు. తెల్లటి డ్రెస్‌లో, గుబురుగడ్డంతో..కళ్లకు స్టైలిష్ గ్లాసెస్ పెట్టుకుని సూపర్‌స్టైల్‌గా అభిమానుల మధ్య ఉన్న బాలయ్య కన్పిస్తున్నారు. ఈ పిక్‌తో మరోసారి ఎన్‌బికె 107పై సర్వత్రా చర్చ స్టార్ట యింది.. కాగా ఈసినిమాకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ ఇవ్వండి అంటూ అభిమానులు కోరుతున్నారు.

## 'మగధీర'కు 13 ఏళ్లు

పాన్‌ఇండియా మూవీ దర్శకుడు రాజమౌళి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కాంబినేషన్‌లో వచ్చిన 'మగధీర' ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇండియన్ సినిమాలో అప్పట్లో నూతన రికార్డులను క్రియేట్ చేసింది.. ఈ చిత్రానికి నేటికి 14 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. 2009లో సరిగ్గా



ఆగస్టు 1న ఈచిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైంది. అభిమానులు, సినీ ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈచిత్రాన్ని రాజమౌళి తెరకెక్కించారు. విశేషం ఏంటంటే ఈచిత్రం మొదటి షో పూర్తకాకుండానే ప్రభంజనం సృష్టించింది.. రామ్‌చరణ్ డైలాగులు ఇండస్ట్రీలో కొత్త ఊపు తెచ్చిపెట్టాయి. కోట్లాది మంది అభిమానులను ఈ చిత్రం ఉర్రూతలూగించింది..

## లాల్ సింగ్ చద్దా' థీమ్ పోస్టర్



మెగాస్టార్ చిరంజీవి సమర్పణ (తెలుగు)లో వయాకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్, అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై అమీర్‌ఖాన్, కరీనా కపూర్, అక్కినేని నాగచైతన్య నటీనటులుగా అద్వైత్ చందన్ దర్శకత్వంలో అమీర్‌ఖాన్, కిరణ్‌రావు, జ్యోతి దేశ్‌పాండే, అజిత్ అంధారే సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లాల్ సింగ్ చద్దా...ఈసినిమాకోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తు న్నారు.. నాగచైతన్య బాలరాజుగా కీలకపాత్రలో అమీర్‌ఖాన్‌తో కలిసి సైనికుడిగా కన్పిస్తున్నారు.. తెలుగులో ఈసినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తుండటం విశేషం... అన్నికార్య క్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తాజాగా ఈసినిమాకు సంబంధించి థీమ్ పోస్టర్‌ను విడుదల చేశారు.. మనం కథలోనేనా, కథే మనలోనా, ఏంటో ఈ విచిత్రం అనే పదాలుతో రూపొందిన ఈ పోస్టర్ ప్రేక్షకవర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

## గొప్ప సినిమా చేసే అవకాశం ఇచ్చారు: దర్శకుడు వశిష్ట్

నందమూరి కళ్యాణ్‌రామ్ టైటిల్ పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం బింబిసార.. వశిష్ట్ దర్శకత్వంలోఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై హరికృష్ణ.కె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 5న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు వశిష్ట్ మీడియాతో మాట్లాడారు. కథంతా ఓ ఫార్మాట్‌లోకి వచ్చిన తర్వాత కళ్యాణ్‌గారికి మిమ్మల్ని ఓ సారి కలవాలని అనుకుంటున్నాను.. అంటూమెసేజ్ పంపాను.. పటాస్ సినిమా నుంచి ఆయనతో ట్రావెల్ ఉంది.. మెసేజ్ చూసుకున్న ఆయన కలిశారు.. నేను చెప్పిన పాయింట్ బాగా నచ్చింది..రెండు మూడు రోజుల్లో కలుద్దామని అన్నారు. అపుడు నిర్మాత హరిగారికి కథ నెరేట్ చేశాను.. ఆయనకు నచ్చింది. తర్వాత సినిమా ఎలా ముందుకెళ్లిందనేది అందరికీ తెలిసిందే.. తొలి సినిమాకు డైరెక్టు చేసినా నా సబ్జెక్టుపై నమ్మకం.. దాన్నే కళ్యాణ్‌గారు హరిగారు నమ్మారు. బింబిసార వంటి గొప్ప అవకాశాన్ని ఇచ్చారు.. వారు నాకు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోకవటానికి ఎంత కష్టపడాలో అంతా కష్టపడ్డాను.. నాకు టీం కూడ బాగా సపోర్ట్‌చేసింది.. కెమెరామెన్ చోటాగారు, ఆర్ట్‌డైరెక్టర్ కిరణ్‌గారు, ఫైట్‌మాస్టర్‌ఇలా అందరి సపోర్ట్‌తో సినిమాను అనుకున్న సమయంలో పూర్తిచేయగలిగాం.. నాకు ముందు నుంచి డైరెక్షన్ అంటేనే ఇష్టం.. అయితే మధ్యలో ప్రేమలేఖ రాశా అనేసినిమాలో హీరోగా నటించాను.. అయితే ఆసినిమా రిలీజ్ కాలేదు. చివరకు నాకు వచ్చిన, నచ్చిన పని చేసుకోవటం ఉత్తమం అన్పించింది.. దాంతో మళ్లీ దర్శకత్వ శాఖ వైపు అడుగు వేశాను.. బింబిసారుడు అనే రాజు 500 సంవత్సరాలకు ముందు పరిపాలించిన రాజు. ఆయంకు సంబంధించిన వివరాలేవీ తెలియదు.. కాబట్టి నేను కొత్తగా నేర్చుకుంటూ దాన్ని తెరకెక్కించే ప్రయత్నం చేశాను.. ఓ రకంగా చెప్పాలంటే నేను ప్రతిరోజు టైమ్ ట్రావెల్ చేసినట్టు నాకు అన్పించేది.. బింబిసారుడికి సంబంధించిన త్రిగర్తల అనే సామ్రాజ్యాన్ని క్రియేట్ చేశాం.. కీరవాణిగారినే మ్యూజిక్ డైరెక్టర్ అనుకున్నాం.. అఇయతే ఆయన బిజీగా ఉన్నారు.. దీంతో ఆయన్ని కలవలేదు.. అపుడు చిరంతన్ భట్‌గారిని అనుకున్నాం.. ఎందుకంటే అప్పటికే ఆయన ఈ టైప్ ఆఫ్ మూవీ గౌతమీపుత్ర శాతకర్ణని చేసి ఉన్నారు. సీనియర్ ఎన్టీఆర్ నుంచి ఇప్పటిదాకా చాలా మంది హీరోలు రాజుల పాత్రల్లో మనల్ని అలరిం చారు.. వారికి దగ్గర పోలికల్లో మన సినిమాలో హీరోలుక్ ఉండకూడదని అన్పించింది.. ఆ సమయంలో మా డిజైనర్ రాము కొన్ని స్కెచెస్ ఇచ్చారు.. అందులో ఇప్పటి లుక్ అందరికీ నచ్చింది.సినిమాలో సిజికి ఎక్కువ ప్రాధాన్యం ఉంది.. దీంతో సినిమాకు సమయం పట్టింది.. బింబిసార చిత్రాన్ని రెండు భాగాలుగా చూపించ బోతున్నాం.. ఇందులో పాత్రలన్నింటికీ ప్రాధాన్యత ఉంటుంది.. కాబట్టి అన్నింటినీ ఓ సినిమా లోనే చూపించలేం.. కాబట్టి రెండు భాగాలు చేయాలని అనుకుం టున్నాం.. తదుపరి బింబిసార 2 ఉంటుంది. బింబిసారుడు అనే క్యారెక్టర్ ఓ సూపర్ మ్యాన్‌లాంటి క్యారెక్టర్ దీన్ని 3,4 భాగాలుగా కూడ చూపించవచ్చు



## 'డై హార్డ్ ఫ్యాన్' నుంచి సాంగ్



శ్రీహాస్ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై శివ ఆలపాటి, ప్రియాంక శర్మ జోడీగా నటించిన చిత్రం 'డై హార్డ్ ఫ్యాన్స్' యంగ్ డైరెక్టర్ అభిరామ్ ఎం. ఈచిత్రాన్ని తెరకెక్కిస్తుననఆనరు. ఈచిత్రాన్ని చంద్రప్రియ సుబుద్ది నిర్మిస్తున్నారు. కాగా హీరోయిన్లకు కూడ అభిమానులు చాలా మంది ఉంటారు ఈసినిమాలో నటించే హీరోయిన్లు అంటే యూత్‌లో ఎంత క్రేజ్ ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు.. అలాంటి ఓ అభిమాని తను అభిమానించే హీరోయిన్‌ను కలవాలనుకుంటాడు.. అనుకోకుండా హీరోయిన్‌ను కలిస్తే ఆ రాత్రి ఏంజరిగిందనేది? ఈచిత్రం ముఖ్యకథాంశంగా ఉంటుంది. ఈచిత్రానికి మధు పొన్నాస్ సంగీతం అందిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి 'అరెరే.. కుదురే లేదే .. అనే పాటను విడుదల చేశారు.. హరిచరణ్ ఆలపిం చగా, లక్ష్మీ ప్రియాంక సాహిత్యం అందించారు. ఈ పాట ఎంతో వినసొంపుగా ఉంది.. ఈచిత్రంలో షకలక శంకర్, రాజీవ్ కనకాల, నోయల్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం ఈ ఆగస్టులోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సిద్ధమవుతోంది.

## సీనియర్ హాస్యనటుడు సారధి మృతి

ప్రముఖ హాస్యనటుడు కడలి జయసారధి (83) కన్నుమూశారు. గత నెలరోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలపై చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.. జయసారధి 1960లో సీతారామ కళ్యా ణం చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యారు.. ఈచిత్రంలో ఆయన నలకూబరునిగా నటించారు.. పలు చిత్రాల్లో ఎన్నో హాస్యపాత్రల్లో తెలుగు ప్రేక్షకులను మెప్పించారాయన.. దాదాపు 372 తెలుగు సినిమాల్లో వివిధ పాత్రల్లో మెప్పించారు.. తెలుగుచిత్ర సీమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలించటంలో సారధి ఒకింత క్రియా శీలకంగా వ్యవహరించారు.. మూవీ ఆర్టిస్ట్స్ అసోయేషన్ (మా) వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికుల సంస్థకు వ్యవస్థాపక కోశాధికారిగా పనిచేశారు.. అంతేకాదు రంగస్థల రంగానికి కూడ ఆయన వంతు సేవ చేశారు.. బుష్యేంద్రమణి, స్థానం నరసింహారావు, రేలంగి వెంట్రామయ్య, బి.పద్మనాభం వంటి లెజెండరీ నటులతో కలిసి నాటకాల్లో పలు వేషాలు ధరించారు. నందమూరి తారక రామారావు, దర్శకత్వంలో వచ్చిన సీతారామ కళ్యా ణం, సినిమాలో నలకూబరునిగా తొలిసారిగా చిత్రరంగ ప్రవేశం చేశారు.. నటుడిగానే కాకుండా విజయవంతమైన పలు చిత్రాలకు నిర్మాతగా కూడ వ్యవహరించారు. 'ధర్మాత్ముడు', అగ్గిరాజు, శ్రీరామ చంద్రుడు చిత్రాలను నిర్మించారు.. అంతేకాదు నవత కృష్ణంరాజు నిర్మించి జమిందార్ గారి అమ్మాయి, పంతులమ్మ, అమెరికా అమ్మాయి, ఇంటింటి రామాయణం , ఓఇంటి బాగోతం, వంటి చిత్రా మ్యూజిక్ సిట్టింగ్స్ అన్నీసారధి చూసుకున్నారు.. కృష్ణంరాజుతో ఉన్న సాన్నిహిత్యంతో గోపీ కృష్ణా మూవీస్ బ్యానర్‌లో రూపొందిన చిత్రాలకు సారధి సాంకేతికంగా పలు పనులుచూసుకునేవారు. ఇదిలా ఉండగా చిత్రపురికాలనీ నిర్మాణంలో సారధి కీలకపాత్ర పోషించారు.. సారధి మృతిపట్ల ఇండ్రస్టీకి చెందిన పలువురు ప్రముఖులు, ఆయన సహచరులు సంతాపం వ్యక్తంచేశారు.





## అనన్యపాండే.. నవరసాల సోయగాలు



బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే.. తెలుగులో 'లైగర్'మూవీ ద్వారా ఎంట్రీ కాబోతోంది.. సోషల్‌మీడియాలో ఒకింత యాక్టివ్‌గా నే ఉంటూ వస్తోంది.. తాజాగా ఒక ఫొటో పోస్ట్‌చేసింది.. అందులో విభిన్న భావాలను పలి కిస్తూ అందాలొలికించింది.. నవరసాలు ఫార్మాట్‌లో ఉన్న ఈ ఫొటో సోషల్ మీడియాలో వైలర్‌గా మారింది..సోషల్‌మీడియాలో రోజురోజుకీ ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది..





# నాగ పంచమి విశిష్టత



శాస్త్రాల ప్రకారం.. నాగపంచమి నాడు ఉపవాసం చేయాలి. అలాగే నాగ మంత్రాన్ని జపించాలి. ఇలా చేయడం వల్ల రాహు, కేతు దోషాల నుంచి విముక్తి లభిస్తుంది. హిందూ సంప్రదాయాల్లో నాగ పంచమి పండగకు ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత ఉంది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటారు. నాగపంచమి రోజు మహిళలు నాగదేవత ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తుంటారు. పుట్టలో పాటు పోస్తుంటారు. నాగపంచమి ప్రాముఖ్యతను అనేక గ్రంథాల్లో కూడా వివరించారు. జ్యోతిష్యం దృష్ట్యా కూడా ఈ రోజులకు ఎంతో ప్రత్యేకత ఉంది. నాగపంచమి రోజున పూజలు చేస్తే. కాలసర్ప దోషం తొలగిపోతుందని పురాణాల్లో చెప్పారు. జాతకంలో కాల సర్పదోషం, రాహు దోషాలు ఉన్నవారు. నాగపంచమి రోజు శివాలయానికి వెళ్లి రుద్రాభిషేకం చేస్తారు. శివుడికి అభిషేకం చేసిన తర్వాత.. నాగదేవతను పూజిస్తే.. జీవితంలో అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. పురాణాల ప్రకారం. నాగపంచమి కథ కృష్ణుడితో ముడిపడి ఉంది. శ్రీకృష్ణుడు తన స్నేహితులతో కలిసి బంతి ఆట ఆడుకుంటుండగా.. బంతి నదిలో పడింది. ఐతే ఆ నదిలో కాళీయనాగ్ ఉంటాడు. ఆ విషయం తెలియక శ్రీకృష్ణుడు బంతి కోసం నదిలోకి దూకుతాడు. నదిలోకి వచ్చిన కృష్ణుడిపై కాళీయ నాగుదాడిచేస్తుంది. కానీ శ్రీకృష్ణుడు దానిని ఎదుర్కొని గట్టి గుణపాఠం చెబుతాడు. ఆ తర్వాత కాళీయనాడు శ్రీకృష్ణుడికి క్షమాపణలు చెప్పింది. ఇకపై ఎవరికీ హాని చేయబనని హామీ ఇస్తుంది. కాళీయ నాగుపై కృష్ణుడు సాధించిన విజయాన్ని నాగపంచమిగా జరుపుకుంటారు. స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను పరమ శివుడు కూడా వివరించాడు ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమని అడుగుతాడట. తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ఆదిశేషుడు కోరుకుంటాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన విష్ణుదేవుడు శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారట. అప్పటి నుంచీ శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటున్నారు.

ఆధ్యాత్మికం

# భారతీయ ఆహార వ్యవస్థపై అవగాహన

ద వరల్డ్స్ 50 బెస్ట్.. ప్రపంచవ్యాప్త రుచికరమైన ఆహారపదార్థాలు, ఉత్తమ రెస్టరెంట్లు, చెఫ్‌లను పరిచయం చేసే సంస్థ. ఇంగ్లాండ్‌కు చెందిన ఈ సంస్థ రెండు దశాబ్దాలుగా ఉత్తమ చెఫ్‌లు, రెస్టరెంట్లను ఎంపిక చేసి అవార్డులనూ అందజేస్తుంది. ఈ ఏడాది '50 నెక్ట్స్: క్లాస్ ఆఫ్ 2022' పేరుతో గ్యాస్ట్రనమీ (ఆహార అధ్యయన శాస్త్రం)లో వ్యవసాయం, టెక్నాలజీ, సామాజిక సేవ, సృజనాత్మకత.. ఇలా ఆహారపరంగా పలు విభాగాల్లో సేవలందిస్తున్న వారిని ఎంపిక చేసింది. మనదేశం నుంచి అయిదుగురు ఎంపికకాగా నలుగురు అమ్మాయిలే! వారెవరో తెలుసుకుందాం..





**తొక్కలతో శుభ్రమైన నీరు : రిషా...** ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నీటి కాలుష్యం కూడా ఒకటి. దీనికి సహజ మార్గంలో పరిష్కారం చూపాలనుకుంది డాక్టర్ రిషా జాస్మిన్ నాతన్. ఈమెది ఢిల్లీ, న్యూజిలాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఒటాగోలో టాక్సికాలజీ నుంచి పిహెచ్‌డి చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నీటి నుంచి రసాయనాలు, మలినాలను తొలగించడం పెద్ద సమస్యగా ఉండటం గమనించింది. దీనికి తక్కువ ఖర్చుతో పరిష్కారం చూపడంపై పరిశోధన మొదలుపెట్టింది. దేశానికి తిరిగొచ్చాక ఉత్తర్‌ప్రదేశ్‌లోని గల్గోతియా యూనివర్సిటీలో ఫోరెన్సిక్ సైన్స్ తొలగించే పద్ధతిని గమనించింది. దాని స్ఫూర్తితో పండ్లు, కూరగాయల తొక్కలను 'గ్రతన్ ఫిల్టర్‌గా ఉపయోగించి స్వచ్ఛంగా మార్చింది. దీని ద్వారా ఎన్నో లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందుతుండటమే కాకుండా.. రోజూ వృథాగా పారేసే ఈ తొక్కల ద్వారా ఏర్పడే కాలుష్యానికి సమాధానం దొరికిట్లైంది ఇదే ఈమెకు ఈ జాబితాలో చోటు దక్కించుకునేలా చేసింది. 'నా పరిజ్ఞానంతో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ప్రపంచం ఏర్పడేలా సాయపడాల్నదే నా కోరిక అంటుంది 34 ఏళ్ల రిషా.

**ఆహార భద్రత : నిధి..** ఓవైపు వృథా అవుతున్న ఆహారం.. మరోవైపు తిండిలేక అల్లాడుతున్న ప్రజలు. వీరికి సాయమందించాలనుకుంది నిధి పంత్. పుట్టింది హిమాలయాల్లోని రైతు కుటుంబంలో పెరిగింది ముంబయిలో, అమ్మానాన్న సైంటిస్టులు. చిన్నతనం నుంచీ సమాజసేవపై ఆసక్తి. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన వారికి తోచిన సాయం చేస్తుంది. ఓసారి ఈ క్రమంలో వరద బాధితుల పల్లెల్లో పర్యటిస్తున్నప్పుడు ఆకలి కోసం అలమటిస్తున్న వారినీ, పట్టణంలో వృథా అవుతున్న ఆహారాన్నీ చూసింది. రెంటికీ పరిష్కారంగా ఎస్ 4ఎస్ (సైన్స్ ఫర్ సొసైటీ) టెక్నాలజీస్‌ను ప్రారంభించింది. ఈమె కెమికల్ టెక్నాలజీ గ్రాడ్యుయేట్. తన పరిజ్ఞానంతో సోలార్‌తో నడిచే ఫుడ్ డీహైడ్రేటర్‌ను రూపొందించింది. ఇది పంట, ఆహారం పదార్థాల్లోని తేమను తొలగించి, రసాయనాల అవసరం లేకుండానే ఏడాదిపాటు నిల్వ ఉండేలా చేస్తుంది. వీటిని సొంత భూముల్లేని మహిళా రైతులకు అందిస్తోంది. వాళ్లకి మార్కెటింగ్ ఫైనాన్స్ పరంగా శిక్షణనీ ఇస్తోంది. దీనికిగానూ జాతీయస్థాయిలో పలు అవార్డులనూ అందుకుంది.

ప్రస్తుతం ఈమె 1200 మందికి రైతులతో, 800 మంది స్వయం ఉపాధి మహిళలతో కలిసి పనిచేస్తోంది. తన సంస్థ ద్వారా వాళ్ల ఉత్పత్తులను నెస్లే, యూనీలివర్ వంటి సంస్థలకు సరఫరా చేస్తోంది. 'ఆకలితో అలమటిస్తున్న వాళ్లు ఉన్నప్పుడు ఆహారం అందుబాటులో ఉండీ, వాళ్లకి అందించలేకపోగా వృథా అవుతోంటే మనసు తట్టుకోలేదు. దాన్ని అరికట్టడానికి నేను చేసిన ప్రయత్నం వేలమందికి ఉపాధిగా మారడం సంతోషం' అంటుందీ 29 ఏళ్ల అమ్మాయి.



**చార్చా వేదిక : అనూష, ఎలిజబెత్...** చిన్నప్పుడు మేంవాటిని తినేవాళ్లం' ఇంట్లో బామ్మలు, తాతల నుంచి ఈ మాట ఎన్నిసార్లు వినుంటాం. ఇప్పుడని తినడం లేదేం? మన శరీరానికి తగిన పోషకాలు అందుతున్నాయా? ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు. కనుమరుగవుతున్న కొన్ని పదార్థాలు, కొత్త వస్తున్న పాలసీలు.. ఆహారపరంగా వస్తున్న మార్పులన్నింటినీ ఒక వేదికగా అందిస్తున్నారు 30 ఏళ్ల అనూష మూర్తి, 29 ఏళ్ల ఎలిజబెత్ యోర్కే. వృతిపరంగా అనూష ఇంజినీర్, ఆరోగ్య ఆహారాన్ని సిద్ధం చేసిచ్చే రోబోని రూపొందిస్తోంది. ఎలిజబెత్ చెఫ్ బెంగళూరుకు చెందిన ఈ ఇద్దరూ ఆహారప్రియులు. 2018లో ఇటలీలో ఓ ఫుడ్ ఇన్నవేషన్ ప్రోగ్రామ్‌లో కలిశారు. బోలెడు విషయాలు వాళ్లిద్దరి మధ్యా చర్చకు వచ్చేవి. ప్రతిదీ ఆహారం చుట్టూనే తిరిగేది. దీంతో ఏదైనా చేయాలనుకుని 'ఎడిబుల్ ఇష్యూస్'ను ప్రారంభించారు. ఇదో ఆన్‌లైన్ వేదిక. ప్రపంచవ్యాప్తంగా ఆహారానికి సంబంధించిన సమాచారమంతా ఇక్కడ క్రోడీకరించి పెడతారు. వారం, నెలకోసారి వీటిపై చర్చ కూడా నిర్వహిస్తుంటారు. విద్యార్థులు, రాజకీయ నాయకులు, రెస్టరెంట్ యజమానులు.. ప్రతి ఒక్కరూ దీనిలో పాల్గొంటారు. సమస్యలపై చర్చిస్తుంటారు. అనారోగ్యాన్ని కలిగించే వాటిపై అవగాహననీ కలిగిస్తుంటారు. 'అందరినీ ఒక్కచోట చేర్చడం వెనక ఉద్దేశం మన, తర్వాతి తరాల భవిష్యత్‌ను గుర్తుచేయడం మరిచిపోతున్న ఆహార మూలాలు, భారతీయ ఆహార వ్యవస్థపై అవగాహన కల్పించడమే' అని చెబుతున్నారీ స్నేహితులు. ❏

# బరువు తగ్గాలా.. ఇవి తినండి !

**బరువు తగ్గాలంటే నోరు కట్టేసుకోవడం ఒకటే మార్గం అనుకుంటారు చాలామంది. కానీ ఈ పదార్థాలు తింటే కూడా అది సాధ్యమే అంటున్నారు పోషకాహార నిపుణులు.. అవేంటంటే..**



**బ్లాక్ బీన్స్..** వీటిలో బోలెడు పీచు ఉంటుంది. వీటిని తింటే పొట్ట నిండిన భావన కలిగి చాలా సేపటి వరకు ఆకలి వేయదు. ఈ బీన్స్ హానికార ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను అయిదు శాతం తగ్గిస్తాయట.

**మిరియాలు..** వీటిలోని పెపరైన్ అనే పదార్థం కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా అడ్డుకుంటుంది. ఇది శరీరంలోని కొలె స్ట్రాల్, పొట్టా రెండింటినీ తగ్గిస్తుంది.



**పాలకూర..** ఐరన్ అధికంగా ఉండే ఈ ఆకుకూరను గుడ్డుతో కలిపి ఆమ్లెట్‌లా తీసుకుని చూడండి. పోషకాలూ అందుతాయి. బరువూ నియంత్రణలో ఉంటుంది. మరింకేం వీఇని ప్రయత్నించి చూడండి.

**కొబ్బరి నూనె..** దీనిలోని కొవ్వులు బరువును నియంత్రిస్తాయి. ఈ నూనెను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ పెరగదు. ఆరోగ్యమూ బాగుంటుంది.

**బెల్ పెప్పర్..** విటమిన్-సి దండిగా ఉంటుంది. ఇది కొవ్వును కరిగించడంలో సాయ పడి పిండి పదార్థా లను శక్తిగా మారుస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. ❏

# అందంగా మెరిసిపోవాలంటే..

ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ **సమస్యలు ఉత్పన్నమవు తాయి. రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలో ఆక్సిజన్ సరఫరా శాతం క్రమంగా పెరుగుతుంది. శరీరంలోని హానికారక పదార్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. ఫలితంగా చర్మం లోలోపలి నుంచే నిగారింపును సంతరించుకుంటుంది. అని సూచిస్తున్నారు సౌందర్య నిపుణులు.. మరి వారు సూచిస్తున్నట్లు రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచుకుని, అందంగా మెరిసిపోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..**



**వ్యాయామం చేయండి..** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యాన్ని సంరక్షించుకోవచ్చు. వ్యాయామాలు చేయడం వల్ల హృదయ స్పందనల రేటు పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో రక్త ప్రసరణ బాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటె న్సిటీ ఇంటర్వల్‌ట్రెనింగ్.. లాంటి వ్యాయామాలను వారంలో 5 రోజుల చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగవుతుంది.

**ఫ్లూయిడ్ ఎక్కువగా తీసుకోవాలి.** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన పద్ధతుల్లో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతుం టారు. శరీరం లో నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరిగిపోతాయి. ఈ ప్రభావం కచ్చితంగా చర్మంపై పడుతుంది. కాబట్టి ఎప్పటికప్పుడు శరీరంలో తగినంత నీటి స్థాయిలు ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ క్రమంలో మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్‌జ్యూస్‌లను తీసుకున్నా మంచి ఫలితముంటుంది.

**హెల్దీ ఫుడ్స్...** చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థా లను ఆహారంగా తీసుకోక పోవడం ఎంతో ఉత్కమం. వీటి స్థానంలో ఆకుపచ్చని కూరగాయలు, సిట్రస్ పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతో పాటు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

**ఫేషియల్ మసాజ్...** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్‌ల వల్ల కూడా చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్‌ల వల్ల ముఖం, చర్మంపై ఉండే లింఫ్ గ్రంథులపై మర్దన జరిగి ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజై కనీసం 10-15 నిమిషాల పాటు ఇలా ఫేషియల్ మసాజ్ చేసుకుంటే కొద్ది రోజుల్లోనే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మసాజ్ కోసం జేడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడచ్చు. ఆ అలవాట్లను దూరం చేసుకోండి... స్మోకింగ్, మధ్యపానం లాంటి అల వాట్లు ఉన్నవారు వీలైనంతవరకు వాటికి దూరంగా ఉండడం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రత్యేకించి పొగాకు సంబంధిత పదార్థాలు రక్త



ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా రక్తపోటు, గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది. ❏

# నూడుల్స్ సూప్

**కావలసినవి :** నూడుల్స్- 150 గ్రాములు, తరిగిన ఉల్లిపాయలు-పావు కప్పు, బీన్స్-ఐదారు, క్యారెట్-ఒకటి, క్యాబేజీ తురుము-పావు కప్పు, స్ప్రింగ్ ఆనియన్స్-రెండు (గార్నిష్ కోసం), కొత్తిమీర-ఒక కట్ట, స్వీట్ చిల్లీసాస్-మూడు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, సోయాసాస్-రెండు టీస్పూన్లు, నూనె-రెండు టీస్పూన్లు, జీలకర్ర పొడి-అర టీస్పూన్, గరం మసాలా-పావు టీస్పూన్, ఉప్పు-రుచికి తగినంత, కూరగాయల రసం- నాలుగు కప్పులు.

**తయారీ విధానం :** ముందుగా నూడుల్స్‌ని ఉడికించి పక్కన పెట్టుకోవాలి. బీన్స్, క్యారెట్, కొత్తిమీరను తరిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై వెడల్పాటి పాన్ పెట్టి నూనెవేసి వేడి అయ్యాక తరిగిన ఉల్లిపాయలు, దంచిన వెల్లుల్లి వేసి వేయించాలి. ఉల్లిపాయలు వేగిన



తరువాత కట్‌చేసి పెట్టుకున్న బీన్స్, క్యారెట్, క్యాబేజీ తురుము వేసి తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. కాసేపు ఉడికిన తరువాత గరంమసాల, స్వీట్ చిల్లీసాస్, సోయా సాస్ వేసి కలియబెట్టుకోవాలి. ఇప్పుడు కూరగాయల రసం పోయాలి, చిన్నమంటపై ఐదు నిమిషాలు మరిగించాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కలుపుకోవచ్చు. తరువాత తరిగిన కొత్తిమీర వేసి మరో ఐదు నిమిషాలు మరిగించాలి. చివరగా నూడుల్స్ వేసి, జీలకర పొడి వేసి కలియబెట్టుకోవలి. చిన్న మంటపై రెండరు, మూడు నిమిషాలు ఉంచి దింపు కోవాలి. స్ప్రింగ్ ఆనియన్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❏

## చెలి చిట్కా


వంటకాల తయారీకి బ్రెడ్ పొడి అందుబాటులో లేనప్పుడు కార్న్‌ఫ్లేక్స్ పొడి చేసి ఉపయోగించుకోవచ్చు.



# గర్భిణులకు ఎబిసి జ్యూస్..

గర్భిణులకు ఆరోనెల వచ్చేదంటే ఆకలి తీరేలా ఆహారం తీసుకుంటారు. పోషకాలకూ పెద్దపీట వేస్తారు. అయినా అప్పుడప్పుడు నీరసించి పోతుంటారు. ఇలాకాకుండా ఉండాలన్నా తక్షణ శక్తినివ్వాలన్నా ఎబిసి జ్యూస్ సరైనది అంటునా న్రు నిపుణులు. ఇది శక్తినే కాదు, శరీరంలోని మలినాలను బయటకు పంపి ఆరోగ్యాన్ని, సౌందర్యాన్నీ పెంపొంది స్తుందని సూచిస్తున్నారు. డీటాక్సి నింగ్ డ్రింక్ అని పిలిచే ఈ జ్యూస్ తయారీకి.. ముందుగా రెండు యాపిల్స్, క్యారెట్లు, ఒక బీట్‌రూట్ తీసుకుని చిన్న ముక్కలుగా తరిగి మిక్సీలో వేసుకోవాలి. మెత్తగా అయిన ఈ మిశ్రమానికి ఒక బీట్‌రూట్ తీసుకుని చిన్న ముక్కలుగా తరిగి మిక్సీలో వేసుకోవాలి. మెత్తగా అయిన ఈ మిశ్రమానికి ఒక కాయ నారింజ రసం, అరచెక్క నిమ్మరసం, అర చెంచా అల్లం రసం, చెంచా మిరి యాలపొడి వేసి మరోసారి మిక్సీపట్టాలి. ఇలా తయారైన ఎబిసి జ్యూస్‌ను ఒక గ్లాసులోకి తీసు కొని నాలుగు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చాలు.

**ప్రయోజనాలు..** పోషకాలగనిగా చెప్పే ఈ జ్యూస్‌లో ఎబిసిఇకె విటమిన్లు, ఫోలేట్, నియాసిన్, జింక్, కాపర్, పొటాషి యం, మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని మలినాలను బయటకు పంపి వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ఈ జ్యూస్ గర్భిణులకు సరైన పోషకాలను సమయానికి అందిస్తుంది. గర్భస్థ శిశువు ఎదుగుదల ఆరోగ్యంగా ఉండేలా పరిరక్షిస్తుంది. చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. ఇందులోని పీచు జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేసి, అధిక బరువు సమస్య రాకుండా నివారిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గస్తుంది. రక్తపోటును అదుపు చేస్తుంది. ఒక గ్లాసు జ్యూస్ తీసుకుంటే చాలు, శరీరానికి కావాల్సిన కెలోరీలను అందిస్తుంది. వయసు పైబడే ఛాయలను త్వరగా దరికి రానీయదు. శిరోరానికి కావాల్సిన కెలోరీలను అందిస్తుంది. వయసు పైబడే ఛాయలను త్వరగా దరికి రానీయదు. శిరోజాలు రాలే సమస్యను పోగొట్టి ఒత్తైన జుట్టు పెరి గేలా చేస్తుంది. నేత్ర సంబంధిత సమస్యలకూ దూరంగా ఉండొచ్చు. ❏



# బంధానికి 'బ్రేక్' ఇవ్వకండి..

**జీవితంలో మన సుఖ దుఃఖాల్లో పాలుపంచుకొనేవారు ఉంటే అంతకు మించిన అనందం ఏముంటుంది?** అది కుటుంబ సభ్యులైనా.. స్నేహితులైనా సరే.. మన గురించి ఆలోచించి.. కష్టాల్లో మనకు అండగా నిలబడేవారున్నట్లైతే అంతకు మించి మనం సంపాదించుకోగలిగిన ఆస్తి ఏముంటుంది? మనకు కలిగిన సంతోషాన్ని ఇతరులతో పంచుకొన్నప్పుడే అది రెట్టింపవుతుంది. అందుకే మన జీవితంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులు ఓ భాగంగా ఉంటారు. అయితే వారందరితోనూ చక్కటి అనుబంధాన్ని కొనసాగించాలంటే కాస్త శ్రమ పడాల్సిందే.

- విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ మనల్ని ప్రేమించే వ్యక్తులతో ఎంతో కొంత సమయం గడపడానికి ప్రయత్నించాలి.
- అలాగే ఇద్దరి మధ్య ఏర్పడిన బంధం స్నేహమైనా.. ప్రేమైనా.. కొన్ని కొన్ని సందర్భాల్లో గొడవలు రావడం సహజం. కాబట్టి వాటిని తెగేవరకు లాగకుండా.. మనలోని ఆహాన్ని పక్కనపెట్టి ఇద్దరి మధ్య ఏర్పడిన సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.
- మీ జీవితంలో భాగంగా ఉన్న ప్రతి ఒక్కరితోనూ ఎంతో కొంత సమయం గడుపుతూ ఉండండి. వారు మీకు దూరంగా ఉన్నప్పటికీ వారానికోసారి ఫోన్‌లోనైనా మాట్లాడటానికి ప్రయత్నించండి. అప్పుడే బంధాలు బలపడతాయి.



ఎప్పుడైనా సరే.. ఒక బంధానికి బ్రేక్ పడిందంటే మళ్లీ కొనసాగించడం అంత ఈజీ కాదు! అందుకే మీ జీవితంలో విలువైన బంధాలను పదిలంగా కాపాడుకోండి. ❏

# రెండో టి20 మూడున్నర గంటలు ఆలస్యం

## టీమిండియా ఆటగాళ్ల లగేజి రాకపోవడమే కారణం



**పోర్టావుప్రిన్స్:** భారత్ వెస్టిండీస్‌మధ్య జరగాల్సిన రెండో టి20 మ్యాచ్ అసలు సమయానికి కాకుండా మూడున్నర గంటలపాటు ఆలస్యంగా ప్రారంభం అవయింది. దీనితో రాత్రి ఎనిమిది గంటలకు మ్యాచ్‌ప్రారంభించాల్సి ఉండగా మ్యాచ్‌కి కొన్ని నిమిషాలముందు టైమింగ్స్‌ని మార్చినట్లు వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. విండీస్‌బోర్డు ప్రకారంచూస్తే మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10.30గంటలకు ప్రారంభం అయింది. ట్రినిడాడ్ వేదికగా శుక్రవారం రాత్రి తొలి టి20 మ్యాచ్ ఆడిన భారత్, వెస్టిండీస్ ఆటగాళ్లు రెండో టి20 కోసం సెయింట్ కిట్స్‌కు చేరుకున్నారు.

కానీ ఆటగాళ్లకు సంబంధించిన లగేజి కిట్‌బ్యాగ్‌లతోసహా మ్యాచ్‌ముందువరకూ వారికి చేరలేదు. దాంతో మ్యాచ్‌ని ఓ రెండుగంటలు లేటుగా ప్రారంభించాలని వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు నిర్ణయించింది. ఐదు టి20లు ఈ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా 1:0తో ఆధిక్యంలో కొనసాగుతుండగా ఈరోజు రాత్రి పది గంటలకు రెండో టి20 జరుగుతుంది. తర్వాత ఇదే వేదికగా మంగళవారం రాత్రి 8 గంటలకు మూడో టి20 కూడా నిర్వహిస్తారు. అనంతరం భారత్ వెస్టిండీస్ జట్లు యుఎస్‌లోని ఫ్లోరిడా వేదికగా చివరి రెండు టి20లను ఈనెల ఆరు, ఏడు తేదీల్లో ఆడనున్నాయి. కానీ ఇప్పటికీ ఇరుజట్లలోని కొంతమంది ఆటగాళ్లకి యుఎస్ ట్రావెల్ డాక్యుమెంట్స్‌రాలేదు. దాంతో రెండు చివరి టి20లు జరగడంపై అనుమానాలు అలుముకున్నాయి.

చివరికి రాత్రి పదిన్నరకు కూడా మ్యాచ్ ప్రారంభం అవుతుందా లేదా అన్న భావన నెలకొంది. చివరకు మూడున్నర గంటలు ఆలశ్యంగా ప్రారంభించారు. రాత్రి ఎనిమిది గంటలు అసలు టైమింగ్ అయితే రెండు గంటలు ఆలశ్యంగా అంటే పది గంటలకు వాయిదా వేసారు.

తిరిగి ఇంకా లగేజి రాకపోవడంతో మళ్లీ 11.30 గంటలకు ప్రారంభించాలనినిర్ణయించారు. అయినా కూడా లగేజి మాత్రం వారి చేతికి ఇంకా అదలేదని టీమిండియా మేనేజ్‌మెంట్ చెప్పింది. ఈ లగేజితోనే ఆటగాళ్ల కిట్స్‌కూడా ఉండటంతో మ్యాచ్ మూడున్నరగంటలకుపైగా ఆలశ్యంగా జరుగుతుందని వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. చివరకు 11.30 గంటలకు ప్రారంభం అయిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్‌ప్రారంభించింది.





## 73 కిలోల కేటగిరీలో వెయిట్ లిఫ్టర్

# అచింత షూలేకు 'స్వర్ణం'

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు పతకాల పంట కొనసాగుతోంది. ఒక్క వెయిట్‌లిఫ్టింగ్‌లోనే ఆరుపతకాలు సాధించారు. పురుషుల 73 కిలోల విభాగంలో 20 ఏళ్ల అచింత షూలీ పసిడిపతకం సాధించాడు. దీనితోభారత్ ఖాతాలో మూడో స్వర్ణం వచ్చిచేరింది. అచింతపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్, ప్రధాని నరేంద్రమోడీతోసహా పలువురు సోషల్‌మీడియాలో ఆతడిని ప్రశంసలతో ముంచెత్తారు. అచింత షూలీ తన పతకంతో ఈ దేశం గర్వపడేలా చేసాడని, కామన్వెల్త్ గేమ్స్‌లో మన త్రివర్ణపతాకాన్ని మరింత ఎత్తుకు ఎగరేసాడని, ఒక ప్రయత్నంలో విఫలం అయినా ఒత్తిడిని అధిగమించి సత్తా చాటాడని, నువ్వోఛాంపియన్ రికార్డు సాధించావ్ అని రాష్ట్రపతి ముర్మ్ అభినందించారు. ఒత్తిడి ఎదురయినా అచింత ప్రశాంతంగా ఉన్నాడని, ఈపతకం కోసం ఎంతో కష్టపడ్డాడని, భారత ఆటగాళ్లబృందం కామన్వెల్త్‌క్రీడలకు వెళ్లేముందు అందరితో నేను మాట్లాడానని తనకు తల్లి, అన్నల సహకారం ఎంతో ఉందని అచింత నాకు చెప్పాడన్నాడు. పతకం సాధించాడుకాబట్టే ఇక ఆతడు సినిమా చూసేందుకు సమయం దొరుకుతుందని ఛలోక్తి విసిరారు. భవిష్యత్తులో అచింత మరిన్ని విజయాలుసాధించాలని మోడీ ప్రశంసించారు. పతకం సాధించిన తర్వాత అచింత మీడియాతో మాట్లాడుతూ ఇదంత సులువుగా రాలేదని, రెండో సారి సరైన బరువు ఎత్తలేక విఫలం అయ్యానని, తర్వాతపోటీ మరింత కఠినం అయింది అయితే కోచ్‌నన్ను ప్రోత్సహించారని, శాయశక్తులా ప్రయత్నించి సాధించానని అనానడు. ఈ పతకం సాధించడం వెనుక నా తల్లి, అన్న కృషి ఎంతో ఉందని, నా అన్నయ్య నాకు ఎల్లప్పుడూ అండగా ఉన్నాడని, ఈస్వర్ణం ఆతడికే అంకితమని అచింత చెప్పాడు. పురుషుల 73 కిలోలవిబాగంలో అచింత పసిడిపతకం సాధించాడు. ఆదివారం అర్ధరాత్రి దాటినతర్వాత ముగిసిన పోటీలో ఈ బెంగాల్ లిఫ్టర్ మొత్తం 313 కిలోలు ఎత్తి స్వర్ణం సాధించాడు. దీనితో భారత్‌ఖాతాలో మరో పసిడిచేరింది. ఈపోటీల్లో ఇప్పటివరకూ మనకు ఆరుపతకాలురాగా వాటిలో మూడు స్వర్ణం, రెండు రజతం, ఒక కాంస్యపతకాలున్నాయి.

## మరో పతకం వైపు 'భారత్ లాన్‌బౌల్స్' టీమ్!



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్ 2022లో భారత్‌కి మరో పతకం ఖాయం అయింది. సోమవారం జరిగిన లాన్‌బౌల్స్ సెమీఫైనల్‌లో పోటీపడిన భారత మహిళల ఫోర్‌టీమ్ ఫైనల్‌కి చేరడం ద్వారా భారత్‌కి పతకం ఖాయంచేసింది. న్యూజిలాండ్‌తో ఉత్కంఠగా సాగిన ఈ సెమిఫైనల్‌లో భారత మహిళా టీమ్ 16:13 తేడాతో విజయం అందుకుని ఫైనల్స్‌కుచేరింది. ఈ ఫైనల్ మంగళవారం జరుగుతుంది. దక్షిణాఫ్రికాతో మంగళవారంజరిగే లాన్‌బౌల్స్ ఫైనల్‌లో లవ్లీజోబీ(లీడ్)భారత జట్టునుపర్యవేక్షిస్తున్నారు. పింకీ సెకండ్, నయాన్‌మౌని థర్డ్, రూపరాణి టిర్కీ స్కిప్‌గా పోటీపడుతున్నారు. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో లాన్‌బౌల్స్ ఈఎవంట్ ఫైనల్‌కు భారత్ జట్టుచేరడం ఇదే తొలిసారి. వాస్తవానికి ఈరోజు సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఆరంభంలోనే భారత్‌జట్టు 0:5తేడాతో వెనుకబడింది. కానీ ఆ తర్వాత పుంజుకుని 7:7తో సమంచేస్తూ ఒక్కసారిగా 10:7తో ఆధిక్యంలోకి దూసుకువెళ్లింది. కానీ ఎండ్14 టైమ్‌కి మళ్లీ న్యూజిలాండ్ 13:12తో పోటీలోకి వచ్చింది. దాంతోభారత్ టీమ్‌లో కొంత కంగారుకనిపించింది. కానీ చివరిలో టిర్కీ బ్రిలియంట్ షాట్‌తో భారత్‌ని 16:13తోఫైనల్‌కు చేర్చింది. ఇదే కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత పురుషుల లాన్‌బౌల్స్ టీమ్ క్వార్టర్‌ఫైనల్‌లోనే వెనుదిరింది. నార్తరన్ ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్లఓ 8:26తో భారత పురుషుల టీమ్ ఓటమి చవిచూసింది.



## ఆసియాకప్, టి20

# టోర్నీలకు వచ్చేస్తా

### బిసిసిఐ సెలక్టర్లకు కోహ్లీ సంకేతాలు

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ కోహ్లీ తన రీఎంట్రీపై క్లారిటీ ఇచ్చేసాడు. ఇంగ్లండ్ గడ్డపై జులైలో జరిగిన టెస్టు,వన్డే, టి20 సిరీస్‌లో ఘోరంగా విఫలం అయిన విరాట్‌కోహ్లీ తర్వాత వెస్టిండీస్, జింబాబ్వే పర్యటనలకు దూరం అయ్యాడు. ఆతనిపై సెలక్టర్లు వేటువేసారని కొందరు మాజీలు రుసరుసలాడుతుండగా వర్క్‌లోడ్ తగ్గించేందుకు రొటేషన్‌లోభాగంగానే ఆతనికి రెస్ట్ ఇచ్చామని సెలక్టర్లు వెల్లడించారు. కానీ వరుసగా వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టి20లు, జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్‌కి కోహ్లీ దూరంగా ఉండటంపై కొత్తసందేహాలు తెరపైకి వచ్చాయి. ఆగస్టు సెప్టెంబరులో ఆసియా కప్, అక్టోబరు నవంబరులో టి20 ప్రపంచకప్ 2022 జరగనుండటంతో పేలవఫామ్‌లో ఉన్న కోహ్లీని ఈ మెగా టోర్నీలకు ఎంపికచేస్తారా అన్న అనుమానాలున్నాయి. విండీస్‌టూర్‌కు దూరం అయిన కోహ్లీ పారిస్‌లో తన భార్య అనుష్కశర్మతోకలిసి ప్రస్తుతం ఎంజాయ్‌చేస్తున్నాడు. కొందరు మాజీలు కొన్నిరోజులు ఆటకు దూరంగా ఉండి మళ్లీఫ్రెష్‌మైండ్‌తో రావాలని చాలామంది సూచించారు. యుఎఇ వేదికగా ఈనెల 27నుంచి సెప్టెంబరు 11 వరకూ ఆసియాకప్ జరుగుతుంది. తర్వాత అక్టోబరు 16నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ ఆసీస్‌గడ్డపై ప్రారంభం అవుతుంది. ఈ రెండుమెగాటోర్నీల్లోనూ తాను ఆడతానని కోహ్లీ భారత సెలక్టర్లకు స్పష్టంచేసాడు. ఆసియాకప్ టీమ్ సెలక్షన్‌కి తానుఅందుబాటులో ఉంటానని భారత సెలక్టర్లకి కోహ్లీ సందేశం ఇచ్చాడు.

## రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో

# వెస్ట్ బెర్రీ విద్యార్థుల హవా



**భీమవరం, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో వెస్ట్ బెర్రీ విద్యార్థులు ఫెన్సింగ్ క్రీడలో రెండు స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకం సాధించారు. ఈ నెల 24న ఒంగోలులో జరిగిన అండర్ -12 ఫాయిల్ విభాగంలో మంతెన సమీక్ష, అండర్-10 ఫాయిల్ విభాగంలో నంబూరి శ్రేష్ట స్వర్ణపతకాలు సాధించగా, గొట్టుముక్కల కృతిక ప్రియ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్‌కుమార్, ప్రిన్సిపాల్ సత్యవోలు హేమావతి విద్యార్థినులను అభినందించి వీరు వచ్చేనెల 5న నాసిక్‌లో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కూడా రాణించాలని వారిని అభినందించారు.

# లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 1:** బలమైన కార్పొరేట్ ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే దారిలో నడిచాయి. దీంతో వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాలను సూచీలకు కలిసొచ్చింది. విమాన ఇంధనం, వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గడం కూడా మార్కెట్లకు ఊతమిచ్చాయి. సెన్సెక్స్ చివరికి 545.25 పాయింట్లు పెరిగి 58,115.50పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 181.80 పాయింట్లు పెరిగి 17,340.05 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. మారుతి



సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, ఐటిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్‌బ్యాంకు వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఎవరడీ ఇండస్ట్రీస్ తొలి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. నికర లాభం రూ.31.85 కోట్లుగా ఉండగా, ఆదాయం రూ.335 కోట్లుగా నమోదైంది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 12.2 శాతం పెరిగాయి. గత ఆరు నెలల్లో ఈ స్థాయి లాభాన్ని నమోదు చేయడం ఇదే కనబరచాయి. మరోవైపు జులై నెలలో రికార్డుస్థాయిలో జిఎస్‌టి వసూళ్లు, తయారీ కార్యకలాపాలు 8నెలల గరిష్టానికి చేరడం మొదటిసారి. మారుతి సుజుకి జులై నెల విక్రయాల్లో 8.3శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేర్లు సోమవారం 2.50శాతం పెరిగి రూ.8,981 వద్ద స్థిరపడింది.

# 5జి వేలంలో రూ.1.50 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** రెండ్రోజుల్లోనే ముగుస్తుందనుకున్న 5జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. జులై 26న ప్రారంభమైన వేలం ప్రక్రియ, సరిగ్గా వారం రోజుల పాటు జరిగింది. చివరి రోజు




నాలుగు రౌండ్ల బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1,50,173 కోట్ల విలువైన బిడ్లు దాఖలైనట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతేడాది విక్రయించిన 4జి వేలం కంటే రూ.77,815 కోట్లు దాదాపు రెట్టింపు కాగా, 2010లో నిర్వహించిన 3జి వేలంతో రూ.50,958 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం మూడు రెట్లు అధికం. ఈ వేలం ప్రక్రియలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో టాప్ బిడ్డర్‌గా నిలిచినట్లు తెలుస్తోంది. మరో టెలికం కంపెనీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ప్రైవేట్ టెలికం నెట్‌వర్క్ కోసం వేలంలో పాల్గొన్న అదానీ గ్రూప్ 26 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను దక్కించుకుంది. జియో, ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా సేవలందించేందుకు స్పెక్ట్రమ్ దక్కించుకోగా, వొడాఫోన్‌ఐడియా మాత్రం ఎంపిక చేసిన సర్కిళ్లలో స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఏ కంపెనీ ఎంత మేర స్పెక్ట్రమ్ కొనుగోలు చేసిందో వేలం డేటా మొత్తం సేకరించాక వెల్లడి కానుంది. మొత్తం 10 బ్యాండ్లలో 72 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రాన్ని కేంద్రం వేలానికి ఉంచిన సంగతివిదితమే. ఇందులో 600 ఎంహెచ్‌జెడ్, 800 ఎంహెచ్‌జెడ్, 2300 ఎంహెచ్‌జెడ్ బ్యాండ్లకు బిడ్లేవీ దాఖలు కాలేదు. 5జి బ్యాండైన 3300 ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్‌కు మాత్రం మూడింట రెండొంతుల బిడ్లువచ్చాయి. 2016, 2021లో రెండు సార్లు వేలానికి వచ్చినా బిడ్లకు నోచుకోని 700ఎంహెచ్‌జెడ్‌బ్యాండ్‌కు మాత్రం నాలుగో వంతు బిడ్లు దాఖలు అయ్యాయి. వేలం ప్రక్రియ ప్రారంభమైన రోజు రూ.1.45లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 90 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 112 |
| విత్ స్కిన్ | (with skin) | 162 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 185 |

# ఇండియా బుల్స్ వడ్డీ రేట్ల పెంపు



**ముంబై, ఆగస్టు 1:** ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ గృహ రుణ వడ్డీరేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఇఎంఐలు కూడా పెరగనున్నాయి. ఈ సవరించిన ధరలు నూతన వినియోగదారులకు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రస్తుత వినియోగదారులకు ఆగస్టు 5 నుంచి కొత్త వడ్డీరేట్లు వర్తిసాయి. ఈ వారం చివర్లో జరగనున్న ఆర్‌బిఐ ద్రవ్య విధానానికి ముందు ఈప్రకటన వెలువడడం విశేషం. ఇతర రుణ సంస్థల వడ్డీరేట్ల సవరణకు అనుగుణంగా ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ 25 బేసిస్ పాయింట్లు సవరించింది. ఇండియా బుల్స్ హౌసింగ్ వెబ్‌సైట్ ప్రకారం గృహ రుణాలపై వడ్డీరేటు 7.60శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ భారతదేశంలోనే 3వ అతిపెద్ద హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ. ఇది నేషనల్ హౌసింగ్ బ్యాంకు నియంత్రణలో ఉంటుంది. ఈ సంస్థ సరసమైన గృహాల విభాగంలో వేగవంతమైన, అనుకూలమైన, పోటీ ధరలతో గృహ రుణాలను అందిస్తోంది.

# రికార్డు స్థాయిలో జిఎస్‌టి వసూళ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** వస్తు, సేవల పన్ను వసూళ్లు అధికంగా జరిగాయని సోమవారం కేంద్రం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డేటా ప్రకారం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది జులైలో 28శాతం జిఎస్‌టి వసూళ్లు జరిగినట్లు తెలిపింది. జులై నెలకుగానూ రూ.1.49 లక్షల కోట్లు వసూలయ్యాయి. గతేడాదితో పోల్చినప్పుడు 28శాతం వృద్ధి నమోదైంది. ఆర్థిక రికవరీ, పన్ను ఎగవేతలు అరికట్టడం వంటి కారణాల వసూళ్లు పెరిగినట్లు కేంద్రం తెలిపింది. 2021లో జులైలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.16 లక్షల కోట్లు మాత్రమే. 2017లో జిఎస్‌టి విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఇది రెండో అత్యధిక వసూళ్లు సాధించిన నెలగా నిలిచింది. ఈ యేడాది ఏప్రిల్‌లో రూ.168 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. తాజా వసూళ్లలో సిజిఎస్‌టి ద్వారా రూ.25,751 కోట్లు. ఎస్‌జిఎస్‌టి ద్వారారూ.32.807 కోట్లు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. ఐజిఎస్‌టి కింద రూ.79,518 కోట్లు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. సెస్సుల రూపంలో మరో రూ.10,920 కోట్లు సమకూరినట్లు కేంద్రం వెల్లడించింది. గతేడాది జులై తెలంగాణ రూ.3610 కోట్ల మేర జిఎస్‌టి వసూళ్లు సాధించగా, ఈ సారి 26శాతం వృద్ధితో రూ.4,547 కోట్లు సాధించినట్లు కేంద్రం తెలిపింది. ఏపిలో కూడా జిఎస్‌టి వసూళ్లలో 25శాతం వృద్ధి కనిపించింది. గతేడాది రూ.2,730 కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలవ్వగా, ఈ సారి 3,409కోట్ల రూపాయలు వసూలు అయినట్లు కేంద్రం తెలిపింది.



# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఆగస్టు 1:** కొత్త నెల ప్రారంభంలోనే ఎల్‌పిజి సిలిండర్ ధరలు తగ్గాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకారం సోమవారం వాణిజ్య గ్యాస్ సిలిండర్ 19కేజీల ధర రూ.36 తగ్గింది. ఈ తగ్గింపు కారణంగా 19 కిలోల సిలిండర్ ధర ఢిల్లీ, ముంబై, చెన్నైతో పాటు దేశంలోని అన్ని ఇతర నగరాలకు వర్తిస్తాయి. దేశ రాజధాని ఢిల్లీలో రూ.1,976.50, కోల్‌కతాలో రూ.2,095.50, ముంబైలో రూ.1,936.50, చెన్నైలో రూ.2,141గా ఉన్నాయి. మూడు నెలల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ తగ్గింపు ఇది నాలుగో సారి. ఇంతకుముందు సిలిండర్‌ను రూ.2,012కు విక్రయించేవారు. చివరిగా రేట్ల సవరణ జులై 6, 2022న జరిగింది. అప్పుడు సిలిండర్ ధర రూ.9 మేర తగ్గింది. అంతకుముందు జులై 1, 2022న వాణిజ్య సిలిండర్ ధర రూ.198 తగ్గింది. అంతకుముందు దీని ధర రూ.2,011గా ఉండేది. జూన్ నుంచి వాణిజ్య సిలిండర్ ధర రూ.378 తగ్గింది. అయితే డొమెస్టిక్ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పులను కంపెనీలు ప్రకటించలేదు. అదే సమయంలో గత నెల సిలిండర్‌పై రూ.50 పెరిగింది. దేశంలో 14.2 కిలోల నాన్ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు లేకుండానే కొనసాగుతున్నాయి. వీటి ధరలు ఢిల్లీలో రూ.1,053, కోల్‌కతాలో 1,079 రూపాయలు, ముంబైలో 1,052.50 రూపాయలుగా ఉన్నాయి.



# వాణిజ్యం

## పెరగనున్న బియ్యం ధరలు !

**ముంబై, ఆగస్టు 1:** చాలా కాలంగా బియ్యం ధరలు స్థిరంగా ఉన్నాయనే చెప్పుకోవాలి. కిలోకు 4-5 రూపాయల తేడాతో బియ్యం ధరలు మార్కెట్లో పలికేవి. కానీ పరిస్థితుల్లో మార్పుల కనిపిస్తోంది. జూన్ నుంచి చూస్తే ఉత్తరాదిన అన్ని రకాల బియ్యం ధరలు 30 శాతం వరకు పెరిగినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా నుంచి బియ్యానికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో పైగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వరి సాగు తగ్గింది. ఖరీఫ్ సీజన్‌లో జులై 29 వరకు ఉన్న గణాంకాలను చూస్తే వరి సాగు దేశవ్యాప్తంగా 13.3 శాతం తక్కువగా నమోదైంది. అంతకుముందు యేడాది జులై 29



నాటికి చూసినప్పుడు ఈ వ్యత్యాసం కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లో వర్షాలు బలహీనంగా ఉన్నాయని చెప్పి రైతులు తక్కువ సాగు చేశారు. అలాగే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ వరి సాగు గతేడాదితో పోలిస్తే తగ్గింది. దీంతో ఈ యేడాది వరి దిగుబడి తగ్గుతుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. బంగ్లాదేశ్ బియ్యం దిగుమతులను పెంచింది. దీంతో కర్నూలు సోనా మసూరి రకం ధరలు 20శాతం వరకు పెరిగదినట్లు రైస్ ఎగుమతిదారుల సమాఖ్య ప్రెసిడెంట్ బివి కృష్ణారావు తెలిపారు. అన్ని రకాల రైస్ వెరైటీల ధరలు 30శాతం వరకు పెరిగాయి. రత్నా రకం బియ్యం రూ.26 ఉంటే, రూ.33కు పెరిగింది. బాస్మతి బియ్యం ధరలు రూ.62 నుంచి 80కి పెరిగాయి. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా నుంచి వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంది అని కోల్‌కతాకు చెందిన తిరుపతి అగ్రి ట్రేడ్ సిఇఒ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.